


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-5-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 116 పేజీలు: 16 వెల: 6.50




స్త్రీ శక్తి

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు
నా తెలుగు కుటుంబం

తెలుగుదేశం పార్టీ

సమాజమే దేవాలయం
ప్రజలే దేవుళ్ళు

ప్రజల కోసం.. ప్రగతి కోసం
తెలుగుదేశం




తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక
తెలుగుదేశం

రాష్ట్ర ప్రగతి కోసం..
మన బిడ్డల భవిష్యత్ కోసం
మన తెలుగుదేశం

## తెలుగుదేశం కార్యకర్తలారా!

## ఇది మామూలు పండుగ కాదు... కార్యకర్తే అధినేతగా...

పాలకులను ప్రశ్నించే
హక్కును, ధైర్యాన్ని
సామాన్యుడికిచ్చిన తెలుగుదేశం

రాజకీయ చైతన్యానికి నాంది పలికిన
పార్టీ తెలుగుదేశం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు
**శ్రీ నారా లోకేష్ గారు**

ఆడబిడ్డలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు
ఇవ్వడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

వెనుకబడిన వర్గాలు గూడేల్లో
గుడిసెల్లో మగ్గిపోతుంటే
చూసి భరించలేక
పుట్టింది తెలుగుదేశం పార్టీ

టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు
**శ్రీ పల్లా శ్రీనివాసరావు గార్ల ఆధ్వర్యంలో**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మరియు రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో,
హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న తెలుగువారి మహోత్సవం,

## తెలుగుజాతి ఆత్మగౌరవ వేడుక

మే 27, 28 తేదీలలో
మీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌కు
వేలాదిగా కదలిరండి!
మహానాడును ఘనంగా జరుపుకుందాం


శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్,
పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి


శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు
ఆదాయం, నమోదు మరియు
స్టాంపులు శాఖా మంత్రి


శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ మంత్రి

27-05pg2exHMNWJQE.qxd:27-05pg2exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# నేడు, రేపు టిడిపి మహానాడు

>> నివాళులర్పిస్తారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారికి నివాళులర్పిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభ ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పార్టీ పద్దుల వివరాలను వివరిస్తారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు. స్త్రీశక్తి, కార్యకర్తే అధినేత, పేదల సేవలో వంటి అంశాలపై నేతల ప్రసంగిస్తారు. వీటిల్లో భాగంగా వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తారు. బుధవారం సాయంత్రం 06.00 గంటలకు మొదటి రోజు కార్యక్రమం ముగుస్తుంది. ఇక రెండవ రోజు 28వ తేదీన ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పిస్తారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి, గతంలో పార్టీ చేసిన పోరాటాలు, అన్నదాతకు అండగా, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయం, నా దేశం, నా బాధ్యత, ఆధ్యాత్మీకాంధ్ర, మోలిక సదుపాయల కల్పన, శాంతిభద్రతలు, విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం, సంపద సృష్టి వంటి అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారు. ఇక చివరిలో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముగింపు ఉపన్యాసంతో రెండు రోజుల మహానాడు ముగుస్తుంది.

**2026 మహానాడు ప్రత్యేకతలు.**

మంత్రి నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత జరుగుతోన్న తొలి మహానాడు ఇదే. ఈ నేపథ్యంలో నారా లోకేష్ ఏం ప్రసంగిస్తారు. ఎలాంటి దిశా నిర్దేశం చేస్తారనే ఆసక్తి అందరిలోనూ కన్పిస్తోంది. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులతోపాటు, జాతీయ, రాష్ట్ర కార్యావర్గాలకు చెందిన సభ్యులు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఫిజికల్‌గా మహానాడులో పాల్గొంటారు. ఈ కమిటీల్లో లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా వారివారి ప్రాంతాల నుంచి వర్చువల్ పద్దతిలో మహానాడులో పాల్గొంటారు. వర్చువల్ పద్దతిలో క్లస్టర్ల వారీగా మహానాడు నిర్వహణకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. 1,800 కుపైగా క్లస్టర్లల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి అక్కడ కూడా పండుగ వాతావరణంలో మహానాడను నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

**చంద్రబాబు, లోకేశ్‌తో కార్యకర్తలు నేరుగా మాట్లాడే అవకాశం**

సాంకేతికత సాయంతో ఎంపిక చేసిన నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నేతలను నేరుగా పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు లోకేశ్‌తో మాట్లాడించే వినూత్న ప్రయత్నం జరుగుతోంది. గతంలో వేలాది మందికి మాత్రమే పరిమితమైన మహానాడు, ఈసారి లక్షలాది మందికి రీచ్ కానుంది. **బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు చర్చలు:** ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 6 గంటల పాటు పార్టీ తీర్మానాలు, రాష్ట్రాభివృద్ధిపై చర్చలు సాగుతాయి. ప్రతి గంటన్నర సెషన్ తర్వాత అరగంట విరామం, మధ్యాహ్నం భోజనానికి గంట విరామం ఉంటుంది. ప్రతిక్లస్టర్ వేదిక వద్ద అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించనున్నారు.'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' గీతంతో కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభం కానున్నాయి.

**సాంకేతిక లోపాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

గత 10రోజులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కేంద్ర కార్యాలయంలోనే ఉంటూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడా ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా, కార్యకర్తలు నిరాశకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఏర్పాట్లలో నాణ్యత లోపించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.



మంగళవారం న్యూఢిల్లీలో 'అప్నాపన్' ఆవిష్కరణ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రులు పెమ్మసాని, రామ్మోహన్ నాయుడు తదితరులతో మంత్రి లోకేష్

# ప్రధాని మోడీపై శివరాజ్‌సింగ్ 'అప్నాపన్'

## ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రి లోకేష్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ రచించిన అప్నాపన్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధం, అనుభవాల గురించి వివరిస్తూ చౌహాన్ 'అప్నాపన్ మై ఎక్స్‌పీరియన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పేరుతో ఈ పుస్తకాన్ని రాశారు. ఢిల్లీలోని పూసాలో ఉన్న ఐకార్ క్యాంపస్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఏపీ మంత్రి నారా లోకేష్ పాల్గొని పలువురు జాతీయ స్థాయి నేతలను కలిశారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ సీనియర్ నేతలు, సాహితీవేత్తలు హాజరయ్యారు. ప్రధాని మోదీ నాయకత్వ లక్షణాలు, ఆయన వ్యక్తిత్వం, ప్రజలతో మమేకమయ్యే తీరును ఈ పుస్తకం చక్కగా వివరిస్తుందని వక్తలు ప్రశంసించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ తరఫున లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనికి తోడు ఆయన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాడు,మాజీ ప్రధాని దేవేగౌడ్‌ను లోకేష్ కలుసుకున్నారు.

# అనంతలో టెంకాయ చెట్టుపై పిడుగు

### నగరంలో గాలివానతో పలుచోట్ల కూలిన చెట్లు

### వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అనంతపురం, మే 26, ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలో మంగళవారం సాయంత్రం కొద్దిసేపు ఎక్కువ గాలులు వీచి ఉరుములు మెరుపులతో వర్షం పడింది. రోడ్లకు ఇరువైపులా, ఇళ్ల ఎదుట అక్కడక్కడ ఉన్న చెట్లు నేల కూలినాయి. దీంతో పలుచోట్ల వాహనదారులకు ఇబ్బంది ఏర్పడింది. ఎక్కువ గాలులు వీచడం వల్ల విద్యుత్ సరఫరా కూడా అంతరాయం ఏర్పడింది. నగరంలో పలుచోట్ల పొద్దు పోయిన తర్వాత విద్యుత్ సరఫరా వచ్చింది. ఇదే సమయంలోఅనంతపురం నగరంలోని నవోదయ కాలనీ ఐదో క్రాస్ లో గల పిండి మిషన్స్ సమీపంలో 5.15 గంటలకు పిడుగు పడింది స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఈత చెట్టు చెట్టు నుంచి మంటలు చెలరేగాయి. ఈ సంఘటన ను ఆ ప్రాంతవాసులు ఆశ్చర్యంగా చూశారు.. మూడు రోజుల కిందట అనంతపురం జిల్లాలో పలు మండలాల్లో ఒక మూస్తారు వర్షం వచ్చింది. యువర్సన్ తో రైతుల్లో ఉత్సాహం వచ్చింది.. అయితే ఆ మరుసటి రోజు నుంచి ఎండలు మండిపోతుండడంతో రైతులు డీలా పడుతున్నారు. ఏడాది వర్షాలు సరిగా వస్తాయా రావా అని చర్చించుకుంటున్నారు.



అనంతపురంలో పలుచోట్ల గాలివానతో నేలకూలిన చెట్లు

# ఎడ్ సెట్‌లో 99.3% ఉత్తీర్ణత

**విజయవాడ,మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఏపీ ఎడ్‌సెట్ 2026ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. 19,880 మంది పరీక్షకు హాజరుకాగా 19,741 మంది (99.3శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.30శాతం మంది అద్భుతమైన ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారని మంత్రి వెల్లడించారు. ఉపాధ్యాయ వృత్తి వైపు తదుపరి అడుగు వేస్తూ అర్హత సాధించిన వారికి మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ర్యాంక్ కార్డ్‌ల కోసం అధికారిక వెబ్‌లో, వాట్సాప్‌లో 95523 00009 పొందవచ్చని మంత్రి వెల్లడించారు.

# వడదెబ్బకు మరో 18 మంది బలి

>> కూరాడ (కాకినాడ రూరల్ పరిమితులు)లోని సెట్టిబలిజపేటకు చెందిన టేకుమూడి సూర్యనారాయణ (80), మూలపేట (యు.కొత్తపల్లి మండలం)లో గుర్తు తెలియని వ్యక్తి (30), చినజగ్గంపేట (గొల్లప్రోలు మండలం)లో ఆచార్యులు(85), కట్టావారిపాలెం (పల్నాడు జిల్లా)కు చెందిన వృద్ధురాలు చవల తిరుపతమ్మ(80), అనతవరానికి చెందిన జంగం శివనాగేశ్వరరావు, 35, శృంగవృక్షం (పాలకోడేరు మండలం) శివారుకు చెందిన పి.నాగ అప్పారావు(45),కొర్రగుంటపాలెం(ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా)కు చెందిన కొండూరి అనసూర్యమ్మ (104) మరణించారు.

# ఇక 'ఫార్మ్ టు హోమ్' విధానం

>> భూసార పరీక్షలు చేసి ఏ పంటకు భూములు అనువుగా ఉన్నా యన్నది రైతులకు తెలియచేయాలన్నారు. భూసార పరీక్షలు చేసి వాటి వివరాలను రైతులు పొందేలా ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రకృతి సేద్యం సహా ఎన్ఎంఎన్ఎఫ్ పథకం అమలు కోసం కేంద్రానికి లేఖలు రాయాలని సీఎం నిర్దేశించారు. రైతు బజార్లు, ప్రైవేటు మార్కెట్లలో ప్రకృతి సేద్యం ద్వారా పండిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**అరటికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం:** కృష్ణా, గోదావరి డెల్టా సహా వివిధ ప్రాంతాల్లో పంటలకు సాగునీటిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. పంట తెగుళ్లను నియంత్రించేలా పురుగుమందుల వినియోగం ఏమేరకు రాష్ట్రంలో తగ్గించగలిగామో అంచనా వేయాలని సీఎం స్పష్టం చేశారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మైక్రో న్యూట్రియంట్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యుద్ధ ప్రభావం నేపథ్యంలో రసాయన ఎరువుల లభ్యత పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపుగా రైతుల్ని ప్రోత్సహించాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ పై క్లస్టర్ల వారీగా ప్రణాళికలు చేపట్టటంతో పాటు రైతు సాధికార సంస్థ ద్వారా హార్వెస్టర్లు, విత్తన యంత్రాలు, ఇతర పరికరాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫార్మర్ యాప్ ద్వారా అన్ని అంశాలనూ ఇంటిగ్రేట్ చేయాలని డ్రోన్లు, ఫార్మింగ్ యంత్రాల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చేందుకు రూ.40 వేల కోట్లతో పూర్వోదయ పథకం అమలులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల కనెక్టివిటీ, గోదాములు సహా మోలిక సదుపాయాల నిర్మాణంతో పాటు రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో అభివృద్ధి చేయనున్నట్టు సీఎం వివరించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లి సమీపంలో యడవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు సీఎం వెల్లడించారు. పశు దాణాతో పాటు సైలేజ్‌ను తక్కువ వ్యయానికే అందుబాటులోకి తేవటంతో పాటు తీవ్ర ఉష్ణోగ్రత కారణంగా పౌల్ట్రీలో కోళ్లు చనిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజి సౌకర్యం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

పులివెందులలో సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి అవసరమైన రూ.3 కోట్లను తక్షణమే విడుదల చేసి కార్యకలాపాలు ప్రారంభించాలని సీఎం నిర్దేశించారు. ఆక్వా జోన్లలో ఆక్వా సాగు చేసే రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీ అంశంపైనా ముఖ్యమంత్రి కీలకమైన ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 చొప్పున విద్యుత్ విద్యుత్ సబ్సిడి ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 50 వేల కనెక్షన్లతో పాటు కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకూ ఈ సబ్సిడీ వర్తింప చేయాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,100 కోట్ల ఇస్తోందని తెలిపారు. కొత్తగా ఇచ్చే కనెక్షన్లకు కూడా రూ.188 కోట్ల అదనపు సబ్సిడీని ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. రాష్ట్రంలో సాగవుతున్న 4 లక్షల ఎకరాలు ఆక్వా జోన్ పరిధిలోకి రావాలని సీఎం స్పష్టం చేశారు.

# మహానాడు ఓ ఎమోషన్

>> సారి. తెలుగువారు ఆసక్తిగా చూసే కార్యక్రమం మహానాడు అన్నారు,మహానాడు అంటే మనకు ఒక ఎమోషన్... మహానాడు ద్వారా మనం ఏం సందేశం ఇస్తామోనని ప్రజలు ఎదురు చూస్తారు. 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహించుకుంటున్నాం అన్నారు.పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి ఈ క్లస్టర్ విధానం పని కొస్తుందన్నారు.ఈ సారి స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు నిర్వహించుకుంటున్నాం, క్లస్టర్ల వారీగా క్షేత్ర స్థాయిలో నిర్వహించే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారు. మహానాడులో సరైన మార్గనిర్దేశం చేసుకుందాం వాటిని అమలు చేసుకుందాం. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీని నిలబెట్టుకుందాం. ప్రజా ప్రతినిధులు, బాధ్యతగల పదవుల్లో ఉన్న ప్రతీ ఒక్కరిలో జవాబుదారీ తనం ఉండాలి... అప్పుడే ప్రజలు మనల్ని విశ్వసిస్తారు. కార్యకర్తలు అన్ని విధాలా సాధికారత సాధించాలి. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందామన్నారు.

# సిఎన్‌జి ధర రూ.2 పెంపు

>> పెరిగాయి. నోయిడా, ఘజియాబాద్, గ్రేటర్ నోయిడా వినియోగదారులు ఇప్పుడు కిలోకు రూ.91.70 చెల్లించాల్సి ఉండగా, గురుగ్రామ్‌లో ధరలు కిలోకు రూ.88.12కి పెరిగాయి. అజ్మీర్‌లో సిఎన్‌జి ధరలు కిలోకు రూ.92.44కి చేరాయి. శనివారం కిలోకు రూ.1 పెంపును ప్రకటించిన కొద్దిరోజులకే ఈ తాజా పెంపు చోటు చేసుకుంది. సిఎన్‌జి ధరలు పదేపదే పెరుగుతుండటం వల్ల, సిఎన్‌జితో నడిచే వాహనాల వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రజా రవాణా వ్యవస్థలు, టాక్సీలు, వాణిజ్య వాహనాలు ఈ ఇంధనంపైనే ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల, చివరికి ప్రయాణికులకు ఛార్జీలు పెంచాల్సి వస్తుందని రవాణా నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఒఎంసిలు) కూడా రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగోసారి పెంచాయి. ప్రపంచ ఇంధన మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ముడి చమురు సరఫరాపై పెరుగుతున్న ఆందోళనలే ఈ వరుస ధరల పెంపునకు కారణమని చెబుతున్నారు.

# చెవిరెడ్డి భార్య, కుమారుల ఇడి విచారణ

>> భార్యతో పాటు ఆయన కుమారుడి పాత్రపై కూడా ఇడి కీలక ఆధారాలు సేకరించిందని సమాచారం. ఈ కేసులో మరికొందరు రాజకీయ ప్రముఖులు, అధికారుల పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉండటంతో, తాజా ఇడి విచారణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# 'క్వాడ్' ప్రణాళిక

>> ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి దిక్సూచిగా నిలుస్తుందని నేతలు వెల్లడించారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు ఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈప్రణాళిక ఖరారుచేసారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్‌ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది. క్వాడ్ నెక్సస్ ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి.నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం,నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# కాలుష్య కాసారంలా గోదావరి!

>> చేస్తే పుణ్యం వస్తుందో రాదో తెలియదుగానీ, జబ్బులు వచ్చే ప్రమాదం మాత్రం పొంచి ఉంది. రాజమండ్రి నగరం నుంచి ప్రతి రోజూ 75 మిలియన్ లీటర్ల మురుగునీరు వస్తుంటే, అందులో కేవలం 30 మిలియన్ లీటర్లను మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగిలిన 45 మిలియన్ లీటర్ల మురికి నీటిని ఎటువంటి శుద్ధి లేకుండానే నేరుగా గోదావరి నదిలోకి వదిలేస్తున్నారు.గోదావరి లో పవిత్రమైన పుష్కర స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావన కలగకూ డదన్నారు.రాబోయే పుష్కరాల కోసం అన్ని రకాల వసతులు, రోడ్లు, ఘాట్‌ల నిర్మాణం, మోలిక వసతులు కోసం దాదాపు రూ.8,000 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేసు కున్నారు. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం కానీ, వారు స్నానం చేసే గోదావరి నదిని శుభ్రంగా ఉంచే మురుగునీటి శుద్ధికి మాత్రం పైసా బడ్జెట్ కేటాయించలేదు.కొన్నేళ్ల క్రితం ఏలూరులో తాగునీరు కలుషితమై, ప్రజలు వింత వ్యాధి బారినపడి పదిమంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలి. గోదావరి నదిలోకి మురుగు నీరు కలవకుండా నిరోధించేం దుకు, అత్యుత్తమ టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెం ట్ ప్లాంట్ల నిర్మాణానికి నిధులు కేటాయిం చాలన్నారు. పరిశ్రమ నుంచి వస్తున్న రసాయన వ్యర్థ జలాల కోసం కనీసం ఒక కాంక్రీట్ కెనాల్ కూడా నిర్మిం చలేదు. విషపు నీటిని నేరుగా వదిలేయడం వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పూర్తిగా కలుషి తమైపోతున్నాయి.నది పర్యావరణ వ్యవస్థ సర్వ నాశనమవుతోంది. ఆంధ్రా పేపర్ మిల్లు సంస్థ రూ.500 కోట్ల భారీ లాభాలు గడిస్తున్నా, ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.13 కోట్ల పన్ను బకాం యిలను మాత్రం చెల్లించడం లేదు. పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఆ యాజమాన్యానికి కనీసం ఒక్క నోటీసు కూడా పంపించలేదు. పన్ను బకాయిలు ఎందుకు కట్టలేదని, కాలుష్యాన్ని ఎందుకు నియంత్రించలేదని ప్రశ్నిస్తే.. తాము 3 వేల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని యాజమాన్యం సాకులు చెప్పడం సరికాదు.గోదావరి పుష్కరాలు జరిగే 6జిల్లాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి ఈ రెండేళ్లలో 1849 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ. 1368 కోట్లతో మంజూరు చేశాం. అందులో 229 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తయ్యాయి. 190 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో ఇప్పటికే 600 కిలోమీటర్లు సాస్కి పథకం ద్వారా మంజూరు చేశాం. 2076 కిలోమీటర్ల సీసీ రోడ్లు రూ.1038కోట్లతో మంజూరు చేశాం. అందులో 1340 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయి. 684 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. అడవి తల్లి బాట కింద మరో 216 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ.180 కోట్లతో మంజూరు చేశాం. అందులో 95 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. 42 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. మిగిలినవి కూడా టైమ్ లైన్ పెట్టుకొని పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను డిప్యూటీ సీఎం కోరారు. ఇవి కాకుండా ఇంకా 1324 కిలోమీటర్ల బీటీ రోడ్లుకు రూ.989 కోట్లు కావాలని అధికారులు కోరారు.ఇందులో 480కిలోమీటర్లు బీటీ రోడ్లు ప్రాధాన్యత ఆధారంగా కావాలని కోరారు. వీటిని కూడా ఒకసారి పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటాం. అలాగే కలుషితమవుతున్న జలాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేరుగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ,జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీతాలు పెంపు

>> మంత్రి సవితను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిసి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. గడిచిన రెండేళ్ల నుంచి అమ్మకాలు పెంచినట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి సవిత స్పందిస్తూ, లేపాక్షి షో రూమ్ ల్లో 2024-25లో రూ.56.47 కోట్లు, 2025-26లో రూ.60.75కోట్ల మేర అమ్మకాలు జరపడంపై ఆనందం వ్యక్తంచేస్తూ ఉద్యోగులను అభినందించారు.

పెరిగిన అమ్మకాలను దృష్టిలో పెట్టుకుని ఆయా ఉద్యోగుల స్థాయిని బట్టి 10 శాతానికి పైగా జీతాలు పెంచుతున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రూ.80 కోట్లకు అమ్మకాలు పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 19 లేపాక్షి షో రూమ్ లు ఉన్నాయన్నారు. త్వరలో రాజమండ్రి ఎయిర్ పోర్టులో నూతన షో రూమ్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీహెచ్డీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు బీహెచ్వీఎస్ఎస్ఎన్ రాజు, మహేశ్వరరావు, బాలాజీ, భారతి, చంద్రశేఖర్, సుబ్బరావు, కిషోర్ కుమార్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు భక్తురాలు మృతి

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం వద్ద ఓ భక్తురాలు వడదెబ్బకు గురై ప్రాణాలు విడిచింది. ఈ విషాద సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఉన్నఫళంగా ఆలయం ముందు భక్తురాలు కుప్పకూలి పడి పోయింది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం మూడవ గేటు వద్ద ఘటన జరిగింది. విజయవాడ, భవానిపురంకు చెందిన కృష్ణవేణి (28)గా గుర్తించారు. కుటుంబ సభ్యులతో కలిసి పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఉన్నట్లుండి కుప్ప కూలిన మహిళను ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందింది. గుండెపోటుతో మృతి చెందినదా.. వడదెబ్బ తగిలి మృతి చెందినదా, అనేది తెలియాల్సి ఉంది .మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసి తిరుచానూరు ఎస్సై సుమతి విచారణ చేస్తున్నారు. దీంతో భక్తుల కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.



కృష్ణవేణి(ఫైల్)

# ఎబోలా పరీక్షలు

>> ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్వరం, అలసట, నీరసం, కండరాలనొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు,విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బ తినడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ సోకిన వారిలో కనిపిస్తాయని వివరించారు. ఇప్పటికే ఎబోలా వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

# నరహరి, దానమ్మల లొంగుబాటు

>> పోయారు. ఈ సందర్భంగా నరహరి పేరిట వున్న 25 లక్షల రూపాయల రివార్డు, దానమ్మ పేరిట వున్న 20 లక్షల రూపాయల రివార్డును డిజిపి ఆనంద్ వారికి అం దజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ మావోయిస్టుల శకం ముగిసినా గ్రే హౌండ్స్, ఎస్ఐబి విభాగాలను రద్దు చేయబోమని తెలిపారు. లొంగి పోయిన నక్సలైట్ల పునరావాసం విషయంలో సర్కారు ప్రాధాన్యం ఇస్తున్నందున, దీనిపై ప్రతీ రెండు నెలలకోసారి తాను ప్రత్యేకంగా సమీక్షిస్తామని, మాజీ మావోయిస్టులుండే ప్రాంతాలను తాను పరిశీలిస్తానని, వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. అజ్ఞాతంలో వున్న మావోయిస్టు అగ్రనేత గణపతి సహా మిగిలిన 47 మంది కూడా లొంగిపోవాలని ఆయన కోరారు.

మావోయిస్టులు లొంగిపోయిన తరువాత వారు గతంలో వాడిన ఆయుధాలు రహస్య స్థావరాలలో వునట్లు సమాచారం వుందని, వీటికోసం గాలించి స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు. తాజాగా లొంగిపోయిన ఇద్దరు పోగా దేశంలో అజ్ఞాతంలో వున్న నక్సలైట్ల సంఖ్య 47గా వుందని, ఇందులో తెలంగాణ నుంచి ముగ్గురు, ఎపి నుంచి ఒకరు వున్నారని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

27-05-2026, అధికజ్యేష్ఠ బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
ఏకాదశి ఉ.6.22
హస్త తె.5.56
వర్జ్యం : మ.2.40-సా.4.25
దు. ఉ.11.38-మ.12.30
శుభసమయం:ఉ.5.30-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** లేఖలు, సమావేశములు, సదస్సుల ద్వారా దూరపు మిత్రులను కలుస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు. వస్త్రలాభం.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పు చేస్తారు.

**మిథునం:** ఆధ్యాత్మిక విషయములలో చురుకుగా పాల్గొంటారు. మానసికోల్లాసము ను కలిగి ఉంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** రాజకీయము, వృత్తి, విద్యా పనులకు న్యాయవ్యవహారములకు సంబంధించిన విషయాలు సానుకూల పడతాయి.

**సింహం:** సన్నిహితులైన వారి మాటలను లెక్క జేయకుండా ధర్మబద్ధముగా మీ బాధ్యతలను నిర్వహిస్తారు. వస్త్రలాభం.

**కన్య :** ఏ ఆధారమునూ లేని వారికి ఓ ఆధారమును కల్పించే యత్నములను గోప్యముగా చేస్తారు. బంధువుల కలయిక.

**తుల :** ఋణ సంబంధమైన చికాకులు పోతాయి. కోర్టు వ్యవహారములు మూడు వంతులు మీకే అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** గృహములోని ఖర్చులను తగ్గించుటకు చేసే యత్నములు బెడిసి కొట్టవచ్చును. కొత్తమిత్రులు పరిచయం అవుతారు.

**ధనుస్సు:** నిర్మాణాత్మకమైన నిర్ణయములను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. అందువల్ల లాభపడతారు.

**మకరం:** ఆర్థిక ప్రణాళికలు, నూతనమైన రూపురేఖలను దిద్దుకుంటాయి. రావలసిన బకాయిలకు గట్టి హామీ లభిస్తుంది.

**కుంభం:** మీ ఏకాగ్రతకు భంగం జరుగు సమస్యల అన్నింటినీ స్వయముగా పర్యవేక్షించుట కోపమునకు కారణం అవుతుంది.

**మీనం :** వృత్తి యందు బాధ్యతలు అధికమగుట వలన శరీరము అలసటకు గురి అవుతుంది. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-5-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 116 పేజీలు: 16 వెల: 6.50

ఎడ్ సెట్‌లో 99.3% ఉత్తీర్ణత 2లో
ఏఐ ఆధారిత వైద్యసేవల్లో ఏపి రోల్ మోడల్ 5లో

# ఇక 'ఫార్మ్ టు హోమ్' విధానం



మంగళవారం వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కొత్త వ్యూహం

### దేవరపల్లి మండలం యడవోలులో కోకో సిటీ

### కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ

### మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులు పండించిన ఉత్పత్తులు నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సహా తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగ పడుతుందన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యవసాయం, ఇతర అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసారి రాష్ట్రంపై ఎల్ నినో చూపుతున్న ప్రభావాలను అంచనా వేస్తూ ప్రాంతాల వారీగా పంటల సాగు అంచనా జరగాలని, దానికి అనుగుణంగానే చర్యలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్ హాఫ్ మూన్ విధానాల్లో సేద్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్ నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలోని రైతులు నష్ట పోకుండా పంటలకు కనీస మద్దతు ధర లభించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో కేంద్ర సహకారం కూడా తీసుకుని ఏపీలో చేపడుతున్న ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సాగుతో విజయవంతమైన రైతుల సేవల్ని కూడా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కరవు ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు చోట్ల పశువుల దాణా పండించేలా చూడాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఆధునీకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. >>2

## మహానాడు ఓ ఎమోషన్

### సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడును క్షేత్రస్థాయినుంచి కార్యకర్తలు విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఈ మహానాడును మనం వర్చువల్‌గా నిర్వహించుకుంటున్నాం, గతంలో కోవిడ్ సమయంలోనూ పరిస్థితులు అనుకూలించకపోవడంతో డిజిటల్ విధానంలో నిర్వహించాం. ఇప్పుడు మళ్లీ కొన్ని పరిస్థితులు దృష్ట్యా వర్చువల్‌గా మహానాడును నిర్వహిస్తున్నామన్నారు. ఇంత పెద్దఎత్తున వర్చువల్ విధానంలో నిర్వహించడం ఇదే మొదటి >>2




## సిఎన్‌జి ధర రూ.2 పెంపు

### రెండు వారాల్లో ఇది నాలుగోసారి

**ముంబై, మే 26:** గ్యాస్ పంపిణీ సంస్థ 'ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్' (ఐజిఎల్) మంగళవారం కంప్రెస్డ్ నేచరల్ గ్యాస్ (సిఎన్‌జి) ధరలను మరోసారి పెంచింది. కిలోకు రూ.2 చొప్పున పెంచింది. కేవలం రెండు వారాల లోపే ధరలు పెరగడం ఇది నాలుగోసారి. తాజా సవరణతో, ఢిల్లీలో సిఎన్‌జి ధర కిలోకు రూ.81.09 నుండి రూ.83.09కి చేరింది. అయితే, జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్) అంతటా ధరలు >>2

## 20 బిలియన్ డాలర్లతో 'క్వాడ్' ప్రణాళిక

### సరఫరా చైన్ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం

### ఢిల్లీ సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, మే26:** ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అధ్యక్షతన జరిగిన క్వాడ్‌దేశాల కూటమి సమావేశంలో అమెరికా,ఆస్ట్రేలియా,జపాన్, భారత్‌లు ఈ కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ముఖ్యప్రణాళికను ఆవిష్కరించాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్ ను విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ >>2

# నేడు, రేపు టిడిపి మహానాడు




అమరావతిలో సిద్ధమైన మహానాడు వేదిక

### క్లస్టర్ల వారీగా వర్చువల్ సమావేశాలు

### క్షేత్రస్థాయి కార్యకర్తలతో సిఎం చర్చా గోష్టి

### హైబ్రిడ్ పద్ధతిలో పార్టీ వార్షికోత్సవాలు

### వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మంత్రి లోకేష్

**విజయవాడ,మే26, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక ఉత్సవం 'మహానాడు' ఈసారి సరికొత్త డిజిటల్ చరిత్రకు వేదిక కానుంది. ఆర్థిక భారం తగ్గించాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందిస్తూ, నెల్లూరులో నిర్వహించాలనుకున్న భౌతిక సభను రద్దు చేసుకుని 'హైబ్రిడ్ విధానం'లో ఈ వేడుకను నిర్వహించేందుకు పార్టీ సిద్ధమైంది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణంతో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా, నెల్లూరు వేదికగా 3 రోజుల పాటు నిర్వహించాలనుకున్న భౌతిక మహానాడును దేశ శ్రేయస్సు కోరి పార్టీ రద్దు చేసుకుంది. ఆ స్థానంలో సాంకేతికతను జోడించి డిజిటల్ వేదికగా నిర్వహించాలని వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పరిమిత సంఖ్యలో అగ్రనేతలతో భౌతికంగా మహానాడు జరుగుతుంది. దీనికి అనుసంధానంగా రాష్ట్రవ్యాప్తంగా 1,848క్లస్టర్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా కేంద్ర కార్యాలయ వేదికను అనుసంధానించి కార్యకర్తలను నేరుగా ఉత్సవంలో భాగస్వాములను చేయనున్నారు. యువనేత నారా లోకేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టాక తొలిసారి జరుగుతున్న మహానాడు ఇది. ఆయన అనుభవంతో సుమారు 2వేల క్లస్టర్ల రీచ్‌తో దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించేలా ఈ హైబ్రిడ్ మహానాడును డిజిటల్ శకంలోకి నడిపిస్తున్నారు. రెండేళ్ల పాలనా విజయాలతోపాటు వచ్చే మూడేళ్లలో ఏంచేస్తామో మహానాడు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు చాటి చెప్తారని మంత్రులు తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి మహానాడు ఏర్పాట్లను మంత్రులు పయ్యావుల కేశవ్, అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత పరిశీలించారు. స్త్రీశక్తి థీమ్‌తోపాటు, కార్యకర్తే అధినేత అనే నినాదం ఈసారి హైబ్రిడ్ విధానంలో జరిగే మహానాడులో ప్రతిబింబిస్తుందని ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

**చర్చలు, తీర్మానాలు. కార్యాచరణ:** రెండు రోజుల మహానాడులో ఏయే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టాలనే దానిపై పార్టీలో ఇప్పటికే కసరత్తు జరిగింది. ఈ ఏడాది చేపట్టనున్న మహానాడును స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించుకున్న క్రమంలో మహానాడు వేదికగా జరగబోయే ప్రసంగాలు మహిళ శక్తి కేంద్రీకృతంగా ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇదే సమ యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్నందున్న వచ్చే ఎన్నికలకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకునే దిశగా టీడీపీ అధినాయకత్వం మహానాడు వేదికగా దిశా నిర్దేశం చేసే సూచనలున్నాయి. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. మహానాడు తొలిరోజున టీడీపీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం 09.00 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తారు. సభాప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు >>2



## వడదెబ్బకు మరో 18 మంది బలి

### ములుకుదురులో 47.7°

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సూర్యుడి ప్రతాపం రోజురోజుకు తారాస్థాయికి చేరుకుంటుంది. వేడిగాలుల తీవ్రత తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడం లేదు. ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 48 డిగ్రీల ఎండలతో నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఈ పరిస్థితులు మరో కొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో తాజాగా 18 మంది మృత్యువాత పడినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతున్న దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా మంచినీరు వెంట తీసుకుని వెళ్లాలని కోరారు. పిడుగులతో కూడిన ఆకస్మిక వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండలన్నారు.మంగళవారం గుంటూరు జిల్లా ములుకుదురులో 47.7డిగ్రీలు, పల్నాడు జిల్లా గురజాలలో47.6డిగ్రీలు, ఎన్టీఆర్‌జిల్లా కంచికచర్ల, బాపట్లజిల్లా ఇంకొల్లులో 47.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కొండపిలో 46.7, మర్కాపురం జిల్లా పెద్దదోర్నాలలో 46.2, కృష్ణాజిల్లా మద్దూరులో 45.8, తూర్పుగోదావరి జిల్లా గాడాల 45.7, పశ్చిమగోదావరి జిల్లా వరదరాజపురం, నెల్లూరులో 45.2, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 45.1, తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగలో 44.8, వైఎస్సార్ కడప జిల్లా రామేశ్వరంలో 44.3, నంద్యాల జిల్లా చాగలమర్రిలో 43.9, చిత్తూరు జిల్లా నింద్రలో 43.7, కాకినాడజిల్లా కోటనందూరులో 43.3 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. అలాగే 14 జిల్లాల పరిధిలోని 125 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు 19, బాపట్ల 17, ప్రకాశం 16, ఎన్టీఆర్ 14, కృష్ణా 13, గుంటూరు11, మార్కాపురం 11 మండలాల్లో ఎండ ఉధృతి ఎక్కువగా చూపిందన్నారు.ఇక అధికారిక సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 18 మంది వడదెబ్బకు బలయ్యారు. ఎన్టీఆర్ జిల్లా జుజ్జూరుకు చెందిన కోపూరి మోషే (70), కొండపల్లికి చెందిన బుస్సా చిట్టెమ్మ (80), విజయవాడ మొగల్‌రాజపురంలో నివాసం ఉంటున్న గొంగటి చంటి (45), వావిలాలకు చెందిన షేక్ నాగుల్‌మీరా (52) ఉక్కపోతతో మృతి చెందారు. అదే విధంగా కృష్ణాజిల్లాలో ఉంగుటూరుకు చెందిన షేక్ మోలాలి (42), తెన్నేరుకు చెందిన తాళ్లూరి విజయ్ (40)తో పాటు ఓ గుర్తు తెలియని వ్యక్తి (55) తీవ్ర వేడికి తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారు.వేంపాడు (అనకాపల్లి జిల్లా)లో 70ఏళ్ల మహిళా యాచకురాలు. చిన్నపేట, ఆత్రేయపురం (డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)కు చెందిన రెండో బుజ్జిబాబు (43). పి.గన్నవరంలో గుర్తు తెలియని 80 ఏళ్ల వృద్ధుడు, యర్రంశెట్టి వారిపాలెంకు చెందిన కం దక్టర్ చినసత్యవతి(59), >>2



## లేపాక్షి ఉద్యోగులకు జీతాలు పెంపు

### మంత్రి సవిత

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లేపాక్షి షోరూమ్‌ల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. ప్రస్తుతం అందుతున్న మూల వేతనాలపై అదనంగా పది శాతానికి పైగా జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత మంగళవారం లేపాక్షి ఉద్యోగులకు శుభవార్త తెలిపారు. తాడేపల్లిని క్యాంపు కార్యాలయంలో >>2

## చెవిరెడ్డి భార్య, కుమారుల ఇడి విచారణ

### ఎపి లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ,మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం (లిక్కర్ స్కాం) కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తన విచారణను తీవ్రతరం చేసింది. ఈ స్కాంలో అక్రమ నగదుచలామణి (మనీలాండరింగ్), హవాలా మార్గాల ద్వారా భారీగా నిధులు చేతులు మారాయనే ఆరోపణలపై ఇడి దృష్టి కేంద్రీకరించింది. ఈ క్రమంలోనే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబానికి ఇడి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా చెవిరెడ్డి భార్య, ఆయన కుమారుడు తాజాగా ఇడి విచారణకు హాజరయ్యారు. మద్యం వ్యాపారాలు, లైసెన్సుల కేటాయింపుల వ్యవహారంలో చెవిరెడ్డి భార్య పేరిట భారీ ఎత్తున అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఇడి ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు సమాచారం. హవాలా మార్గాల ద్వారా కోట్ల రూపాయల మేర చేతులు మారినట్లు వస్తున్న ఆధారాలపై అధికారులు వీరిని విచారించారని తెలుస్తోంది. ఈ కుంభకోణంలో చెవి రెడ్డి >>2




మంగళవారం విజయవాడ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న దృశ్యం

## విజయవాడ ఎయిర్‌పోర్టులో ఎబోలా పరీక్షలు

### రాష్ట్రంలో వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం కఠిన చర్యలు

**విజయవాడ.మే 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ కేసులు, మరణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. అందులో భాగంగా మంగళవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కేంద్రపౌర విమానయానశాఖ ఆదేశాల మేరకు విదేశీ ప్రయాణికులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం సింగపూర్ నుంచి తరలివచ్చిన ప్రయాణికులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది ఎబోలా వైరస్ పరీక్షలు చేపట్టారు.తొలిరోజు మొత్తం 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ సృజన తెలిపారు. ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల ఆరోగ్య భద్రత కోసం విమానాశ్రయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఎబోలా వైరస్ గబ్బిలాల నుంచి మనషులకు సోకుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఈ >>2

# కాలుష్య కాసారంలా గోదావరి!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే26, ప్రభాతవార్త:** ఒకప్పుడు గలగలా ప్రవహించిన గోదావరి తల్లి, నేడు పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంతో విలవిల లాడుతోంది. నదిని మురికిగా ఉంచి, భక్తులను పవిత్ర స్నానాలు చేయమనడం ప్రజలను వంచించడమే అవుతుంది. ఇంత కలుషిత నీటిలో స్నానాలు చేస్తే పుణ్యం వస్తుందో లేదో తెలియదు కానీ, జబ్బులు రావడం మాత్రం ఖాయమ్మని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కరాల కోసం రోడ్లు,రంగులు వేయడం కంటే ముందు గోదావరి నది కాలుష్యాన్ని తగ్గించాలని అధికారులకి స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తారు.ఈ సమావేశానికి ముందు తూర్పు లంక లాగూన్స్ పరిశీలించారు. అక్కడి నుంచి తిరిగి వస్తూ నల్లా ఛానెల్‌ను మరోసారి పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ మీద మురుగు నీరు శుద్ధి ప్రక్రియ ముందుకు వెళ్లకపోవడం గుర్తించారు.దీనిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహార్, పర్యాటకశాఖమంత్రి దుర్గేష్ పాల్గొన్నారు.



### రోడ్లు కాదు.. ముందు నదిని శుద్ధి చేయండి

### మురికినీటిలో భక్తులు స్నానాలు చేయొచ్చునా?

### నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆంధ్రా పేపర్ మిల్లు: డి.సిఎం పవన్

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఒక వైపు పుణ్య నది గోదావరిలో స్నానం చేస్తే పుణ్యం వస్తుందని భక్తులకు చెబుతూ మరో వైపు భారీ స్థాయిలో మురుగు నీటిని నేరుగా నదిలోకి వదలడం అత్యంత హాస్యాస్పదం, దారుణం. స్నానం >>2

## మావోయిస్టు దంపతులు నరహరి, దానమ్మ లొంగుబాటు

### అజ్ఞాతంలో ఇక 47 మంది మాత్రమే: తెలంగాణ డిజిపి ఆనంద్




మంగళవారం లొంగిపోయిన నరహరి, దానమ్మ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, బీహార్ ఝార్ఖండ్ ప్రత్యేక ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్ ఊరఫ్ సల్దైదా, ఆయన సతీమణి బీహార్ ఝార్ఖండ్ ప్రత్యేక ప్రాంతీయ కమిటీ సభ్యురాలు దానమ్మ అలియాస్ పూనం, ఊరఫ్ రోజా మంగళవారం తెలంగాణ డిజిపి సి.వి.ఆనంద్ ఎదుట లొంగి >>2

వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.

- సి.డబ్ల్యు. వెండైట్

# ఎబోలా చేరేదెటకో?

ప్రకృతిలో సమతుల్యత కోల్పోయినప్పుడు మాత్రమే సకల ప్రాణాంతక వ్యాధులు మానవాళిని పట్టి పీడిస్తాయి. ఇంతక్రితమే ఈ విషయాన్ని కోవిడ్ మహమ్మారి ప్రత్యక్ష నరకాన్ని చూపించి వెళ్ళింది. ఎన్నో ప్రాణాలను బలికొంది. అది మనకొక గుణపాఠం. ఇప్పుడు మళ్లీ కొన్ని కరోనా వేరియంట్లు, హంటా వైరస్, ఎబోలా.. ఇలా అన్నీ వరుసగా తన చక్రాన్నితిప్పి చూపిస్తున్నాయి. ఒక పక్క నుంచి 'ఎబోలా' అనే ప్రాణాంతక వైరస్ తరుముకొస్తుండగా మరోపక్క వాటి నుండి ఉపశమనం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆపసోపాలు పడుతోంది. మొన్నటి కరోనా, నిన్నటి హంటా వైరస్, ప్రస్తుతం ఎబోలా వైరస్ ప్రజల్ని భయభ్రాంతులను చేసేందుకు వ్యాప్తి చెందినవేనని అక్షరాలా రుజువైంది. కరోనా అప్పుడూ ఉంది. వేరే వేరియంట్ రూపంలో ఇప్పుడూ ఉంది. ఎప్పుడూ ఉంటుందనే స్థాయికి జనాందోళనకు గురిచేస్తోంది. కరోనా ఉధృతికి చాలా ఎక్కువ మందే చనిపోయారు. కోవిడ్ దశలో కొందరైతే, అది తగ్గినయమై ఊపిరి పీల్చుకున్నాక మరో రూపంలో వచ్చి కాలసర్పమై కాటేసి వెళ్లిపోయింది. ఒకసారి కోవిడ్ సోకితే దాని వైరస్‌శరీరంలోనే ఉండిపోయి, మృత కోవిడ్ కణాలు సజీవమై జీవం పోసుకుంటాయి. దాని పర్యవసానంగా ఇతరత్రా అనారోగ్యాలు కలిగినప్పుడు నిద్రాణమై ఉన్న వైరస్ ప్రాణాంతకంగా పరిణమిస్తుంది. ఇవి చరిత్ర చెప్పే నిజాలు. ఇప్పుడు వెలుగుచూసిన 'ఎబోలా' ఇంత క్రితం చాలా సార్లు చుట్టం చూపుగా ప్రపంచ దేశాల్ని పలుకరించి వెళ్లిందే. తాజాగా కేవలం రెండు, మూడు దేశాల వరకూ పరిమితమైంది. కాగా ప్రపంచ పర్యాటకం బాగా వ్యాప్తి చెందిన తరుణంలో కాంగో, ఉగాండా, సూడాన్ దేశాలను దాటి ఎవరూ ఎక్కడికీ వెళ్లకుండా ఎబోలాకు కళ్లెం వేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉన్నట్టుండి ఆరోగ్య ఎమర్జెన్సీ విధించింది. 'బండి బుగ్యో వైరస్' వేరియంట్ స్ట్రెయిన్ వల్లకలిగే ఈ వ్యాధిని ఎక్కడికక్కడ అంతం చేయాలని 'హూ' సంస్థ తలపెట్టింది. కానీ మాటలేకానీ నిధులిచ్చిన దాఖలాలు లేవు. ఇంతవరకు భారత్ లో అలాంటి వైరస్ వ్యాప్తి ఏదీ జరుగలేదు. కాస్సేపు హమ్మయ్య! అని ఊపిరి పీల్చుకున్నా ఎందుకైనా మంచిదన్న ఊహతో ఖండాంతర ఆరోగ్య భద్రతల రీత్యా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని విధించింది. అందుకే ఆ దేశాలనుంచి ఇతర దేశాలకు ఎవరినీ అనుమతించడం లేదు. ఇతర దేశాలనుంచి సూడాన్ దేశాలకు ఎవరినీ వెళ్లనివ్వడం లేదు. పూర్తి స్థాయి 'పర్యాటక నిషేధం' కొనసాగుతోంది. ఈ వ్యాధిని 'వైరల్ హేమరేజ్ జ్వరం'గా పేర్కొంటారు. ఎమర్జెన్సీ అంటూ హడావిడి చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వ్యాధి నివారణకు నిర్దిష్ట వైద్య పద్ధతులను నిర్దేశించినట్లు లేదు. ఎబోలా వైరస్‌ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో పలుమార్లు మహమ్మారిగా మారి ప్రజలను భయకంపితుల్ని చేస్తోంది. ఈ వైరస్‌కు వ్యాక్సిన్లు అందుబాటులోలేవు. కాంగో, ఉగాండా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాపిస్తోందన్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదివారం అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఇప్పటి వరకు 310 పైగా అనుమానిత కేసులు, 91 మరణాలు నమోదైనట్లు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రియేసస్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితి కోవిడ్ 19 లాంటి మహమ్మారి కాదని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేసింది. అంతర్జాతీయ సరిహద్దులను మూసివేయాల్సిన అవసరం లేదనీ సూచించింది. ఈ అరుదైన వైరస్‌కు ఇప్పటివరకు ఎలాంటి చికిత్సలు లేదా వ్యాక్సిన్లు లేవు. కాంగో, ఉగాండాల్లో గతంలోనూ ఎబోలా వ్యాపించింది. అయితే కొత్తగా బుండిబుగ్యో వేరియంట్ వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే వేరియంట్ తొలిసారి 2007-2008లో ఉగాండాలో కనిపించింది. అప్పట్లో ఈ వైరస్ బారినపడి 37మంది ప్రాణాలు కోల్పోయారు. రెండోసారి 2012లో కాంగోలోని ఇసిరోలో 29 మంది మరణించారు. ఎబోలా వైరస్‌మొదటగా 1976లో ఆఫ్రికాలోని కాంగో ప్రాంతంలో గుర్తించారు. ఆ ప్రాంతంలో ప్రవహించే "ఎబోలా"నది పేరునే ఈ వైరస్‌కు పెట్టారు. ఈవైరస్ ప్రధానంగా అడవి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ముఖ్యంగా గబ్బిలాలు, కోతులు వంటి జంతువులు దీని వాహకులుగా భావిస్తున్నారు. ఒకసారి మనుషుల్లోకి ప్రవేశించిన తర్వాత, రోగి రక్తం, శరీర ద్రవాలు, వస్తువుల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. ఆధునిక వైద్యశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా, ఎబోలా వంటి వైరస్‌లు మానవజాతికి ఇంకా సవాలుగానే ఉన్నాయి. ఎబోలా లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరంలా కనిపిస్తాయి. అధిక జ్వరం, తలనొప్పి, బలహీనత, కండరాల నొప్పులు మొదలవుతాయి. తర్వాత వాంతులు, విరేచనాలు, అంతర్గత రక్తస్రావం వంటి తీవ్ర లక్షణాలు కనిపిస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మరణం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ వైరస్ వ్యాప్తి చెందే వేగం. మరణాల శాతం ప్రపంచ ఆరోగ్య సంస్థలను అప్రమత్తం చేసింది. ఇది సాధారణ జ్వరంలా ప్రారంభమైనప్పటికీ, ఈవైరస్ చాలాత్వరగా, సులభంగా వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవాల వైఫల్యం, చివరకు మరణానికి దారితీసే ప్రమాదకర అంటువ్యాధి. దేశమంతా 'ఎబోలా' వైరస్‌పట్ల భయాందోళనలు చెందుతున్న దాని వ్యాప్తి నిరోధకతలో ఇంకా వెనుకడుగులో ఉన్నారు. కారణం కాంగో ప్రభుత్వానికి నిధుల కొరత, మెడికల్ ఎమర్జెన్సీకి నిధులు కేటాయించుకోకపోతే వచ్చే సమస్య ఎలా ఉంటుందో అదే పరిస్థితి ఇతర దేశాలకు ఎదురైతే ఎంత సతమతమవుతారో తెలుస్తుంది. అందుకే వ్యాధి నివారణ కన్నా నిరోధకత మేలు.



నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

రామకృష్ణ పరమహంస



మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చును.

గురునానక్

# చమురు ఆవిర్లతో జనం ఉక్కిరిబిక్కిరి

*21శతాబ్దంలో ఆర్థిక సార్వభౌమాధికారం కోసం అగ్రాధిపత్యం వహించాలని అర్రులు చాస్తున్న దేశాధినేతలకు ఆశాభంగం కలగక మానదు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ముకుతాడు వేయటానికి ఆ దేశ నాయకులు రాజకీయ విభేదాలను మరిచిపోయి బహుముఖంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. చిన్న దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని తలపోసిన ఇజ్రాయెల్ దూరదృష్టి గల నాయకులు కరవవటంతో వెర్రిపోకడలు, ట్రంప్ అండ చూసుకొని వేస్తున్నది కానీ ఆటకట్టు ట్రంప్‌కూ నెతన్యాహుకూ ఒకేసారి సంభవించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తెగిందాకా గుంజటం ఇరాన్‌కు శ్రేయస్కరం కాదు. పరిస్థితుల పరిష్కారంతోపాటు విశాల దృక్పథంతో వ్యవహరిస్తే ప్రపంచ శాంతికి దోహదపడిన దేశంగా పేరు తెచ్చుకుంటుంది. రష్యా, చైనా, భారత్ దేశాల సంయమనంతో సరైన పరిష్కార మార్గాలు ప్రపంచ శాంతికి కనుగొనగలు గుతే సుస్థిరత సాధించగలం.*



రావులపాటి సీతారాం రావు

నాలుగోసారి పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత అవాక్కయిన వాడకందారులు రాబోయే విపత్తును ఊహించటమే కాదు ప్రస్తుతం అనుభవిస్తూనే, కష్టకాలం ముందున్నది, బయటపడటం ఎలా అన్న ఆలోచనలో పడ్డారుగృహస్థులు. ముఖ్యంగా ఆడవారు గ్యాస్ లేకపోతే మళ్లీ కుంపట్లు, నిప్పుల పొయ్యిలతో గడపాల్సిందేనా అని తలలు పట్టుకుంటున్నారు. ఎలక్ట్రిక్ పరికరాలతో అవసరాలు తీర్చుకుందామంటే ఇప్పటికే కరెంట్ ధర ఉట్టికెక్కింది. అన్ని రకాల ఇబ్బందులకు కారణం అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ అని నానా మాటలు అంటున్నారు. అసలు దేశాల నాయకులు ఎందుకు ఇంత స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారు అన్న ప్రశ్నకు జవాబు దొరకటం లేదు. పూర్వం హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్ల నియంతలుగా మారి చివరకు పరాజితులుగా మిగిలిన సంగతి చరిత్ర పదే పదే గుర్తు చేస్తున్నా ఈ అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తమది చేసుకోవాలని ప్రతి దేశమూ అర్రులు చాస్తున్నా, అలాంటి ప్రయోజనకరమైన కార్యక్రమాలు తలపెట్టకుండా, యుద్ధాలు ముఖాముఖి తలపడి కురుక్షేత్రం లాంటి ప్రదేశంలో ప్రత్యక్షంగా చేయకుండా డ్రోనులతో ఆధునిక ఆయుధాలతో తలపడ్తున్న ఈ పిరికి నాయకులకు బుద్ధి చెప్పే రోజు రాకమానదు. ఎగరకు ఎగరకు కోడిపిల్లా ఎన్నాళ్లకైనా బిసిమిల్లా' అన్న సామెత ఈ మధ్య ఎవరో గుర్తు చేసి అంతిమంగా స్వార్థంతో అందర్నీ శాసించే నాయకులకు అదే గతి పడుతుందని చెప్తుంటే సామెత నవ్వు తెప్పించినా, అలాగే జరగాలని బాధితులు భావించటంతో ఏమాత్రం తప్పులేదేమో భారత దేశపు ఆర్థిక పరిస్థితి ఈ వైపరీత్య ధోరణులు ఇలాగే కొనసాగుతే కిందకు దిగజారక తప్పదు. మనం సాధించిన నాలుగో, అయిదో ర్యాంక్ ఆర్థికంగా ఎప్పుడో కోల్పోయాము. ముందు ముందు అడుగంటే దౌర్భాగ్య పరిస్థితి మనం ఆర్థిక పురోగమనానికి దాపురించటం నిజంగా దురదృష్టకరం. క్రూడాయిల్ ధరల పెరుగుదల వల్ల అనేక రకాల మార్గాల్లో ఆర్థిక సంపదా, బలం బీటలు వారక తప్పదు. క్రూడాయిల్ ధరలు ఎక్కువ ధరలు పెట్టి దిగుమతులు చేసుకోవడం వల్ల రూపాయి మారకం పడిపోవటంతోపాటు, ద్రవ్యోల్బణం వల్ల శరాఘాతంలా తగలకమానవు. హార్ముజ్ జలసంధి దిగ్బంధంతో సప్లయి విధానం పూర్తిగా చిన్నాభిన్నం అయింది. ఎల్‌పిజి, ఫ్యూయెల్ ఒత్తిడి విపరీతంగా పెరగక తప్పదు. షిప్పింగ్ ఇన్సూరెన్స్ ఖర్చు దేశాలకు మోయలేని రీతిలో పెరుగుతుంది. అమెరికా రష్యా మీద పెట్టిన ఆంక్షలతో క్రూడ్ ఆయిల్ దిగుమతులు ఇబ్బందుల్లో పడ్డాయి. సరఫరా, భారతదేశం లాంటి దేశాలకు డోలాయమాన పరిస్థితిలో ఉంది. అంతేకాదు ఈ పరిస్థితుల వల్ల దిగుమతి ధరలు తప్పక పెరుగుతాయి. కార్గో డిలే వల్ల స్టాక్ మేనేజ్‌మెంట్ అవకతవకలతో కష్టాలు మరింతగా భరించక తప్పదు. క్లుప్తంగా క్రూడాయిల్ సప్లయిలో వచ్చే ఇబ్బందులతో మన దేశానికే కాదు ఇతర దేశాల ఆర్థిక పరిస్థితులు కూడా అవకతవకలుగా మారక తప్పదు. పురోగతి



బదులు ఆర్థిక తిరోగమనం మొదలయ్యి అంతకుముందు సంభవించిన రెండు ప్రపంచ యుద్ధాల భయానక వాతావరణం తిరిగి రిపీట్ అవుతుందే అన్న భయం ఆర్థిక నిపుణులను, దౌత్య శిఖామణులను అప్పుడే వేధించడం మొదలయింది. అయినా సరే అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల అధినేతలు అన్నిహెచ్చరికలను పెడచెవిన పెట్టితాము పట్టిన కుందేలుకి మూడేకాళ్లు అన్న ధోరణిలో వ్యవహరించడం చరిత్ర భవిష్యత్తును చూడగలిగితే క్షమించదు. భారత దేశానికి సంబంధించినంతవరకూ రష్యాతోపాటు ఖతార్ దేశాలు అందించే ఆయిల్ కుంటుపడితే ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కోక తప్పదు. కేవలం మనం, మనదేశం మన కష్టనష్టాల మాట అటుంచి ప్రపంచ పరిస్థితి గమనించినా ఒకేమారు సంభవించే ఈ పరిణామాలు తట్టుకోగలదా? ద్రవ్యోల్బణం హద్దులు దాటదా? సప్లయి చేసిన ఆయిల్ లాంటి సరుకులు సరిగ్గా రక్షణ లేకుండా సంబంధిత దేశాలకు చేరగలవా? ముఖ్యంగా ఆసియాలోని దేశాలు ఆర్థిక అభద్రతను చాలా కాలం ఎదుర్కోక తప్పదా? ఇలాంటి భయ సందేహాలు దాదాపు అన్ని దేశాల ప్రజలను ప్రపంచాన్ని ఇబ్బందులపాలు చేసిన దేశాలతోసహా భీతిల్లేట్లు చేస్తున్న మాట వాస్తవం. భారతదేశపు క్రూడాయిల్ దిగుమతులు దాదాపు 90శాతం ఉంటాయి. నిజానికి దిగుమతి దారులలో ఆయిల్ విషయంలో మనదేశానిది మూడవ అగ్రస్థానం. అంతేకాదు త్వరిత గతిన ఎనర్జీ వాడకంతో ఆర్థికాభివృద్ధి సాధించటంలో ప్రపంచంలోనే అగ్రగామి ఉన్నాం. ఆయిల్ దిగుమతులు ఆగిపోతే, ఎనర్జీ వాడకాలు తగ్గిపోతే ఆర్థికాభివృద్ధి అధోగతిలో పడటం ఖాయం. ఈ విధమైన మార్పువల్ల మనదేశం రచించిన ఆర్థిక ప్రణాళికలు వృథాగా మారి ఆర్థిక ప్రగతి కుంటుపడుతుంది. ఎప్పుడు మళ్లీ పుంజుకోగలమో ఈ పరిస్థితులలో చెప్పటం కష్టం. విశాలమైన అవగాహనతో మనం ప్రణాళికలు వేసుకున్నాం. ముందు కాలాలకు సరిపోయేంతగా ఎనర్జి సెక్యూరిటీతో ఆర్థిక ప్రగతిని సాధించి, దేశంలోని ఆర్థికఅసమానతలు తొలగించాలన్న ధ్యేయంతో పనిచేస్తుంటే రాజకీయ ఉన్మాదుల స్వార్థపూరిత అహంకార చర్యలతో ఈ దిక్కుమాలిన పరిస్థితిని ఎదుర్కోవాల్సిన దురదృష్టం వచ్చింది. ముందు ముందు భౌతిక, రాజకీయ పరిస్థితుల పరిణామాలతో ఆర్థిక స్థితిగతులు ప్రపంచవ్యాప్తంగా క్షీణించటమేకాకుండా అన్నిరకాల విభజించబడ్డ సమాజాన్ని, బీదతనాన్ని కొన్ని దేశాలు పూర్తిగా కనుమరుగు కావటాన్ని చూడాల్సిన పరిస్థితి ఈ కాలం వారికి దాపురిస్తుందేమో అన్న భీతావహ అంచనా కొందరి ప్రపంచ దేశాల అగ్రనాయకుల హ్రస్వదృష్టి, ధ్యేయాలవల్ల అనుభవజ్ఞులకు కలుగుతున్నది. 21శతాబ్దంలో ఆర్థిక సార్వభౌమాధికారం కోసం అగ్రాధిపత్యం వహించాలని అర్రులుచాస్తున్న దేశాధినేతలకు ఆశాభంగం కలగక మానదు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ముకుతాడు వేయటానికి ఆ దేశ నాయకులు రాజకీయ విభేదాలను మరిచిపోయి బహుముఖంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. చిన్న దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని తలపోసిన ఇజ్రాయెల్ దూరదృష్టి గల నాయకులు కరవవటంతో వెర్రిపోకడలు, ట్రంప్ అండ చూసుకొని వేస్తున్నది కానీ ఆటకట్టు ట్రంప్‌కూ నెతన్యాహుకూ ఒకేసారి సంభవించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తెగిందాకా గుంజటం ఇరాన్‌కు శ్రేయస్కరం కాదు. పరిస్థితుల పరిష్కారంతోపాటు విశాల దృక్పథంతో వ్యవహరిస్తే ప్రపంచ శాంతికి దోహదపడిన దేశంగా పేరు తెచ్చుకుంటుంది. రష్యా, చైనా, భారత్ దేశాల సంయమనంతో సరైన పరిష్కార మార్గాలు ప్రపంచ శాంతికి కనుగొనగలుగుతే సుస్థిరత సాధించగలం. ●

# కులాల అభ్యున్నతికి రిజర్వేషన్ల పెంపు అవసరమేనా?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

భారత దేశంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు వెనుకబడిన తరగతులు మైనార్టీలు ఇతరులకు సంబంధించి జనాభాను అంచనా వేయడానికి కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చాలాసార్లు కుల ప్రాతిపదికన సర్వేలను జరపడం జరిగింది. అయితే రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో చాలావరకు వెనుకబాటు కలిగి ఉంటున్నాయి అనే భావనతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఇతర కులాల్లోని ఆర్థిక స్థితిగతులు అనుకూలంగా లేని సామాజిక వర్గాలు అన్ని రంగాల్లో సరైన భాగస్వామ్యం కావాలని డిమాండ్ చేస్తున్న సందర్భాలు అడపాదడపా గోచరిస్తుంటాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా బీసీ కులాలు అత్యధిక శాతం ఉండడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్ నలభై రెండుశాతాన్ని పెంచుతామన్న తీరు మరోఎత్తు అయింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ పెంపు విషయమై ప్రభుత్వం సానుకూల విధానంతో ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయాలకు అతీతంగా సాధ్యమైనంతగా కార్యాచరణ తీసుకున్నప్పటికీ కారణాలేవైనా చట్టపరమైన విధాన అమలు ఇంకా ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం చాపకింద నీరులా విస్తరిస్తున్నతీరు బీసీ సామాజిక వర్గాల్లో స్పృహను కలిగిస్తున్నదా అనే రీతిలో ప్రధానంగా అన్ని రాజకీయ పార్టీల్లోని నాయకులు బీసీల సాధికారత రిజర్వేషన్ల పెంపు అమలు తీరుపై భిన్న వాదనలు వినిపిస్తుండడం విశేషం. అయితే ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న రీతిలోనే కులాల సంఖ్యను తెలియచేసినప్పటికీ, ఆయా కులాల ప్రాతిపదికన రిజర్వేషన్ల పెంపు ప్రక్రియకు రాజకీయాలకు అతీతంగా చట్టబద్ధత కోసం బిల్లుకు ఆమోదానికి ప్రయత్నాలు మరింత వేగవంతం చేయాలని విభిన్న సామాజిక వర్గాలు కోరుకోవడంలో అతిశయోక్తి లేదు. చట్టసభల్లో బీసీ జనాభా ప్రాతిపదికన ఉండవలసిన రిజర్వేషన్లు తగినంతగా లేకపోవడం వల్ల ఇతరుల ఉన్నత సామాజిక వర్గాల ప్రాతినిధ్యం ప్రభుత్వంలో ఎంతో కొంత ఎక్కువ ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నప్పటికీ, కుల ప్రాతిపదికన కొంత తక్కువ జనాభా ఉన్నటువంటి ఉన్నత సామాజిక వర్గాల వారికే వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఎక్కువగా సీట్లను కేటాయించడం



జరిగినప్పుడు తద్వారా ఉన్నత వర్గాల వారే రాజ్యాధికారంలో ఎక్కువగా నిలదొక్కుకునే అవకాశం లేకపోలేదనే సంశయం వివిధ సామాజిక వర్గాల్లో లేకపోలేదు. అంతేకాకుండా ఎక్కువ ఓటర్లు ఉన్న వెనుకబడిన తరగతులకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సరిపడా రిజర్వేషన్లు కల్పిస్తే వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాల భాగస్వామ్యం, ఆర్థిక రాజకీయ సామాజిక అంశాల్లో స్పష్టంగా గోచరించడమే కాకుండా ఆ వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందనే వాదనలు వినపడుతున్నాయి. స్వాతంత్ర్యానంతరం జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విభిన్న ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా ఎక్కువశాతం ముఖ్యమైన మంత్రి పదవులను ఉన్నత వర్గానికి చెందిన వారే నిర్వహించినట్టు గణాంకాలు చెప్తుంటాయి. దానికి ప్రధానంగా చట్టసభల్లో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ లలో తగినంత నాయకత్వం లేకపోవడమే కావచ్చుఅనే భిన్న అభిప్రాయాలు తరచు వ్యక్తం అవుతుంటాయి. పెరుగుతున్న సామాజిక వర్గాల రిజర్వేషన్ల పెంపు విషయమై అడపదడపా కొన్ని రాజకీయ పార్టీలు అంతర్గతంగా పునరాలోచనలో పడుతున్నాయా అనే రీతిలోరిజర్వేషన్ల పెంపుకై సానుకూలంగా రాజకీయ పార్టీలు స్పందిస్తున్నాప్పటికి, రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ రాజ్యాంగ పరమైన విధానంతోముడిపడి ఉండడం వల్ల ప్రక్రియను సజావుగా నిస్వార్థంగా చేపట్టవలసిన ఆవశ్యకత అన్ని రాజకీయ పార్టీలకు ఉంటుందేమో. రిజర్వేషన్ల పెంపుప్రక్రియ నిర్ణయాత్మకంగా ఉంటుందో లేదో అనే సంశయం బీసీవర్గాల్లో ఉన్నప్పటికి రిజర్వేషన్ పెంపుబిల్లును పార్లమెంటులో ఆమోదంపొందాల్సిన అవసరం ఉంటుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారత దేశ రిజిస్టర్ జనరల్, జనాభా గణన కమిషనర్ నిర్వహిస్తున్నజనాభా లెక్కల్లో కుల గణన కూడా అందులో భాగంగా చేర్చాల్సి ఉంటే బాగుంటుందనే భిన్న వాదనలు కూడా తెరపైకి వస్తున్నాయి. కులాల ప్రాతిపదికనే ప్రభుత్వాలు ఆయా వర్గాల అభ్యున్నతికి, ఆర్థిక రాజకీయ సామాజిక సాధికారత అవసరాల దృష్ట్యా కావలసిన అవసరాలు అవకాశాలు లాంటివి జనాభా కులగణన ప్రాతిపదికనే నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందా అనే సంశయం సామాజిక వర్గాల్లో లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ జనాభా ప్రాతిపదిక అంచనా ప్రకారం అధిక శాతం ఉన్న వెనుకబడిన తరగతుల కులాలకు రిజర్వేషన్ల పెంపు చట్టపరమైన విధానాల రూపకల్పనతో సాధ్యమైతే విద్యా, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, తదితర అన్ని రంగాల్లో కొంత వరకు ప్రయోజనాలను పొందగలరేమో. ●

# ప్రజావాక్కు



## అంతరాయం లేని విద్యుత్ అందించాలి

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన ఆక్వా రంగాన్ని ఆదుకోవడం అత్యవసరంగా మారింది. దేశ విదేశీ మార్పిడి ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో రొయ్యలు, చేపలధరలు పతనం కావడం, రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల రైతులు కోట్లలో నష్టపోతున్నారు. విద్యుత్ రాయితీల కోత, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల నిర్వహణ ఖర్చులు మరింత పెరిగాయి. ఆక్వా ప్రాసెసింగ్ కంపెనీలు, మధ్యవర్తుల సిండికేట్‌వల్ల రైతులకు గిట్టుబాటుధర లభించడం లేదు. ఈ రంగాన్ని రక్షించడానికి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి. విద్యుత్ రాయితీలను పునరుద్ధరించి, అంతరాయం లేని విద్యుత్ అందించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కనీస వేతనాలు పెంచాలి

విద్యుత్ శాఖలో గత రెండు దశాబ్దాలుగా ఎందరో విద్యావంతులు ప్రభుత్వం తమను పర్మినెంట్ చేస్తుందనే ఆశతో మీటర్ రీడింగ్ పనులు చేస్తూ వున్నారు. వారికి ఇప్పటికీ ఎదుగూ బొదుగూ లేకుండా కేవలం నెలకి పది వేల రూపాయలే ఇస్తున్నారట. వారు రోజుకు 8గంటలు పైగా డ్యూటీలు చేస్తున్నారు. సెలవులుకూడా తక్కువ. పదివేల రూపాయలతో లక్ష రూపాయల జీతం పొందే పర్మినెంట్ ఉద్యోగితో సమానంగా ఫుల్ టైం డ్యూటీలు చేస్తున్నారు. పెరిగిపోతున్న ధరలు, ద్రవ్యోల్బణంతో పదివేల రూపాయలు సరిపోవు. మరోవైపు విద్యుత్ సంస్థ ఖాళీల్ని భర్తీ చేయకా, ప్రభుత్వాలేమో రిటైర్మెంట్‌కి డబ్బు లేదని రిటైర్మెంట్ వయసు పెంచుతుంటే పేద నిరుద్యోగులకి తీరని అన్యాయం జరిగి, వారిలో అసంతృప్తి పెరిగిపోతుంది.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## చదువు అవసరం

స్వయం సహాయక సంఘాలలో ప్రతి మహిళా సభ్యులకు చదువు, అక్షరజ్ఞానం అవసరం. వేలి ముద్రలు నివారించాలి. ప్రతి నెల పొదుపులు జమ చేయడం బ్యాంక్‌లో వేయడం, పుస్తకాలు రాయడం, అప్పులు ఇవ్వడం చేయాలి. ఈ కార్యక్రమం నిర్వహణ చేయడం కోసం స్పెషల్ ఆఫీసర్‌లను నియమించడం అవసరం. మహిళా హక్కులకోసం తెలుసు కోవడం కోసం చదువు అవసరం.

- కదురు శ్రీనివాస్, వరంగల్

## లోకాయుక్తను నియమించండి

కొత్త లోకాయుక్తను నియమించేందుకు దరఖాస్తులు కోరడం, వాటిని పరిశీలించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. సంతోషం. ఇన్నాళ్ల పర్మినెంట్ లోకాయుక్త లేకుండా ఇంచార్జ్‌తోనే గడుపుతూ వచ్చింది ప్రభుత్వం. ఇప్పుడైనా త్వరగా తేల్చండి. ప్రజా సమస్యల మీద పూర్తి అవగాహన ఉండే వ్యక్తిని ఎన్నుకోండి. లోకాయుక్త కార్యాలయం విజయవాడలో రాష్ట్ర మధ్యలో ఉన్నది కాబట్టి అన్ని జిల్లాలవారికి అనుకూలంగా ఉంటుంది. గతంలో లోకాయుక్తగా సుభాషణ రెడ్డి ఉన్నపుడు కక్షిదారులు భయంలేకుండా లోకాయుక్త కోర్టులో సమాధానం చెప్పేవారు. ఆయన నవ్వుతూ అడిగే వారు. అలా ఉండాలి జడ్జి అన్నవారు. తరువాత పరిస్థితి మారిపోయింది. ఎందుకంటే లోకాయుక్తలో కేసు వేయాలంటే భయంగా ఉంటుంది. కనీసం ఈసారి వచ్చే లోకాయుక్త గారు అయినా అలా ఎక్కువగా వాయిదాలు వెయ్యకుండా త్వరగా తేల్చే విధంగా ఉండాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## రక్త సంబంధాలను కాపాడుదాం

నేడు సమాజంలో రక్త సంబంధాలు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. అన్నదమ్ముల మధ్యఆస్తి పంపకాల గొడవలు, అక్కదమ్ముల మధ్య డబ్బుల గొడవలు. ఆస్తి కోసం, డబ్బుల కోసం కనీసం మా అన్న, మా అక్క, మా చెల్లి, కదా అనే సంబంధ బాంధవ్యాలను దూరం చేసుకుంటున్న కుటుంబాలు ఎన్నో చూస్తున్నాం. మానవ సంబంధాలకంటే కూడా ఆస్తులకు, డబ్బులకు విలువనిస్తున్న సమాజం ఎటువైపు వెళుతుందనే ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

## అధికార దాసులు

స్వాతంత్ర్యం కోసం దేశ నాయకులు పోరాటాలు చేస్తున్న కాలంలో ఒక సినిమా షూటింగ్ విరామ సమయంలో నాటి దేశ పరిస్థితుల గురించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టాలని నాయకులు పడుతున్న కష్టాలు, పోరాటాల గురించి మాట్లాడుకుంటు సినిమాలకు స్వస్తి పలికి తాము కూడా స్వాతంత్ర్య పోరాటాల్లో పాలు పంచుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ సినిమాలో నటిస్తున్న నటీ నటులు ఆ సమయంలో అక్కడే ఉన్న ఎన్టీఆర్ వారి మాటలను ఖండిస్తూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టాలని దేశ నాయకులు ఎంతో మంది పోరాడుతున్నారు కదా!మనం కూడా ఎందుకు? ఎవరు చేసే పనులు వారు చేయాలి? లేకుంటే ఇబ్బంది పడతాం.

-శాస్త్రి, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎరువుల పరిశ్రమల ఏర్పాటే పరిష్కారం

బొల్లిముంత సాంబశివరావు

తెలుగు రాష్ట్రాల్లో త్వరలో ఖరీఫ్ సేద్యం ప్రారంభం అవుతుంది. నేటి సేద్యానికి ఎరువులు అత్యంత కీలకం. ఎరువుల వినియోగం లేకుండా దిగుబడులు రాని పరిస్థితి. సస్యవిప్లవం ప్రారంభం పేరుతో, అధిక దిగుబడుల కోసమంటూ రసాయనిక ఎరువుల దిగుమతి ప్రారంభమైంది. రసాయనిక ఎరువుల వాడకం ఫలితంగా భూమి గుల్లభారి సారంకోల్పోయి రసాయనిక ఎరువుల వినియోగం లేకుండా దిగుబడి రాని పరిస్థితులను దేశ వ్యవసాయరంగం ఎదుర్కొంటున్నది. సేద్యం ఎరువులపై ఆధారపడటం, వాటి ధరలు నిరంతరం పెరుగుతూ ఉండటం వల్ల రైతాంగ సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. గత సంవత్సర ఖరీఫ్ సీజన్ నుంచి నేటి ఖరీఫ్ సీజన్ వరకు మూడుసార్లు ఎరువుల ధరలు పెరిగాయి. గత ఖరీఫ్ నుండి నేటి వరకు రూ.300 నుండి రూ.700వరకు ఎరువుల ధరలు పెరిగాయి. ఈ పెరుగుదల వల్ల ఎకరా సేద్యంపై వెయ్యి రూపాయలపైగా రైతుకు అదనపుఖర్చు అవుతుంది. దేశంలో ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. నేడు ఎరువుల ఉత్పత్తి ఏకంగా 24.6 శాతం క్షీణించింది. ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల ఇంధన సరఫరాకు ఆటంకం ఏర్పడి ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నదని అధికార వర్గాలు ఉత్పత్తి తగ్గడాన్ని సమర్థించుకుంటున్నారు. 1992కి ముందు ఎరువుల ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించేది. ప్రపంచ బ్యాంకు సూచనల మేరకు, ధరల నిర్ణయం నుంచి కేంద్రప్రభుత్వం తప్పుకుని, మిల్లు యజమానులకే ఎరువుల ధరల నిర్ణయం అప్పగించింది. ఆవిధంగా ఎరువులరంగాన్ని, ప్రైవేట్ రంగానికి అప్పగించింది. ఎరువుల యజమానులకు లాభాలే ముఖ్యం కాబట్టి ప్రతిసంవత్సరం ఎరువుల ధరలు పెంచుతూ, రైతులపై భారం మోపుతూ, లాభాలు మూటగట్టుకుంటున్నారు. 2010కి ముందు అన్ని ఎరువులపైనా సబ్సిడీ ఒకేవిధంగా ఉండేది. అమెరికా కనుసన్నల్లో ఉన్న ప్రపంచ బ్యాంకు ఎరువుల సబ్సిడీ భారాన్ని తగ్గించుకోమని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన సలహా మేరకు, ఇచ్చే సబ్సిడీ తగ్గించుకోవడానికి 2010 ఏప్రిల్ నుంచి పోషక విలువలను బట్టి ఎరువుల సబ్సిడీని ప్రకటిస్తున్నది. ఇది రైతాంగంపై భారం మోపడమే. తన భూకామందులకు పెద్దఎత్తున అమెరికా సబ్సిడీలు ఇస్తూ, కేంద్ర ప్రభుత్వాన్ని సబ్సిడీలు తగ్గించుకోమని చెప్పడం, దాన్ని మోడీప్రభుత్వం అమలు జరపడం, కేంద్రప్రభుత్వంపై అమెరికా ఆధిపత్యాన్ని తెలుపుతున్నది. 2025-26 సంవత్సరం సవరించిన బడ్జెట్లో ఎరువుల సబ్సిడీకి, 86,460 కోట్లు కేటాయిస్తే, 2026-27 బడ్జెట్లో 1.67లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది. దాదాపు 19 వేల కోట్లు తక్కువ. గత ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్



సీజన్‌కి 37,216కోట్లు కేటాయించగా, ఈ ఆర్థిక సంవత్సరం 41,534 కోట్ల సబ్సిడీని ఆమోదించింది. ఖరీఫ్ సీజన్ కన్నా, రబీ సీజన్కి ఎక్కువ విడుదల కావాల్సి ఉంది. ఏ ఆర్థిక సంవత్సరంలో కూడా బడ్జెట్లో కేటాయించిన సబ్సిడీ మొత్తాన్ని రైతులకు ఇవ్వలేదు. భారతదేశంలో ఎరువులపై ఇచ్చే సబ్సిడీనే, రైతాంగానికి అందే ప్రధాన సబ్సిడీ. ఇది కూడా అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల కంటే చాలా తక్కువ. దీన్లో కూడా కేంద్రప్రభుత్వం కోతపెడుతూ వస్తున్నది. ఎరువులపై రైతాంగానికి ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీనే భారంగా భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం, బడా పారిశ్రామికవేత్తల, బహుళజాతి సంస్థలకు వివిధరూపాల్లో పెద్దఎత్తున రాయితీలు ఇస్తూ ఉంది. 2015-24 మధ్య కాలంలో కార్పొరేట్ సంస్థలకు రూ.9.26లక్షల కోట్లను పాతబకాయిలుగా ప్రకటించింది. 2020-24 మధ్య కాలంలోనే 3,67,261 కోట్లబకాయిలను పారుబకాయిలుగా ప్రకటించింది. ప్రస్తుతం బడాపారిశ్రామిక వేత్తల పారు బకాయిల ప్రకటన 13లక్షల కోట్లకు పైగా ఉంది. పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు బ్యాంకులకు ఇవ్వాల్సిన అప్పులను పారుబకాయిలుగా ప్రకటిస్తూ, దేశానికి అన్నంపెట్టే రైతులు అప్పుల ఊబిలోఉన్నా, వారి అప్పులు రద్దుచేయడానికి కేంద్ర ప్రభుత్వం, బ్యాంకులు ససేమిరా అంటున్నాయి. అప్పులు రాబట్టుకోవడానికి రైతుల ఇళ్లను, ఆస్తులను జప్తుచేస్తున్నాయి. వీటిని గమనిస్తే బ్యాంకులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నది అర్థం అవుతుంది. ప్రతిఖరీఫ్, రబీ సీజన్లో ఎరువులకు కొరత లేదని, ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఊదరకొడుతూ ఉన్నాయి. ఆచరణలో యేటా తీవ్రమైన ఎరువుల కొరత ఏర్పడుతూనే ఉంది. ముఖ్యంగా యూరియా కొరత రైతులను వెన్నాడుతూ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ కొరత తీవ్రంగా ఉంది. తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన ఎరువుల కోటా సకాలంలో కేంద్రంనుంచి రాబట్టుకోవడంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. సస్యవిప్లవం పేరుతో గత ప్రభుత్వాలు మోడీ నాయకత్వాన ఉన్న ఎన్డీఎ ప్రభుత్వం రసాయనిక ఎరువుల దిగుమతిని పెద్దఎత్తున ప్రోత్సహించాయి. ఇప్పుడు ఎరువుల వాడకం తగ్గించమని కేంద్రం రైతులకు హితబోధచేస్తున్నది. ఎరువులు వినియోగించక పోతే దిగుబడులు రావు. దిగుబడులు రాకపోతే నష్టాలు ఎక్కువై రైతాంగ సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుంది. అంతేకాకుండా రైతాంగం సేద్యం నుంచి వైదొలిగే పరిస్థితి ఏర్పడి ఆహార సంక్షోభానికి దారితీస్తుంది. కేంద్రం దీన్నే కోరుకుంటుందా! రసాయనిక ఎరువుల స్థానంలో నేలను సారవంతంగా ఉంచే ఎరువుల ఉత్పత్తి దేశంలో జరగాలి. విదేశీ ఎరువుల దిగుమతిని పరిమితం చేయాలి. అలాంటి విధానాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. దేశంలో కొత్త ఎరువుల పరిశ్రమలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, వివిధప్రాంతాల భూసారానికి అనుగుణమైన ఎరువుల ఉత్పత్తి చేయాలని, ఎరువుల దిగుమతిని పరిమితం చేయాలని, పెరిగిన ఎరువుల ధరలు తగ్గించాలని, ఎరువుల సబ్సిడీ పెంచాలని రైతాంగం ఉద్యమించాలి. ●

27-5Pg5exHMNWJQET.qxd:27-5Pg5exHMNWJQET.qxd 1/1/02 6:58 AM Page 1



## తిరుమల సమాచారం



## కల్పవృక్ష వాహనంపై కోనేటిరాయుడు

**తిరుమల, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం గోవిందరాజస్వామి కల్పవృక్ష వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటల నుండి వైభవంగా సాగిన వాహనసేవలో గజరాజులు ముందుండగా, మంగళవాయిద్యాలు, కోలాటాలు, గోవింద నామస్మరణల నడుమ మాడవీధులు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందారు. ప్రకృతికి ప్రాణాధారమైన వృక్షాలలో కల్పవృక్షం అత్యున్నతమైనదిగా పురాణాలు వర్ణిస్తాయి. సముద్ర మథనంలో ఆవిర్భవించిన ఈ దేవతా వృక్షం భక్తుల వాంఛిత ఫలాలను ప్రసాదించేదిగా ప్రసిద్ధి చెందింది. అలాంటి కల్పవృక్షాన్ని అధిరోహించిన కోనేటిరాయుడు భక్తుల కోరికలను తీర్చే దేవదేవుడిగా దర్శనమిచ్చి భక్తజనులను పరవశింపజేశారు. ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు గోవిందరాజస్వామి సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రజలను రక్షి ంచి ధర్మాన్ని స్థాపించేవారే నిజమైన పాలకులని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు సందేశమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఇఒ వి.ఆర్.శాంతి, ఎఇఒఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్ఒ ఆర్.శ్రీనివాస రావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ రావు, రంజిత్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో తిరుమల కిటకిట

**తిరుమల, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం ఉదయం కూడా శిలాతోరణం వరకు సర్వదర్శనం క్యూలైన్లు వ్యాపించాయి. ఉదయం 6 గంటల సమయానికే ఉచిత సర్వదర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు కిలోమీటర్ల మేర విస్తరించాయి. ఉదయం 8 గంటల తర్వాత క్యూలైన్లలోకి ప్రవేశించిన భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 24 గంటల సమయం పడుతుంది. ఎస్ఇడి దర్శనాలు ఆరుగంటలు సమయం పడుతుండగా టైమ్‌స్లాట్ భక్తులకు పదిగంటలపైగానే నిరీక్షిస్తున్నారు. సోమవారం రాత్రి వరకు శ్రీవారిని 89,399 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీకి 4.92 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరింది.మంగళవారం సాయంత్రం వరకు 49వేల మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకున్నారు.

## కరెన్సీనోట్ల గంగమ్మ అభయం



**తిరుపతి, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల్లో రెండో మంగళవారం కరెన్సీ నోట్లతో భక్తులకు దర్శనమిచ్చారు. జాతరలో జరిగేలాగే గంగమ్మకు వేకువజామున ప్రత్యేక అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం ఆలయం పూర్తిగా, గంగమ్మను కరెన్సీ నోట్లతోనే అలంకరించారు. అర్చకులు అమ్మవారికి కర్పూర హారతులిచ్చి నివేదనలు సమర్పించారు. ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, సభ్యులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్ స్వయంగా భక్తులకు దర్శనం చేయించారు. జాతర తర్వాత వచ్చిన మంగళవారం కావడంతో అమ్మవారిని పూర్తిగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మరికొందరు భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

### ఆధ్యాత్మిక శోభాయాత్రతో మరు పొంగళ్ళు

తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో రెండవ మంగళవారం "మరు పొంగళ్ళు" కార్యక్రమం భక్తిభావంతో ఆధ్యాత్మిక వైభవాలతో అత్యంత ఘనంగా జరిగింది. తిరుపతి నగర ప్రజల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, పొంగళ్ళ సమర్పణలు నిర్వహిస్తూ భక్తులు అపారమైన భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. మంగళవారం ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి.

ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ, ఆధ్యాత్మిక వేషధారణలతో భక్తి పరవశంగా ప్రత్యేక ఊరేగింపులో పాల్గొన్నారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు సాగింది. గత మంగళవారం వర్షం కురవగా నేడు కూడా వర్షం పడడంతో కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ పాలకమండలి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాలపాటు మరు పొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. సంప్రదాయ వేషధారణలతో కళాకారులు అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలు తరతరాలకు కొనసాగుతున్నాయని తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- వాతావరణ మార్పులు వల్లే విద్యుత్ అంతరాయం
- అనుమతులు లేని హోర్డింగ్‌లతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం
- అక్టోబర్ నాటికి రాష్ట్రంలో సబ్ స్టేషన్ల నిర్మాణాలన్నీ పూర్తి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తినా పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తెస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. సమీక్షకు డిస్కంల సిఎండి, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. సబ్ స్టేషన్ నిర్మాణాల్లో జాప్యంపై అధికారులను మంత్రి వివరణ కోరారు. విద్యుత్ అంతరాయాలకు కారణాలపై అధికారులను ప్రశ్నించారు. 1912 కాల్ సెంటర్ యాక్టివేట్ చేయాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. కాల్ సెంటర్ల నిర్వహణ, పనితీరుపై సిఎండిలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్, సరఫరా ఇతరంశాలపై మీడియాతో మాట్లాడారు. విద్యుత్తు అంశాలపై తరచు అధికారులతో వర్చువల్‌గా మాట్లాడుతూ పరిస్థితులు చక్కదిద్దుతున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పులు వల్ల పలు చోట్ల విద్యుత్ అంతరాయం తలెత్తుతున్న మాట వాస్తవమే అన్నారు. "రాష్ట్రంలో అక్కడక్కడా తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. 48డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు, సాయంత్రం ఈదురుగాలులు కారణంగా పలు చోట్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఎక్కడైనా ఒక ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్దర్నిచటానికి కనీసం 2 నుంచి4 గంటల సమయం పడుతుంది. అధిక ఉష్ణోగ్రతలోనూ ప్రాణాలు ఫణంగా పెట్టి విద్యుత్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తున్నారు. సత్తెనపల్లిలో ఇద్దరు సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేస్తూ ప్రాణాలు మీదకు తెచ్చుకున్నారు. ప్రజలు వాస్తవాలు అర్థం చేసుకోవాలి" అన్నారు. ఈదురుగాలులకు హోర్డింగ్‌లు విద్యుత్ తీగల మీద పడి కూడా సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. అనుమతులు లేని హోర్డింగ్‌లు తొలగించేందుకు మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకుంటున్నాం అన్నారు. టోల్ ఫ్రీ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తాం అన్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల విద్యుత్ వినియోగం రాష్ట్రంలో గణనీయంగా పెరిగింది అన్నారు. గత 5ఏళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క సబ్‌స్టేషన్ కూడా నిర్మించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉన్నా అధిక ఉష్ణోగ్రతలు వల్ల ట్రాన్స్‌మిషన్ సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో నిమిషం కూడా విద్యుత్ కోతలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సబ్ స్టేషన్లు పూర్తయితే సమస్య పరిష్కారం అవుతుంది.. సెప్టెంబర్ లోపు 30సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి రవికుమార్ తెలిపారు.

## విద్యుత్ అంతరాయాలపై ముందుగానే సమాచారమివ్వాలి

### - ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** డిస్కమ్ పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎపిసిపిడిసిఎల్ పరిధిలోని అన్ని సర్కిల్స్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఆపరేషన్స్)తో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ అంతరాయాలకు సంబంధించి ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించే టోల్ ఫ్రీ నెంబర్ 1912 వాట్సాప్ సేవల నెంబర్ 83309 11912ను ప్రజలకు విస్తృతంగా చేరువ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి వినియోగదారునికి అందుబాటులో ఉండే విధంగా తమ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌ల ఫోన్ నంబర్లు ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సర్కిల్ పరిధిలో కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. గతంలో ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో జరిగిన విద్యుత్ అంతరాయాలు, అలాగే కొన్ని ప్రాంతాల్లో వీచిన గాలులు, వర్షాల కారణంగా ఏర్పడిన నష్టాలు, స్థంబాలు కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టి, వీలైనంత త్వరగా సరఫరా పునరుద్ధరించాలన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టెక్నికల్ డైరెక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, సిజిఎం సుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.



## వైద్య విద్య డైరెక్టర్‌గా డాక్టర్ అత్తలూరి విష్ణువర్దన్

- ఎపి వైద్య, ఆరోగ్యశాఖలో పలువురు అధికారుల బదిలీలు
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి వైద్య, ఆరోగ్యశాఖలో పలువురు అధికారులను బదిలీలు చేస్తూ నూతన పోస్టింగులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో కీలకమైన వైద్య విద్య డైరెక్టర్ (డిఎంఇ)గా కాకినాడలోని రంగరాయ పభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డాక్టర్ అత్తలూరి విష్ణువర్దన్‌ను ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల అదనపు వైద్య విద్య సంచాలకులుగా (ఎడిఎంఇలు) పదోన్నతి పొందిన 15మంది ప్రొఫెసర్లను, ప్రిన్సిపాళ్ళ, సూపరింటెండెంట్లుగా పోస్టింగులు ఇవ్వడంపై కూడా పభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ పతిపాదనలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఎడిఎంఇగా ఉంటూ, గత తొమ్మిదినెలలుగా వైద్య విద్య సంచాలకునిగా (పూర్తి అదనపు బాధ్యతలు) విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రఘునందన్ ఆ పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకోవడంతో ఆయనను విజయవాడ జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా నియమించాలని పభుత్వం నిర్ణయించింది. ఈ స్థానానికి గత సంవత్సర కాలంగా ఎడిఎంఇగా రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ విష్ణువర్ధను ఇన్‌చార్జ్ డిఎంఇగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రస్తుతం ఏలూరు పభుత్వ సర్వజ నాసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం.యస్ రాజు అనారోగ్యం కారణంగా ఆయన కోరిక మేరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ కానున్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో న్యూరాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కెవివి సత్యనారాయణ మూర్తి, పదోన్నతి అనంతరం డిఎంఇ కార్యాలయంలో అదనపు డిఎంఇగా నియమితులు కానున్నారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఫార్మకాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పి.ఉషాకిరణ్ ఎడిఎంఇగా పదోన్నతితో అదే కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులు కానున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ దిడిపార్ట్మెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ వి.మన్మధరావును విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)కు డైరెక్టర్‌గా పభుత్వం నియమించింది.

## ఎపిఎన్ఐఎస్‌సి ఎండి నియామకానికి సెర్చ్, సెలక్షన్ కమిటీ ఏర్పాటు

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి నియామకానికి సెర్చ్, సెలక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్‌పర్సన్‌గా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని, ఆర్థిక శాఖ కార్యదర్శి, ఎపి విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండి ఎపి రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సభ్యులుగా, ఎపి మారిటైం బోర్డు సీఈవో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఎఐ ఆధారిత వైద్యసేవల్లో ఎపి రోల్ మోడల్

- విశ్వసనీయ డేటా, చికిత్సల వివరాలతో ఎఐ సేవల వల్ల ఉపయోగాలు
- నేషనల్ హెల్త్ అథార్టి జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్



**సచివాలయం, మే 26 ప్రభాతవార్త:** ఆరోగ్య రంగంలో కృతిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్)ను వినియోగించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హెల్త్ ఆథార్టి (ఎన్‌హెచ్ఏ) జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. ఎపి ప్రభుత్వం వైద్యసేవల్లో దేశంలోనే తొలిసారిగా ఎఐ ఆధారిత ఇన్నో వేషన్లను వైద్య సేవల్లో ఉపయోగించి, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ రాష్ట్రంలో వచ్చిన అనుభవంతో భారత్‌లో ఎప్పుడైనా, ఎక్కడైనా ఏఐ ఆధారిత సేవలను ఆరోగ్య రంగంలో వినియోగించేందుకు ఎపి ప్రభుత్వం చేసిన కృషి ఇన్నోవేటర్లకు మార్గదర్శకంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఎఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థ భాగస్వాముల సదస్సు ప్రారంభ కార్యక్రమం మంగళవారం మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కిరణ్ గోపాల్ ప్రసంగిస్తూ ఏఐ ఆధారిత ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేయడానికి అవసరమైన పాలసీని ప్రస్తుతం రూపొందిస్తు న్నామన్నారు. ఈ తరుణంలో ఎపిలో వైద్య ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత సేవల వినియోగం, వచ్చిన ఫలితాలను కొనుగోళ్ళ పాలసీ రూపకల్పనలో వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం వైద్య సేవల వివరాలను డిజిటలీకరణ చేయడంలో (అభా ఐడిల సృష్టి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 100కోట్లకు పైగా అభా ఖాతాలను తెరవగా ఇందులో ఎపి అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. ఆరోగ్య రంగానికి మెడికల్ ఎల్‌ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజి మోడల్)లు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రోగాలు, చికిత్సల వివరాలు విశ్వసనీయ రీతిలో అందుబాటులోనికి వస్తేనే ఎఐ ఆధారిత సేవల వల్ల వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని స్పష్టం చేశారు. ఉదాహరణకు రొమ్ము క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎటువంటి తప్పులు లేకుండా "కృత్రిమ మేధస్సు" విధానంలో అందుబాటులోనికి తెచ్చినప్పుడే ప్రయోగజనాలు బాగా ఉంటాయని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్‌లకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా సాంకేతిక మద్దతు అందిస్తుండడాన్ని అభినందించారు.

### ఇన్వెస్టర్ల ఆర్మీని తయారుచేస్తున్నాం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఒ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరోగ్య రంగంలో అత్యంత అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి అంకుర సంస్థలు (స్టార్టప్)లను ఆహ్వానిస్తున్నామని, ఇందుకోసం పెట్టుబడి దారులతో ఇన్వెస్టర్ల ఆర్మీని తయారు చేస్తున్నామని తెలిపారు. మెడిక్ ఛాలెంజ్ ద్వారా అంకుర సంస్థల కొత్త ఇన్నోవేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఐటి రంగంలో సంస్థల స్థాపన కోసం ముందుకొచ్చే వారికి పూర్తిస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 కళాశాలల్లో ఈ సెల్స్ ఏర్పాటుచేసి, యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వమే కాకుండా స్టార్టప్ కంపెనీలు, టెక్నాలజీ పార్టనర్స్, అకడమిక్ సంస్థలు, డెవలప్‌మెంట్ ఏజెన్సీల నుంచి సహకారం అవసరమని పేర్కొన్నారు. అన్ని రంగాల వారి నుండి సహకారం లభిస్తేనే ఆరోగ్య సూచికల స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో మెడ్ టెక్ ఛాలెంజ్ కింద ప్రభుత్వాసుపత్రుల్లో అంకుర సంస్థలు పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన కొత్త ఆవిష్కరణలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ వద్ద నున్న రోగుల డేటా అందుబాటులో ఉందన్నారు. ఆస్పత్రులు 2వేల వరకు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ మెడ్ టెక్ ఛాలెంజ్ గ్రాండ్ ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరించారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికలు షురూ!



**తిరుపతి క్రీడ, మే 26 ప్రభాతవార్త:** తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ స్పోర్ట్స్ అకాడమీ - 2026 రాష్ట్ర స్థాయి ఎంపికలు ఘనంగా ప్రారంభమయ్యాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తెలిపారు. 15 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలురు, బాలికల కోసం ఈ ఎంపికలు నిర్వహించబడ్డాయని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శశిధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, శిక్షకులు, సిబ్బంది, తల్లిదండ్రులు కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ, వసతి, భోజనం, ఇతర క్రీడా సదుపాయాలు కల్పించబడతాయన్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి ఎంపికలు క్రింది క్రీడల కోసం నిర్వహించబడనున్నాయన్నారు. తిరుపతి జిల్లా ఎంపికల తేదీలు వివరాలు ఇలా వున్నాయి. 28వ తేదీ రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ ఎంపికలు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతిలో ఆయా తేదీల్లో ప్రతి రోజు ఉదయం 7 గంటలకు జరుగుతాయాన్నారు. బాలురు, బాలికలు 15 సంవత్సరాలు పైబడిన వారు, 19 సంవత్సరాల లోపు వయస్సుగల వారు అర్హులు అని తెలిపారు. క్రీడల వారీగా బాక్సింగ్ విభాగంలో బాలురు 15,వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో బాలురు 15 ఖాళీలు ఉన్నాయన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ, వసతి, భోజనం, ఇతర క్రీడా సదుపాయాలు కల్పించబడతాయన్నారు. రైఫిల్ షూటింగ్ విభాగంలో బాలురు 10, బాలికలు 10 (డే బోర్డర్), లాన్ టెన్నిస్ విభాగంలో బాలురు 10, బాలికలు 10 (డే బోర్డర్)లు ఖాళీలు ఉన్నాయని ఎంపికైన అభ్యర్థులకు క్రీడా సదుపాయాలు అందించబడతాయని ఆయన తెలిపారు.అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు,జనన తేది ధృవీకరణ పత్రం,మెడికల్ సర్టిఫికేట్,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు - 10, క్రీడలకు సంబంధించిన సర్టిఫికెట్లు, స్టడీ సర్టిఫికెట్లు, గతంలో పాల్గొన్న పోటీలు సాధించిన విజయాల వివరాలు తీసుకురావాలని తెలిపారు.ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు తమ క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్‌తో హాజరుకావాలని, అభ్యర్థులు క్రింది లింక్ ద్వారా శాప్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# భక్తుల రద్దీ వేళ తిరుమలలో రీ ఎంట్రీ యాక్సెస్ కార్డులు

- వైకుంఠమ్ 2 క్యూలైన్లో ఆధార్ ప్రాతిపదికంగా కార్డుల జారీ



**తిరుమల, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం భక్తజనసంద్రంగా మారి ఎటుచూసినా భక్తులతో కిటకిటలాడుతోంది. ఆలయం వెలుపల వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు దాటి నాలుగైదు కిలోమీటర్లు లైన్లు బారులు తీరాయి. ఈ నేపథ్యంలో గతంలో లాగా మళ్ళీ క్యూకాంప్లెక్స్ క్యూలైన్ల నుండి వెలుపలకు వచ్చేందుకు వీలుగా రీ ఎంట్రీ యాక్సెస్ కార్డులు విధానం అమలుచేస్తున్నారు. దీనివల్ల సామాన్య సర్వదర్శనం భక్తులు గంటలు తరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షించే అవసరం తప్పుతుంది. ఇందుకు భక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌కు చేరుకుంటే అక్కడ భక్తులు రీఎంట్రీ యాక్సెస్‌కార్డులు పొందేలా అవకాశం కల్పించారు. గతంలో ఈ సదుపాయం అందుబాటులో ఉన్నా కొంతకాలం నిలుపుదల చేశారు. మళ్ళీ ఇప్పుడు దాన్ని పునరుద్దరించారు. వేసవి సెలవులు ఆపై వారాంతం సెలవుల్లోనూ భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. దీంతో గంటల తరబడి క్యూ లైన్లలో వేచివుండే అవసరం లేక నిరీక్షించే కష్టాలకు కొంత చెక్‌పెట్టారు. రీఎంట్రీ యాక్సెస్‌కార్డులతో పేర్కొన్న సమయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌కు చేరుకుంటే రెండుమూడు గంటల్లో శ్రీవారి దర్శనమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుంది. వేసవి సెలవుల నేపధ్యంలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరుగుతోంది. గత వారం రోజులుగా శ్రీవారి దర్శనం కోసం వస్తున్న భక్తులతో కొండ కిటకిటలాడుతోంది. క్యూ లైన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో రికార్డు దర్శనాలు కల్పిస్తున్నారు. అదే ఎక్కువ సమయం క్యూ లైన్లలో ఉండే పరిస్థితి ఏర్పడటంతో భక్తులకు కొత్తగా టిటిడి రీ ఎంట్రీ అవకాశం కల్పించింది. దీని ద్వారా క్యూలైన్లలో నుంచి బయటకు వచ్చి తిరిగి దర్శనాలకు వెళ్ళే విధంగా అవకాశం ఏర్పడింది. భక్తుల ఇబ్బందులను గమనించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కొత్త విధానం అమలుచేశారు. భక్తులు అవసరమైతే క్యూ లైన్ల నుంచి బయటకు వెళ్లి తిరిగి దర్శనానికి రెండు గంటల ముందు క్యూ లైన్లలో చేరే వెసులుబాటు కల్పించింది. సర్వదర్శనం భక్తులు ముందుగా క్యూలైన్లోకి వెళ్లి వైకుంఠం2 కంపార్టుమెంట్‌లో ఆధార్ సమర్పించి టోకెన్ తీసుకోవాలి. మధ్యలో బయటకు వెళ్లాలనుకుంటే 17వ కంపార్టుమెంట్ వద్ద రీఎంట్రీ పాస్ తీసుకుని వెలుపలకు వెళ్ళే గేట్ ద్వారా బయటకు వెళ్లాలి. తమకు కేటాయించిన సమయం వచ్చే వరకు తమ గదులకు వెళ్లి విశ్రాంతి తీసుకోవడమో, తిరుమలలోని ఇతర ప్రదేశాలను సందర్శించడానికి సమయం లభిస్తుంది. తిరిగి క్యూ లైన్‌లోకి వెళ్లేందుకు యాక్సెస్ కార్డు పైన కేటాయించిన సమయానికి 15 నుంచి 20 నిమిషాల ముందుగానే సంబంధిత కంపార్టుమెంట్‌కు చేరుకోవాలి. బయటకు వచ్చిన కంపార్ట్‌మెంట్లు కాకుండా మ్యూజియం పక్కన, డబ్ల్యూ4 గేట్ మీదుగా రీఎంట్రీ కేంద్రం వద్దకు చేరుకుంటే లోపలికి వెళ్లి కేవలం 2 నుంచి 4 గంటల వ్యవధిలోనే స్వామివారిని దర్శించుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

## రేపటి నుండి జూన్ 5 వరకు నారాయణవనం ఆలయ బ్రహ్మోత్సవాలు

నేడు అంకురార్పణ



**తిరుమల, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలోని పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు రేపటి నుండి జూన్ 5వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముందు నేటి రాత్రి 7.30 గంటలకు అంకురార్పణ జరుగనుంది. పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి దివ్య దర్శనం దంపతుల జీవితాల్లో సుఖశాంతులు, పరస్పర అవగాహన, కుటుంబ సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందని భక్తుల అచంచల విశ్వాసం. 2500 సంవత్సరాల నాటి పవిత్ర తిరగలి ఎంతో ప్రత్యేకత. పద్మావతి అమ్మ శ్రీనివాసుల దివ్య కళ్యాణ మహోత్సవంలో నలుగు పిండి తయారీకి ఉపయోగించిన ఈ తిరగలి నేటికీ భక్తుల్లో అపారమైన భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని కలిగిస్తోంది. ఆలయంలో ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమయ్యే నిత్యకైంకర్యాలలో తోమాల సేవ, అర్చన భక్తులను భక్తి పరవశ్యంలో ముంచెత్తుతాయి. రాత్రి 8 గంటలకు నిర్వహించే ఏకాంతసేవలో స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పిస్తారు. ప్రతి శుక్రవారం పవిత్ర అభిషేకం, మంగళవారం అష్టదళ పాద్మారాధన సేవలు ఉంటాయి. వైకుంఠ ద్వాదశి, పద్మావతి అమ్మవారి పంగుణి ఉత్తర ఉత్సవం, రథసప్తమి, బ్రహ్మోత్సవాలు, పవిత్రోత్సవాలు, తెప్పోత్సవాలు భక్తి వైభవాన్ని ప్రతిబింబిస్తూ అంగరంగ వైభవంగా జరుగుతాయి. కళ్యాణ వేంకటేశ్వరస్వామికి సమర్పించే నైవేద్య ప్రసాదాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, తృప్తిని కలిగిస్తాయి.

27-5Pg6exHMNWJQE.qxd:27-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



# మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

● అవగాహన సదస్సులో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతి, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం పోలీస్ శాఖ అత్యంత కట్టుబాటుతో పనిచేస్తోందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలో మహిళల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది మహిళలను ప్రత్యక్షంగా కలుసుకుని భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళ వారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో పోలీస్‌శాఖ మహిళల హక్కులు చిన్నారుల భద్రత, పోక్సో చట్టం, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు నమోదు చేస్తున్నామని, మహిళల భద్రతే తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు పురుషులు సమాన అవకాశాలతో ముందుకు సాగినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో మంచి నడవడిక, పరస్పర గౌరవ భావన, బాధ్యతా యుతమైన ఆలోచనలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ప్రస్తుతం సైబర్ యుగంలో సెల్ ఫోన్లు, సోషల్ మీడియా దుర్వి నియోగం కారణంగా మహిళలు, చిన్నారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ కల్పించాలని, టెక్నాలజీని అవసరానికి మించి వినియోగించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు భద్రతా యాప్‌లు, టోల్ ఫ్రీ నంబర్లు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు చిన్నారులతో ప్రత్యేకంగా ముఖాముఖి మాట్లాడి వారి సందేహాలను అడిగి తెలుసుకుని సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే వెంటనే డయల్ 112, ఇతర టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహరచారి, డిఎస్పీలు భక్తవత్సలం, శ్రీలత, డాక్టర్ దుర్గాదేవి, సిఐలు, ఎస్ఐలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జనాలు నవ్వుకుంటున్నా జగన్ 'మావిగన్'ని వదలట్లేదు

● అమరావతి ద్వారా యేటా రూ.12 వేల కోట్ల ఆదాయం ● మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంపై వైసిపి నేతలు చేస్తున్న విమర్శలపై మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతి పరిధిలో శరవేగంగా జరుగుతున్న అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్స్, అధికారుల నివాస భవనాల నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, తెలంగాణ సచివాలయం, అసెంబ్లీ నిర్మాణ వ్యయాలపై వైసిపి నేతలు తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే మాట్లాడితే గత ఎన్నికల్లో వచ్చిన 11 సీట్లు కూడా భవిష్యత్తులో సున్నా అవ్వడం ఖాయమని హెచ్చరించారు. జనాలు నవ్వుకుంటున్నా "మావిగన్"ను పట్టుకుని వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి కోసం 30,760 మంది రైతులు 35,059 ఎకరాల భూమిని ఇచ్చారని, వారిలో 30,079 మందికి ఇప్పటికే ప్లాట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల కోసం నిర్మిస్తున్న నివాస భవనాలను జూన్ నెల నుండి దశలవారీగా జిఎడికి అప్పగిస్తామన్నారు. ఖర్చుల వివరాలను వెల్లడిస్తూ హైదరాబాద్ సచివాలయానికి చదరపు అడుగుకు రూ.13,768, కొత్త పార్లమెంట్‌కు రూ.16,916 వ్యయం అవ్వగా, అమరావతి ఐకానిక్ టవర్స్‌కు రూ.15,000 నుండి రూ.16,000 వరకు ఖర్చవుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అమరావతి ద్వారా ఏటా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని, ఇక్కడి మిగులు భూములతోనే తీసుకున్న రుణాలను తీర్చగలమని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రీతి కుటుంబానికి అండగా ఉంటాం

● అన్ని విధాలా న్యాయ సహాయం అందిస్తాం ● మాజీ సిఎం జగన్ భరోసా



**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సుగాలి ప్రీతి కుటుంబానికి అన్ని విధాలా న్యాయ సహాయం అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ హామీ ఇచ్చారు. పార్టీ తరపున లీగల్ సపోర్ట్ ఇస్తామని తెలిపారు. ఆ కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందని జగన్ భరోసా కల్పించారు. గత తొమ్మిదేళ్లుగా తమ కుమార్తె కేసులో న్యాయం కోసం పోరాడుతున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు పార్వతి, రాజు నాయక్‌లు వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్‌ను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. 2017లో తమ కుమార్తెపై అత్యంత దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేశారని, ఇన్నేళ్లు గడుస్తున్నా తమకు ఇంకా న్యాయం జరగలేదని వారు జగన్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. ఆనాడు వైసిపి ప్రభుత్వం తమ కుటుంబానికి కర్నూలులో 5 సెంట్ల ఇంటి స్థలం, 5 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా నిలిచిందని చెప్పారు. అయితే, ప్రస్తుతం ఈ కేసును పూర్తిగా పక్కనపెట్టేశారని ఆరోపించారు. అంతేకాకుండా, తమకు రావాల్సిన పెన్షన్‌ను కూడా స్థానిక అధికారులు నిలిపివేశారని, కేటాయించిన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు సాయం అడిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. సిబిఐ విచారణ వేగవంతమయ్యేలా తమకు న్యాయ సహాయం అందించాలని వారు కోరారు. బాధిత తల్లిదండ్రుల గోడును సావధానంగా జగన్ విన్నారు. ప్రీతి కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రొ.నాగేశ్వర్ వ్యవహారంలో పవన్ పునరాలోచించాలి: సిపిఎం

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొ కె.నాగేశ్వర్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ బెదిరింపులకు పాల్పడడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణం ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. నాగేశ్వర్‌పై నమోదైన కేసుల్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ప్రొ నాగేశ్వర్‌కు సిపిఐ(ఎం) సంఘీభావం ప్రకటించింది. ప్రజాతంత్రవాదులంతా ఖండించి అండగా నిలబడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ కోరింది. మంగళవారం దీనికి సంబంధించిన ప్రకటనను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విడుదల చేశారు. ఒక టీవీ చర్చలో జగన్ గురించి పవన్, అమిత్ షాల మధ్య ఆసక్తికర చర్చ జరిగిందని మాట్లాడిన విషయాలు కొద్దిరోజులుగా వివాదాస్పదం కావడంతో ఆ వాఖ్యలను నాగేశ్వర్ ఉపసంహరించుకున్నారని తెలిపారు. జనసేన పార్టీ దీన్ని కొనసాగించబోమని బహిరంగంగా ప్రకటించినా రాష్ట్రంలోని వివిధ పోలీసు స్టేషన్‌లలో ప్రొ నాగేశ్వర్‌పై ఫిర్యాదు చేసి కేసులు రిజిస్టర్ చేయించడం అప్రజాస్వామికం అని అన్నారు. రాజమండ్రిలో పవన్ మాట్లాడిన విషయాలు ఈ వివాదాన్ని మరింత రగిల్చేందుకే రాజకీయంగా సిద్ధమైనట్లు తెలుస్తున్నదన్నారు. "చర్యకు ప్రతి చర్య ఉంటుంది – కర్మ ఎవరినీ వదలదు – ఎవరు చేసిన పనులు వాళ్ళకు తగలక తప్పవు.. వంటి భావోద్వేగ మాటలు ప్రొ నాగేశ్వర్‌ను నేరుగా బెదిరించినట్లుగా ఉంది. ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తిగా ఉన్న పవన్ ఈ రకమైన మాటలు మాట్లాడడం భావప్రకటనా స్వేచ్ఛకు రానున్న ప్రమాదానికి హెచ్చరికగా ఉంది. ప్రతిపక్షంలో అనేక ఆందోళనలు, ప్రకటనలు చేసిన పవన్ నేడు తనపై వచ్చిన విమర్శలను ఎదుర్కోకుండా అధికార అండతో బెదిరింపులకు పాల్పడడం తగదు. వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలి" అని సిపిఎం డిమాండ్ చేసింది. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరింది.

# గుత్తి శివారులో ప్రైవేట్ బస్సు బోల్తా



## - 21 మందికి గాయాలు

**గుత్తి, మే 26 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని వై జంక్షన్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడడంతో 21 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరంకు చెందిన కేకే ట్రావెల్స్ వాహనం హైదరాబాద్ నుండి ధర్మవరంకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో డ్రైవర్ రహీం నిద్ర మత్తు కారణంగా వాహనం అదుపుతప్పి బాట సుంకులమ్మ దేవస్థానం దాటగానే డివైడర్‌ను ఢీకొని బస్సు బోల్తా పడింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన భానురెడ్డి, ఉషారాణి, నిఖిల్ (ధర్మవరం), మేరీ (హైదరాబాద్)లను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన హైదరాబాద్‌కు చెందిన సాక్షి, జానకి, రమణ, కుమార్, రంజిత, ధర్మవరంకు చెందిన రామచంద్రరెడ్డి, రవీంద్రరావు, కర్నూల్‌కు చెందిన డ్రైవర్ రహీం, గుత్తికి చెందిన హరి, అనంతపురం చెందిన లిఖిత, లక్ష్మీదేవి, మౌనిక, తదితరులకు స్థానికంగా చికిత్స అందిస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించిన అర్బన్ సిఐ రామారావు వైద్య సిబ్బందిని పిలిపించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించారు. వాహనం ఫిట్ నెస్, అనుమతి, తదితర అంశాలపై రవాణాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రైవేట్ బస్సులు తరుచూ ప్రమాదాలకు గురవుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రవాణా శాఖ అధికారులు వాహనాల ఫిట్‌నెస్, పర్మిట్‌తో పాటుగా డ్రైవర్ లైసెన్స్ తదితర అంశాల గురించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్

● అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట వైసిపి నేతలు, మాజీ ఎమ్మెల్యేల నిరసన



**అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో:** వైసిపి నేత,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డిని మంగళవారం అనంతపురం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టుకు హాజరు పరిచారు. వైసిపి అభిమానులు పెద్ద ఎత్తున అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రెండేళ్ల క్రితం తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే యువకుడు అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మహేష్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని రైల్వే పోలీసులు గతంలోనే నిర్ధారించడంతోపాటు వారి నివేదికల్లో పొందుపరిచినట్లు తెలుస్తోంది. కానీ తాజాగా తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి వేధించడం వల్లే మహేశ్వర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు



చేయడంతో దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతోపాటు జైపాల్ రెడ్డి అనే వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేసిందని, ఇటీవలే తనకున్న వన్ ప్లస్ కూడా తొలగించిందని, కోర్టు సెలవులు ఉన్న సమయంలో గన్మెన్లను తొలగించిందని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. తొలగించిన వారం రోజుల్లోనే మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేయడంపై వైసిపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఈ అరెస్టు జరిగిందని వైసిపి నాయకులు కార్యకర్తలు, అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేసి కూటమి ప్రభుత్వం తీరును, పోలీస్ అధికారుల వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అక్రమ అరెస్టులు ద్వారా చేస్తున్న తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శిఖండి రాజకీయాలు చేస్తోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిటాల సునీత ఎమ్మెల్యే అయినప్పటి నుంచి మూడు హత్యలు, ఒక దళిత బాలికపై గ్యాంగ్ రేప్, అనేక దౌర్జన్యాలు,దాడులు భూకబ్జాలు జరిగాయన్నారు. కానీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదన్నారు. వీటిపై ప్రశ్నిస్తున్నందుకు తమను భయపెట్టేందుకు తన సోదరుడిని అరెస్టు చేశారని ఆరోపించారు. గతంలోనే మహేశ్వర్ రెడ్డి ఆత్మహత్య అని రైల్వే పోలీసులు నిర్ధారించారని రూరల్ పోలీసులు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారని... కానీ ఇప్పుడు తమను భయపెట్టాలన్న ఉద్దేశంతోనే రాజశేఖర్ రెడ్డి అరెస్టు చేశారన్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ గతంలో కిరాయి హంతకులు ఆర్గనైజేడ్ క్రైమ్ చేసేవారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పోలీసు వ్యవస్థ ద్వారా ఆర్గనైజేడ్ క్రైమ్ చేస్తోందని ధ్వజమెత్తారు.

# మొగలిచెర్ల దత్తమందిరంలో 31న మహామృత్యుంజయ హోమం

**తిరుపతి, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంతో పవిత్రమైన అధిక జ్యేష్ఠ మాసంలో మహా మృత్యుంజయ హోమం చేయడం వల్ల అకాల మరణ భయం పూర్తిగా తొలగి పోయి, దీర్ఘాయువు, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని దత్తాత్రేయ మందిరం వ్యవస్థాపకుడు పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. మొగిలిచర్ల పుణ్యక్షేత్రంలో ఈ మహత్తరమైన హోమాన్ని నిర్వహించడం వల్ల సాక్షాత్తు పరమశివుని అనుగ్రహంతో పాటు దత్త భగవానుడి విశేష ఆశీస్సులు కూడా భక్తులకు కలుగుతాయి. దీని ఫలితంగా సమస్త గ్రహ దోషాలు, నకారాత్మక శక్తులు, అనారోగ్య బాధలు నశించిపోయి, భక్తుల జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అపారమైన ఆధ్యాత్మిక అభ్యున్నతి సిద్ధిస్తాయని ప్రగాఢ విశ్వాసం. 31వతేదీ ఆదివారం అధిక జ్యేష్ఠ మాస పౌర్ణమి సందర్భంగా మహామృత్యుంజయ హోమం నిర్వహింపబడుతోంది. ఈ హోమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా (ఋత్విక్కుతో మీ గోత్రనామలతో) పాల్గొనదలచిన భక్తులు 99089 73699, 72078 75712, 91828 82632 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ హోమంలో ప్రత్యక్షముగా పాల్గొనదలచిన భక్తులు 31న ఆదివారం ఉదయం 8 గంటలకు లింగసముద్రం మండలం మొగలిచెర్లలోని దత్తాత్రేయ మందిరం వద్దకు చేరుకోవాలని పవని నాగేంద్రప్రసాద్ కోరారు. ఆ రోజు ఉచిత అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

## తిరుపతి జిల్లాలో ఉరుముల వాన

**తిరుపతి, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఉరుములతో వాన కురిసింది. చాలా వరకు ఈదురుగాలులతో చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. తిరుపతి నగరం, చిత్తూరు, చంద్రగిరి, నగరి, పుత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో సాయంత్రం వర్షం కురవడంతో చల్లగాలులు వీస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలో వర్షం కురిసింది. ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో మధ్యాహ్నం చల్లటిగాలులు వీచి జోరువాన అతలాకుతలం చేసింది. సాయంత్రం మొదలన వాన రాత్రి కూడా చిరుజల్లులతో పడుతూనే ఉంది. కురిసిన వర్షానికి చాలాచోట్ల గాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. తిరుమలలో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు.

# రూ.కోటి విలువైన మొబైల్స్ రికవరీ

● పోగొట్టుకున్న 518 ఫోన్లు బాధితులకు అప్పగింత ● శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, మే 26 ప్రభాతవార్త:** ప్రజల మొబైల్ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎవరైతే పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించే కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, ఐటీ సెల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి, గత నాలుగు నెలల వ్యవధిలో సుమారు రూ.1 కోటి విలువ గల 518 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించి, స్వయంగా బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు.

జిల్లా ఎస్పీగా కె.వి.మహేశ్వర రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లా పోలీసులు 2024 సంవత్సరంలో 622, 2025 సంవత్స రంలో 1060, 2026 సంవత్సరంలో 518 మొత్తం 2200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. వీటి విలువ సుమారు రూ.3.70 కోట్లు ఉంటుంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విశ్లేషించి, ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల్లో ఉన్న ఫోన్లను కూడా గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఇఐఆర్ (సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిష్టర్) పోర్టల్ ద్వారా కూడా ఫోన్ బ్లాక్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

ప్రజలు పై వెబ్‌సైట్‌లో తమ మొబైల్ వివరాలతో బ్లాకింగ్ అభ్యర్థన నమోదు చేసుకోవడం ద్వారా దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని సూచించారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసిన ఫిర్యాదులు, పోలీస్ స్టేషన్లలో అందిన సమాచారాన్ని సమన్వయం చేసుకుంటూ జిల్లా సైబర్ క్రైమ్, ఐటి సెల్ బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్లను గుర్తిస్తోందన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారంతా ఆలస్యం చేయకుండా వెంటనే సదురు పోర్టల్ నందు బ్లాక్ (ఫిర్యాదు) చేయాలని కోరారు. లేదంటే అదే మొబైల్‌తో సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని కె.వి.మహేశ్వర రెడ్డి తెలిపారు. దూర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న మొబైల్ ఫోన్లను కూడా గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్, ఐటి సెల్ సిఐ ఇన్‌స్పెక్టర్ సైబర్ బృందం సభ్యులు, శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్‌ల అధికారులు, సిసిఎస్ సిబ్బంది, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంలో వారి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, అతి తక్కువ సమయంలో ఫోన్లను రికవరీ చేసి అందించిన జిల్లా ఎస్పీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డిఎస్పీ వివేకానంద, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సూర్యచంద్రమౌళి, పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్, ఐటి సెల్ సిబ్బంది, బాధితులు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపిలో కాపులను తీసుకువస్తే పవన్ కల్యాణ్‌తో కలసి పనిచేస్తాం

● ఉచిత సలహాలు మానుకోవాలని కిరణ్‌రాయల్ ఆగ్రహం

**తిరుపతి, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపిలో ఉన్న కాపులతోబాటు అన్ని పార్టీల్లో ఉన్న కాపులను తీసుకొస్తే డిసిఎం పవన్ కళ్యాణ్‌తో కలసి పనిచేద్దామని తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ పేర్కొన్నారు. ఉచిత సలహాలివ్వడం మానుకోవాలని హితవు పలికారు. బలిజనాడు కన్వీనర్ ఒవి రమణ చేసిన వ్యాఖ్యలపై తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కులంపై అభిమానం ఉండొచ్చని, కుల పిచ్చి ఉండకూడదన్నారు. 2009లో పి.ఆర్.పిలో, 2014లో జనసేనలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాపుల కోసం పవన్ కల్యాణ్ పార్టీ పెట్టలేదని, జనసేనకు కుల ముద్ర వేయొద్దు అన్నారు. 21 ఎమ్మెల్యేల్లో 10 మంది కాపులు, ఇద్దరు ఎంపీలు కూడా కాపులే, ఎమ్మెల్సీ ల్లో కూడా కాపు నేతలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు., దాదాపు 50 శాతం పదవులు కాపులకే దక్కాయని, మిగిలిన పదవులు అన్ని కులాలకు ఇచ్చామన్నారు. వైసిపిలో కూడా అనేక మంది కాపు నేతలు ఉన్నారని, వివిధ పార్టీల్లో చీలిపోయిన ఉన్న కాపు నేతలను ఒవి రమణ ఒక్కతాటిపైకి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రజారాజ్యం సమయంలో కాపులంతా ఎందుకు ఒక్కచోట చేరలేదని ప్రశ్నించారు. జనసేనలో కూడా అందరు కాపులు ఎందుకు చేరలేదని, అన్ని కులాలను కలుపుకుని వెళ్లే పార్టీ జనసేన అన్నారు. ఓవీ రమణ కుమారుడు పెద్దిరెడ్డి కుటుంబంతో ఇసుక వ్యాపారం చేసి కోట్లు సంపాదించారని, వైసిపి హయాంలో అక్రమ ఇసుక, గ్రావెల్ మైనింగ్ చేశాడని బలమైన ఆరోపణలు చేశాడు. అప్పుడు రెడ్డిలతో వ్యాపారం చేయొద్దని కుమారుడికి ఎందుకు చెప్పలేదని, పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తామన్న ముద్రగడ... చివరకు రెడ్డి కులంలోకి మారారు. ఓడిపోయినప్పుడు పవన్ వెంట లేని కాపు నేతలు, గెలిస్తే మాత్రం కులం పేరుతో ముందుకు రావొద్దని ఎద్దేవాచేశారు.



## ఆకట్టుకున్న కుంకీ ఏనుగుల విన్యాసాలు

**పలమనేరు, మే 26 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, పలమనేరు రూరల్ మండలం పెంగరగుంట అటవీ ప్రాతంలో ఏర్పాటు చేసిన ఎలిఫెంట్ శాంచురీలో మంగళ వారం కుంకీ ఏనుగుల విన్యాసాలు అకట్టుకున్నాయి. మొత్తం 14 కుంకీ ఏనుగులు ఉండగా వీటిని కర్నాటక నుండి తీసుకు వచ్చి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దాదాపు 60 ఎకరాల అటవీ ప్రాంతంలో వీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఒక్కో ఏనుగు రోజుకు 150 నుండి 200 కేజీల మేత తింటాయి. ఇతర ఏనుగులు ఎక్కడైన అటవీ ప్రాంతం నుండి వచ్చిపంట పొలాలను ధ్వంసం చేసినపుడు రైతుల మీదకు తిరగ బడినపుడు, ప్రాణ నష్టం జరిగినపుడు ఈ కుంకీ ఏనుగులను వినియోగిస్తారు. అభిమన్యు, పరుశురామ్, రాజా, చిన్నా వంటి పేర్లతో ఈ ఏనుగులను పిలుస్తుంటారు. పేరుతో పిలిస్తే వెంటనే ఆ ఏనుగు తల ఊపుతూ దగ్గరకు వస్తుంది. తొండంతో పైకి ఎక్కించుకొని ఆహ్లాదంగా తిరుగుతుంటాయి. నెలకోసారి ఈ ఏనుగులతో విన్యాసాలు నిర్వహిస్తారు. అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# గొలుగొండ మండలం చీడిగుమ్మలకు నూతన పీహెచ్‌సీ భవనం మంజూరు

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.1.93 కోట్ల నిధులు విడుదల**

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణం మంజూరైంది. ఇప్పటివరకు సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న చీడుగుమ్మల హాస్పిటల్‌కు శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. స్పీకర్ విజ్ఞప్తి, ప్రత్యేక కృషితో ప్రభుత్వం ఈ భవన నిర్మాణానికి రూ.1.93 కోట్ల భారీ నిధులను కేటాయించింది. ఈ నిర్మాణ పనుల బాధ్యతను ఏపీఎంఎస్ఐడీసీ సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు, గొలుగొండ మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేయాలి

**వాలంటీర్ల నియామకంలో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త

జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లాలో వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అక్షర ఆంధ్ర (ఉల్లాస్) అక్షరాస్యత కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జరిగింది. ఈ సమావేశంలో అక్షరాంధ్ర రెండవ దశలో భాగంగా 1,01,086 మంది నిరక్షరాస్తులను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేయవలసిన బాధ్యతను సచివాలయ, విద్య, సంక్షేమ అసిస్టెంట్, డిఆర్డిఏ గ్రామ సమన్వయకర్తలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు డ్వామా సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్స్ మేట్స్ సమన్వయంతో గ్రామస్థాయి నుండి, మండల స్థాయిలో ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు ఏపిఓలు ఏపీఎంలు, ఎంఎస్‌జిఏస్ డెబ్లు అధికారి బాధ్యత తీసుకొని రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని 1 వాలంటీర్‌కు 10 మంది అభ్యాసకులతో మ్యాచింగ్, బ్యాచింగ్ చేసి 15 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని క్లాసులను పరిశీలించినప్పుడు వాలంటీర్ల నియామకం ఆశించిన స్థాయిలో లేదని, మంచి సామర్థ్యం కలిగిన వారిని వాలంటీర్ టీచర్లగా నియమించి, 8వ పేజీలో

# జిల్లాలో జనగణన ప్రక్రియను

# ప్రతిజ్ఞూవృ ’చై ఎఉా

**భూ పరిపాలనకు సంబంధించిన ప్రతి అంశంలోనూ పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలి : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి**



పాడేరు,మే26, ప్రభాతవార్త

జిల్లాలో జనగణను ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనీ, ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రంతో మ్యాపింగ్ చేయాలనీ, సర్ ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్ళుటకు ఈఆర్ వోలను, బిఎల్‌వోలను ఈ ప్రక్రియలకు అంతరాయం కలగకుండా సర్దుబాటు చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా రెవెన్యూ అధికారులతో, మండల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆమె మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, మ్యుటేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పాత మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రీ-సర్వే పనుల్లో ఎదురవుతున్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, సరిహద్దు వివాదాలను త్వరగా పరిష్కరించాలని, రెవెన్యూ శాఖకు సంబంధించి కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులపై కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికల ద్వారా వచ్చే రెవెన్యూ సంబంధిత అర్జీలను పారదర్శకతతో, ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నారు. జాతీయ రహదారులు ప్రభుత్వ మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, బాధితులకు నష్టపరిహారం సకాలంలో అందేలా చూడాలన్నారు. భూ సమస్యలకు సంబంధించిన 22ఏ నిషేధిత జాబితా సవరణలు గ్రామాల వారీగా తయారు చేసుకోవాలన్నారు. ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి ఎమ్ వివిఎస్ లోకేశ్వర రావు, వివిధ మండలాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎబోలాపై వైద్య యంత్రాంగం అలర్ట్




**విశాఖ విమానాశ్రయంలో ఆఫ్రికా దేశీయుల వివరాల సేకరణ -విదేశీ ప్రయాణికులకు వైద్య తనిఖీలు -ప్రభుత్వ ఛాతి ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు -కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో నిర్ధారణ పరీక్షలకు సర్వం సిద్ధం**

# విత్తన బంతులతో పచ్చదనం పరిడవిల్లాలి

**ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి -ప్రతి ఒక్కరూ ఆరగించిన పండ్ల విత్తనాలు అటవీ శాఖకు అందజేయండి -దేశీయ విత్తనాలు సేకరించడం అవసరం -ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ ఐకెవి రాజు**




విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

విత్తన బంతులుతో పచ్చదనం పరిడవిల్లాలి అని విశాఖపట్నం చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐకెవి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం కంబాల కొండలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు. అనంతరం రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. ఈ రోజు శీతోష్ణస్థితి వేడెక్కడం వలన అందరికీ ఇబ్బంది ఏర్పడింది అని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వర్షాలు కురిసే సమయం లో విత్తనాల బంతులు కొండల్లో, మైదాన ప్రాంతంలో, తీర ప్రాంతంలో విస్తృతంగా విత్తనాల బంతులు చల్లవలసిన అవసరం ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరగించిన పండ్ల విత్తనాలు అటవీ శాఖకు అందజేయండి అని పిలుపునిచ్చారు. దేశీయ విత్తనాలు సేకరించడం అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ అడవులు పుడమి మీద జీవిస్తున్న అన్ని జీవులకు ఊపిరి అందిస్తాయి అని వివరించారు. ప్రతి ఒక్కరూ 70 శాతం పచ్చి పేడ (ఒకటి రెండు రోజుల నాటిది), 30 శాతం ఒండ్రుతో ఉన్న ఇసుక మట్టి మిశ్రమాన్ని చపాతీ పిండి తరహాలో కలిపి చిన్న చిన్న ముద్దలుగా చేసి ఒకే రకమైన విత్తనాలు మూడు వంతున పెట్టి ఉండ చేయడం ద్వారా విత్తనాల బంతులు తయారు అవుతాయి అని వివరించారు. తయారు అయిన విత్తనాల బంతులు మూడు రోజులు ఆరబెట్టాలి అని పేర్కొన్నారు. సీడ్ బాల్స్ గాలి తగిలే ప్రదేశంలో ఉంచాలి 8వ పేజీలో

# విమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ మన్మధరావు నియామకం





**శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి సూపరేంటెండెంట్‌గా డాక్టర్ సౌమిని -పలాసా కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపరేంటెండెంట్‌గా డా.రాజ్ కమల్ -రాజమండ్రి జీజీహెచ్ సూపరేంటెండెంట్‌గా డాక్టర్ సుబ్రమణ్యం -పాడేరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ బసుమిత్రా దాస్ నియామకం -రెండ్రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ**

విశాఖపట్నం మే 26, ప్రభాతవార్త

ఆంధ్రా వైద్య కళాశాల పరిధిలోని కింగ్‌జార్జ్ ఆసుపత్రి (కేజీ హెచ్)లో పని చేస్తున్న నలుగురు ప్రొఫెసర్‌లను ప్రభుత్వం పదోన్నతిపై బదిలీ చేసింది. ఇటీవలే అదనపు వైద్య విద్యా సంచాలకులు (ఎడిఎంఈ)లుగా పదోన్నతి పొందిన వీరిని రాష్ట్రంలోని పలు భోధనా సుపత్రులకు సూపరింటెండెంట్‌లు ప్రిన్సిపాల్‌లుగా నియామకం చేస్తూ వైద్య విద్యాశాఖ పంపిన ప్రతిపాధనలకు మంగళవారం ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఈ మేరకు వైద్య విద్యాశాఖ ఒకటి రెండు రోజుల్లో వీరి నియామకా లకు సంబందించి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది. ప్రస్తుతం కేజీహెచ్ సర్జరీ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్న డా.వి. మన్మధరావు విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) నూతన డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఇంత వరకూ డిప్యూటేషన్ మీద అక్కడ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ కే.రాంబాబు కేజీహెచ్‌లోని తన పూర్వస్థానానికి రానున్నారు. అదే విదంగా కేజీహెచ్‌లో ప్రసుతి స్త్రీ వ్యాధుల వైద్య విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తున్న

# విశాఖపట్నం వెస్ట్ నియోజకవర్గానికి టీడీపీ పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు నియామకం




# ఆలయ ప్రాశస్త్యాన్ని పెంచేలా అభివృద్ధి

**చిన జీయరు స్వామి**



పద్మనాభం, మే 26, ప్రభాతవార్త

అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని పెంచేలా అభివృద్ధి చేయాలని త్రిదండి చిన జీయరు స్వామి అన్నారు. మంగళవారం అనంత పద్మనాభస్వామి వారిని దర్శించుకున్న అనంతరం కుంతీ మాధవస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మనాభం ఆలయాన్ని ప్రవచనకర్త శ్రీభాష్యం అప్పలాచార్యులు తనకు పరిచయం చేశారని, రాజగోపుర నిర్మాణం కోసం 40 ఏళ్ల క్రితం మెట్ల మార్గంలో కొండపైకి నడుచుకొని వెళ్లానని గుర్తు చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ రోడ్డును అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను అభినందించారు. కొండ మీద శుభకార్యాలు, స్వామి సేవ కోసం కళ్యాణమండపం, పద్మనాభం మీదుగా వెళ్లే భక్తులకు దర్శనమిచ్చేలా భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించాలని గంటాకు సూచించారు. రామానుజుల కాలంలో ఆలయాలు సమాజ ఏకతకు పాటుపడే ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండేవని పేర్కొన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన జీయరు స్వామి రాకతో అనంత పద్మనాభస్వామి ఆలయం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతగా జీవించడమే ఆధ్యాత్మికతని ఉపదేశించిన గొప్ప వ్యక్తి చిన జీయరని తెలిపారు. కుల మత బేధం చూడని చిన జీయరు స్వామి, హైదరాబాద్ ముచ్చింతల్ లో సమతామూర్తి విగ్రహాన్ని నెలకొల్పిన ఆదర్శ వాదిగా పేర్కొన్నారు. తిమ్మాపురం వారిజ ఆశ్రమంలో వేద పాఠశాలతో పాటు అంధుల పాఠశాల కూడా నడపడం ప్రశంసనీయమన్నారు. అంతకుముందు అనంత పద్మనాభస్వామిని, కుంతీ మాధవస్వామిని చిన జీయరు స్వామి, గంటా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈఓ రాజు, నారాయణరెడ్డి, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కాళ్ల నగేష్ కుమార్, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల సత్యనారాయణ, కురుమిన లీలావతి, పావని, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 4 ఏళ్ళ బిఇడి కోర్సుకు పెరుగుతున్న ప్రాధాన్యత



విశాఖపట్నం - ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో అధ్యాపక వృత్తిని స్వీకరించడానికి డిగ్రీ పూర్తిచేసి బిఇడి కోర్సు అభ్యసించడం, అలా పూర్తి చేసిన బిఎడ్ అర్హతతో అధ్యాపక వృత్తిలోకి ప్రవేశించడం అందరికి తెలిసిందే. ఐతే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు 4 సంవత్సరాల బిఇడి కోర్సులో ప్రవేశం పొందడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 4సంవత్సరాల బిఇడి కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రస్తుతం 2026-27 విద్యాసంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఎనఐటీలు, ఆరఐఈలు మరియు ప్రభుత్వ కాలేజీలతో సహ మొత్తం 223 విద్యా సంస్థలలో దాదాపు 16950 సీట్లతో ఈ ప్రోగ్రామ్ అందుబాటులోకి వచ్చింది. దేశంలోని ప్రముఖ భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎనఇపి-2020)లో భాగంగా పాఠశాల విద్యాలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ, సరికొత్త విద్యా ప్రమాణాలతో రూపకల్పన చేసిన ఈ 4 సంవత్సరాల డ్యూయల్- మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటిఇపి)ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వెంటనే ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవాలనుకునే విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఈ కోర్సు ద్వారా అటు సబ్జెక్టు నాలెడ్జ్, ఇటు పెడగాగి (బోధనా పద్దతులు) రెండింటినీ కలిపి ఒకేసారి పూర్తి చేసే అవకాశం లభిస్తుంది. సాధారణంగా డిగ్రీ మరియు బిఎడ్ 8వ పేజీలో

vsp9:vsp9.qxd 27-05-2026 00:16 Page 1



## రాజాం గ్రామానికి వీఆర్వో నియామకం

### పత్రికా కథనాలకు స్పందించిన తహశీల్దార్ .. సుంకర రామకృష్ణకు బాధ్యతలు



**బుచ్చయ్య పేట మే 26 ప్రభాతవార్త :**

బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామానికి వీఆర్వోను నియమిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామంలో వీఆర్వో లేకపోవడంతో ప్రజలు రెవెన్యూ సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఇటీవల వివిధ పత్రికల్లో ప్రచురితమైంది. ఈ వార్తలకు స్పందించిన స్థానిక తహశీల్దార్ గారు రాజాం గ్రామానికి సుంకర రామకృష్ణను వీఆర్వోగా నియమిస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేశారు.గత మూడు రోజుల క్రితం ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు తహశీల్దార్ గారిని కలిసి రాజాం గ్రామానికి వెంటనే వీఆర్వోను నియమించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తహశీల్దార్ గారు సానుకూలంగా స్పందించి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.రాజాం గ్రామానికి వీఆర్వో నియామకం జరగడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు తహశీల్దార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇకపై గ్రామ ప్రజలకు రెవెన్యూ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గుడివాడలో గెడ్డవాగు ఆక్రమణ పై అధికారులు విచారణ



**(ఎస్ రాయవరం, మే 26, ప్రభాతవార్త ) :**

మండలంలోని గుడివాడ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 349 ఏ/బి లో గెడ్డ వాగు ఆక్రమణకు గురవుతుందని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగింది.

ఫిర్యాదులో భాగంగా మంగళవారం రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు కలిసి విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు అక్కడకు వచ్చిన గెడ్డవాగులోని గతంలోని పట్టాలు ఇవ్వడం జరిగిందని, అయితే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కావాలని అక్రమంగా చెరువులు తవ్వడం జరుగుతుందని, దీనివల్ల మిగతా రైతులు అందరం ఇబ్బందులు పడతారని తక్షణము ఆ చెరువులు తవ్వకాలను నిలిపివేయాలని అధికారులు కోరారు. గెడ్డవాగులో తవ్వకాలు గుర్తించామని,ఆక్రమణలు జరగకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ అమీనా భాను, మండల సర్వేయర్ నారాయణమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ



**( ఎస్ రాయవరం,మే 26, ప్రభాతవార్త ) :**

మండలంలోని పెదగుమ్ములూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు టిడిపి యువ నాయకులు, వెలగా శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ చేశారు. మంగళవారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశం కి వెళ్లి కూలీలకు మజ్జిగతో పాటు చల్లని తాగు నీరు, మామిడి పళ్ళుఅందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో కావడంతోకూలీలకు తమ స్నేహితుల సహకారంతో తాను సోంత నిధులతో ప్రతిరోజు ఈ కార్యక్రమం చేస్తున్నానన్నారు . కార్యక్రమంలో బొడ్డా దొరబాబు, జుమాల బుజ్జి, గట్టెం బాబ్జి ,బొడ్డా సత్యనారాయణ, గెడ్డమూరి బుల్లెబ్బాయి, నల్లల మధు ,బొడ్డ రాము తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క బీభత్సం.. ఏడుగురికి గాయాలు

**బుచ్చయ్యపేట మే 26 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేటలో మంగళవారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసి స్థానికులను భయ భ్రాంతులకు గురిచేసింది. వీధుల్లో ఎదురైన వారిపై దాడి చేస్తూ ఏడుగురిని కరిచి తీవ్రంగా గాయపరి చింది. బాధితుల్లో ఐదుగురు చిన్నారులు, ఒక వృద్ధు రాలు ఉన్నారు. గాయపడిన వారిలో సాలపు సుమ, వినోద్, పడాల హన్సిక, చంద్రిక, సీరా కుసుమతో పాటు దిబ్బిడి గ్రామానికి చెందిన సేనాపతి అఖిల్ ఉన్నారు. తీవ్ర గాయాలపాలైన బాధితులను వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కి తరలించి చికిత్స అందించారు.పిచ్చికుక్క దాడులతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో సంచరిస్తున్న వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ..

### వర్చువల్ మహానాడు జయప్రదం చేయండి : గోసల శ్రీకాంత్

**(నక్కపల్లి, ప్రభాతవార్త):**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మండలంలోని వేంపాడు క్లస్టర్ మహానాడు కార్యక్రమం జాతీయ రహదారి అనుకున్న భారతి కన్వెన్షన్, వేంపాడు టోల్ గేట్ వద్ద నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని క్లస్టర్ ఇంచార్జ్ గోసాల శ్రీకాంత్ తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు పర్యవేక్షణలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరుపుకున్నట్లు చెప్పారు. ఈ మహానాడు సభకుక్లస్టర్ పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్‌లు, టీడీపీ వార్డు సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు.ఈ మేరకు క్లస్టర్ పరిధిలోని 10 గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పసుపు చొక్కాలు ధరించి పాల్గొనాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ మహానాడు సభలపై కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ శ్రేణులతో చర్చించారు. వేంపాడు భారతి కన్వెన్షన్ తోపాటు నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పార్టీ నాయకులు కుర్రందాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ ,నల్లల నరేష్,మునిషా బేగం, పిక్కి గంగరాజు,తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.!



**(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త) :**

మండలంలోని ఉపమాక వైన్ షాపు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని నక్కపల్లి పోలీసులు మంగళవారం ఉదయం గుర్తించారు. గ్రామ విఆర్ఓ బి. గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నక్కపల్లి పోలీసులు ఉపమాక చెరువు ఎదురుగా ఉన్న ఎస్వీఆర్ వైన్ షాప్ పక్కన ( 45 )సంవత్సరాల వయస్సు కలిగిన ఉన్న ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని పరిశీలించారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం నక్కపల్లి యాభై పడకల ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరచడం జరిగిందని ఎవరైనా బంధువులు ఉంటే తక్షణమే 94407 96105 నెంబర్ కు సమాచారం అందజేయగలరని సీఐ మురళి తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి : సిపిఎం



**(నక్కపల్లి రూరల్, ప్రభాత వార్త):**

కేంద్ర ప్రభుత్వం గత వారంలో పెట్రోల్, డీజిల్,సీ ఎన్ జీ (గ్యాస్) ధరలు నాలుగు పర్యాయాలు పెంచడం పట్ల సిపిఎం నిరసన తెలియజేసింది. ఈ సందర్భంగా భారత దేశ చరిత్రలో ఎన్నడూ ఏ ప్రభుత్వం వరుసగా వారం రోజులలో నాలుగు పర్యాయాలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని అటువంటిది కేంద్ర బిజేపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారంలో నాలుగు పర్యాయాలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి కొత్త చరిత్ర సృష్టించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రాజేష్ తెలిపారు.నాలుగు పర్యాయాలు పెంచిన ధరలు కారణంగా పెట్రోల్ 117 రూపాయలు, డీజిల్ 103 రూపాయలు,సీ ఎన్ జీ గ్యాస్ 100 రూపాయలు అయ్యిందని ఇది అత్యంత ధరలు బారమని తెలిపారు.ఇప్పటికే మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలాడుతుంటే గోరు చుట్టు పై రోకలి పోటు లా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వలన ప్రజలు మరింత తీవ్రంగా ఇబ్బందులు పడతారని ఆవేదన చెందారు.ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని చెప్పి ప్రజలు కోలుకోలేని విధంగా భారాలు మోపడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న, ప్రజలు ఈతి ,భాధల పట్ల ఏ మాత్రం బాధ్యత ఉన్నా వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్,సీ ఎన్ జీ గ్యాస్ ధరలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో నాయకులు నజీర్,గిరి,నాగు, నాగేశ్వరరావు,బుజ్జి, శ్రీను, రాజు,లోవ రాజు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## 27, 28న హైబ్రిడ్ మహానాడుకు

### పసుపు చొక్కాతో రావాలి: కన్వీనర్ కొప్పిశెట్టి పిలుపు.!

**(నక్కపల్లి ,అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'హైబ్రిడ్ మహానాడు-2026' కార్యక్రమాలు ఈనెల 27, 28 తేదీల్లో పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరగనున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త పసుపు చుక్కలతో ఆయా క్లస్టర్ లో జరిగే మహానాడుకు హాజరుకావాలని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ శ్రేణులకు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరుగుతున్న మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పది ప్రాంతాల్లో క్లస్టర్ల వారీగా ఈ మహానాడు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రతి ఒక్కరూ తమ క్లస్టర్ పరిధిలో జరిగే కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన హృదయపూర్వకంగా ఆహ్వానించారు.హైబ్రిడ్ మహానాడు -- 2026 ఆహ్వానంమే 27 & 28 తేదీల్లో నిర్వహించబడనున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం అని వెంకటేష్ తెలిపారు.పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని పది ప్రాంతాల్లో క్లస్టర్ వారీగా మహానాడు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని చెప్పారు. ప్రతిష్టాత్మంగా జరిగే మహానాడు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ తమ క్లస్టర్ పరిధిలో జరిగే కార్యక్రమంలో తప్పక పాల్గొనవలసిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు రంగు షర్ట్ ధరించి రావాలి. ఐడి కార్డు తప్పనిసరిగా వెంట తీసుకుని ధరించాలి. సమయపాలన పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మనందరం కలిసికట్టుగా పాల్గొని ఈ మహానాడు కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేద్దాం..కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. నిర్ణీత సమయానికి హాజరై సమయపాలన పాటించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఆయా క్లస్టర్ ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలోపార్టీ శ్రేణులంతా సమష్టిగా, క్రమశిక్షణతో పాల్గొని హైబ్రిడ్ మహానాడును ఘన విజయవంతం చేయాలని కన్వీనర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం, దార్ల కృష్ణ , తదితరులు ఉన్నారు.

## ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ...



**(నక్కపల్లి, ప్రభాతవార్త )మే 26:**

: మండలంలోని చినదొడ్డిగల్లు జడ్పీ హైస్కూల్లో 2002-2003 విద్యాసంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తరువాత మంగళవారం రేబాక గూడుపమ్మతల్లి ఆలయం వద్ద కలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో వృత్తి, ఉద్యోగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా ఆ నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. తమకు వి విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను సందర్శించి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధులు పి.రమేశ్, డీ కోటి, ఆర్ శరత్, జీ ప్రసాద్, ఎన్.వరలక్ష్మి, వి.రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు : కమిషనర్



**ఎలమంచిలి, మే 26, ప్రభాతవార్త:**

స్థానిక పురపాలక సంఘ పరిధిలోని మంగళవారం కూరగాయల వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు వ్యాపారస్తులంతా సహకరించాలని ఆయన కోరారు. ?ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి కూరగాయల వ్యాపారి పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. వ్యాపారాల్లో ఎటువంటి ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని స్పష్టం చేశారు. ?నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ కవర్లు వాడే వ్యాపారస్తుల దుకాణాల నుండి.. వచ్చే శుక్రవారం నుండి మున్సిపల్ వాహనాల ద్వారా తడి చెత్తను సేకరించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ పారిశుధ్యం, ప్రజారోగ్యం దృష్ట్యా వ్యాపారులందరూ ఈ నిర్ణయానికి కట్టుబడి, ప్లాస్టిక్ రహిత యలమంచిలికి సహకరించాలని ఆయన ఈ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుని విజయవంతం చేయండి

### అరుకు పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్

**అనకాపల్లి , మే 26 (ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గ పరిశీలికలుగా నియమితులైన ఆయన మంగళవారం అరుకు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయములో నియోజకవర్గ ఇన్చార్జ్ దన్నదొర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 27 28 తేదీల్లో హైబ్రిడ్ పద్ధతిలో డిజిటల్ విధానశీ లో జరగబోతున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అరుకు పరిధిలో ఉన్న ఆరు మండలాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు తగిన సూచనలు చేశారు. పార్టీ నిర్ణయించిన కార్యక్రమాన్ని 27,28 తేదీల్లో కస్టర్లు పర్యవేక్షణలో జరుగుచున్న ఏర్పాట్లను మండల పార్టీ అధ్యక్షులను కస్టర్ ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు. కస్టర్ పరిధిలో ఉన్న బూత్ కన్వీనర్లను కమిటీ సభ్యులను విధిగా పసుపు చొక్కా ధరించి ఐడెంటి కార్డుతో సమావేశానికి ఉదయం 9 గంటలకే హాజరు కావలసిందిగా, మై టిడిపి యాప్ ద్వారా మీ హాజరు నమోద చేసుకోవాలని, ఆ విధంగా నమోదు చేసుకున్నట్లు అయితేనే మీరు మహానాడులో పాల్గొన్నట్లుగా రాష్ట్ర అధిష్టానం గుర్తిస్తుందని సభ్యులకు నాగ జగదీష్ తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి దన్నుదొర మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు పసుపు పండగ లో విధిగా పాల్గొవాలని, అరకు నియోజక వర్గంలో పార్టీ బలంగా ఉన్నదని అందరికీ తెలిసే విధంగా క్రియాశీలక సభ్యులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని దన్నదొర అన్నారు. కార్యక్రమంలో మంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు కీల్లో సన్యాసమ్మ ,పెదబయలు మండల పార్టీ అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య , హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, అరకు వేలి మండల పార్టీ అధ్యాక్షులు లోక్కోయి మహాదేవ్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు సోవేరి సుబ్బారావు , తదితరులు పాల్గొన్నారు.

## యువత సైబర్ నేరాలకు దూరంగా ఉండండి : సిఐ మురళి




**(నక్కపల్లి, ప్రభాతవార్త) :**

సమాజంలో ఉన్న యువత సైబర్ నేరాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడిచి సమాజ అభివృద్ధి లో భాగస్వాములై నడవాలని సీఐ మురళి పిలుపునిచ్చారు మంగళవారం మండలంలోని చీడిక, చీడిక కొత్తూరు గ్రామాల్లో సమాజంలో చోటు చేసుకుంటున్న పలు నేరాలు పట్ల దూరంగా ఉండేటట్లు అవగాహన కల్పించారు. ఆ విధంగా సమాజంలో నడవడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతమైన అభివృద్ధిలో బిడ్డల భవిష్యత్తును చూసుకుంటూ తల్లిదండ్రులు గర్వపడతారని ఆ విధంగా ప్రతి ఒక్కరు భవిష్యత్తు తరానికి కృషి చేయాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సిఐ జూరెడ్డి మురళి పిలుపునిచ్చారు.మండలం లోని కాగిత గ్రామంలో యాంటీ డ్రగ్స్ , మహిళల భద్రత, సైబర్ క్రైమ్ కార్యక్రమాలపై గ్రామస్తులు తల్లిదండ్రులు యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా కాగిత క్రికెట్ గ్రౌండ్ వద్ద యువతతో సమావేశమై ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, మాదకద్రవ్యాల వినియోగం ఇతర చెడు అలవాట్ల వల్ల వారి భవిష్యత్తు, ఆరోగ్యం , కుటుంబ జీవితంపై కలిగే దుష్ప్రభావాల గురించి కౌన్సెలింగ్ చేశారు. బాగా చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్నారు. ప్రస్తుతం సమాజం యువత పక్క దారి పట్టించే విధంగా అనేకమైన అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయని వాటికి దూరంగా ఉండాలని అందుకోసం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేక దృష్టితో పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని ఆయన అన్నారు.సైబర్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, ఓటిపి మోసాలు సోషల్ మీడియా నేరాల నివారణ.మహిళలను గౌరవించడం , మహిళల భద్రతను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరు బాధ్యతని అన్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలు పైన పూర్తి స్థాయిలో తెలియజేశారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్య , మంచి కార్యకలాపాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.డ్రగ్స్ వినియోగం, విక్రయం, ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలు.అనుమానాస్పద వ్యక్తులు, డ్రగ్స్ రవాణా సైబర్ మోసాల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఆన్‌లైన్ లావాదేవీలను సురక్షితంగా వినియోగించే విధానం,యువత బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఆయనతోపాటు మహిళ ఎస్సై సాహిబా అంజుమ్, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు.. స్పందించిన అధికారులు..!





**(నక్కపల్లి, ప్రభాతవార్త):**

మండలంలోని వివిధ గ్రామాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేసేందుకు ఇన్చార్జ్ ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తో పాటు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ల తో కలిసి పర్యటించారు. ఈ మేరకు మండలంలోని ఎన్ నరసాపురం గ్రామంలో మంచినీటి సమస్య పై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఆయన పైపులైన్లు లీకేజీలను సరిచేసి మంచినీటి ఆ గ్రామానికి ట్యాంకు ద్వారా వెళ్లేటట్లు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా జలధార- జల హారతి కార్యక్రమాన్ని పరిశీలించడంతోపాటు అప్పలరాజు చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలన చేశారు. చందనాడ గ్రామంలో స్వచ్ఛరథం కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన స్వచ్ఛ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంగా గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త కనిపించకుండా పాడైన ఎలక్ట్రికల్ వస్తువులు నిల్వ ఉంచకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సూచించారు. గ్రామానికి వస్తున్న స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## అగనంపూడి ఆసుపత్రికి ఏసీ అందజేత

**అగనంపూడి, ప్రభాత వార్త:**



అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్ రమేష్ 85వ టిడిపి అధ్యక్షులు దసెంద్ర దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి వెంటనే తన సొంత డబ్బులతో ఏసి హాస్పిటల్ కి బహుకరించారు. జిల్లా హాస్పిటల్ సమన్వయనాధికారి, డాక్టర్ నరేంద్ర కుమార్ సూపరెంట్ గోపికృష్ణ కలిపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగుల కోసం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ ప్రసాద్, హాస్పిటల్ డైరెక్టర్ రమేషు, విందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్ సైడ్ కూలి ఇరువురికి తీవ్ర గాయాలు



**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త):**

ఈదురు గాలులు బీభత్సానికి మండలంలోని డొంకాడ గ్రామంలో మంగళవారం సాయంత్రం సన్ సైడ్ కూలిన ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. డొంకాడ గ్రామానికి చెందిన పేరంటాలు, శ్రీను ఇంటి బయట ఉండగా ఒక్కసారిగా పెద్ద ఎత్తున గాలులతో కూడిన వర్షం పడడంతో హఠాత్తుగా సన్ సైడ్ కూలింది. ఆ కూలిన ప్రమాదంలో పేరంటాలు కాలుపై పడి రెండు వేళ్ళు పూర్తిగా కట్ అయిపోయి శ్రీనుకి కాళ్లకు తీవ్ర గాయం అయింది. తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.




## ప్రముఖ వ్యాపారవేత్త కెసివిఎస్ బాబు మృతి

అనకాపల్లి, మే 26, (ప్రభాతవార్త):



రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రముఖ బెల్లం, కిరాణా, పంచదార టోకు వ్యాపార దిగ్గజం కసివిఎస్ బాబు (కె.వి.వి సత్యనారాయణ మూర్తి) మంగళవారం స్వర్గస్తులైనారు. చాలా 19 వ ఏటనే వ్యాపారంలో అడుగుపెట్టి మెయిన్ రోడ్‌లో రాతి మేడగా ప్రసిద్ధి గాంచిన కడిమిశెట్టి చిన వీరన్న సన్స్ (కె సి వి ఎస్ ) అనే వ్యాపార సంస్థను ఒక స్థాయిలో నిలబెట్టి ,సుమారు 120 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థను 55 సంవత్సరాలు నిరంతరాయంగా నడిపారు. 1951 లో కడిమిశెట్టి చిదంబరం ,వీరభద్రమ్మ ద్వితీయ సంతానం వీరు. వీరికి ముగ్గురు తోబుట్టువులు. వీరికి శ్రీరామ్, గణేశ్ యిద్దరు అబ్బాయిలు. వీరభద్రమ్మ గీతిక ఒక అమ్మాయి ,ఆరుగురు మనుమలు మనుమరాండ్రలతో సుఖ జీవితం గడిపారు. వీరి భార్య రాధ భక్తి తత్వం గలవారు. వీరు వ్యాపార రంగంలో అత్యంత,కృషి,ప్రతిభ ,నిబద్ధత చూపి వ్యాపారంగ ప్రతిష్టను ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో ఎంతో కృషి చేసి అందరికీ మార్గ దర్శకులు అయ్యారు. తదుపరి వ్యాపార విస్తరణలో భాగంగా పంచదార టోకు వర్తకం ,కమిషన్ ఏజెన్సీ ప్రారంభించి ఉత్తరాది రాష్ట్రాలలో బెల్లం పంచదార సరఫరా చేసి రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించారు. వీరిని రోటరీ క్లబ్ అనకాపల్లి వారు పలు పర్యాయములు ఉత్తమ వ్యాపార వేత్త అవార్డ్‌తో సత్కరించారు. అన్నదమ్ములు పిల్లలకు స్టాఫ్ కు ఆదర్శ ప్రాయంగా నిలిచారు. వీరికి సేవా కార్యక్రమములు, భక్తి కార్యక్రమములు అంటే ఎంతో మక్కువ. గుప్త దానములు,ప్రముఖ ఆధ్యా త్మిక సంస్థలకు ఉదారంగా విరాళాలు అందించారు. తిరుపతి, అన్నవరం, భద్రాచలం,సింహాచలం ఎక్కువగా సందర్శించి విరాళాలు అందించారు. అనకాపల్లిలో నూకాంబిక దేవస్థానం, కన్యకాపరమేశ్వరి దేవస్థానం, దేముడు గుమ్మం వెంకటేశ్వర ఆలయం ఇతర ఆలయాలకు భూరి విరాళాలు అందచేసిన భక్తిపరులు. వీరు మరణం అనకాపల్లి వర్తక లోకానికి తీరని లోటు. వీరు అనకాపల్లి వర్తక సంఘం అభివృద్ధిలో చురుకైన ప్రముఖ పాత్ర వహించారు. వీరి భౌతిక కాయాన్ని ప్రముఖులు వ్యాపారులు దర్శించి ఘన నివాళులు అర్పించారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి : సీపీఎం

( అచ్చుతాపురం మే 26 ప్రభాతవార్త )



అచ్చుతాపురం పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అచ్చుతాపురం పెట్రోల్ బంక్ వద్ద సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెరిగిన ఇంధన ధరలకు నిరసనగా కార్యకర్తలు మోటార్ సైకిళ్లను చేతులతో నెట్టుకుంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం అచ్చుతాపురం మండల కన్వీనర్ రొంగలి రాము, నాయకుడు కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై భారం మోపుతోందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గినప్పుడు తగ్గించకుండా, పెరిగినప్పుడు మాత్రమే భారాలు వేయడం అన్యాయమన్నారు. ఇంధన ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు కూడా అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చేపల తాతయ్య, గుర్రం పైడిరాజు, బొడ్డు శ్రీను, సరగడం చిన్నబాబు, ఉగ్గిన వెంకట్రావు, పంచదార రామకృష్ణ, ఎం.రాజు, ఆర్.బాబురావు, చిరంజీవి నాగరాజు పాల్గొన్నారు.

## దుప్పుతూరులో పైడితల్లి అమ్మవారి జాతర

### అమ్మవారిని దర్శించిన ప్రగడ నాగేశ్వరరావు

( అచ్యుతాపురం మే 26 ప్రభాతవార్త )



అచ్యుతాపురం మండలం దుప్పుతూరు గ్రామం శ్రీ చిట్టి పైడితల్లి అమ్మవారి పండుగ వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామమంతా భక్తి పరవశంతో కళకళలాడగా, చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు అమ్మవారి జాతరలో పాల్గొని ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. ఈ సందర్భంగా రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. జాతర సందర్భంగా గ్రామ వీధులన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, డప్పుల మేళాలు, కోలాటాలు, సంప్రదాయ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహిళలు బోనాలు, పాలు, పండ్లతో మొక్కులు చెల్లించగా, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ప్రగడ నాగేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పండుగ గ్రామ ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించిందని పలువురు అభిప్రాయపడ్డారు. భక్తజన సందోహంతో దుప్పుతూరు గ్రామం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోగా, పైడితల్లి అమ్మవారి జాతరను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## ఎంవిఆర్ ట్రస్ట్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన పారిశ్రామిక, రాజకీయ ప్రముఖులు



అనకాపల్లి, మే 26, (ప్రభాతవార్త):

ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ ముఖ్య నాయకులు , ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వర రావు(ఎం వి ఆర్) ను పట్టణంలోని వారి ప్రధాన కార్యాలయంలో మంగళవారం పలువురు రాజకీయ, పారిశ్రామిక, మీడియా రంగానికి చెందిన ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పార్థసారథి , స్టీల్ ప్లాంట్ ఐ ఎన్ టి యు సి నాయకులు ధర్మాల వ్యాస శర్మ, ఏఐబీఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త వీసం నాగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చామర్తి శంకర్ ఎంవిఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా సత్కరించారు. అనకాపల్లి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం అత్యంత ఆత్మీయ పూర్వక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలపై పలు ఆసక్తికరమైన అంశాలు చర్చకు వచ్చాయి. ఎం వి ఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుతున్న సేవా కార్యక్రమాలను సమాజహితం కోసం ఎంవిఆర్ పడుతున్న తపనను విచ్చేసిన ప్రముఖులు అభినందించారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల కలయికతో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పలువురు ముఖ్య అనుచరులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మవరం అగ్రహారంలో ఉపాధి పనుల పరిశీలన

(ఎస్ రాయవరం, మే 27, ప్రభాత వార్త )



మండలం ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఉపాధి పనులను మంగళవారం ఎంపీడీవో మీనా కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నార్జిఎస్ పనులపై పలు విషయాలను ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు సంక్షేమ పథకాలు, ఉపాధి పనులు గురించి వివరించారు. అనంతరం గ్రామంలో వివేకా నంద కాలనీలో తాగునీటి సమస్యపై ఆరా తీశారు. కొంతమంది మోటార్ సాయంతో అనుమతులు లేకుండా నీరును వాడుతున్నారని, వీరు వెంటనే ఆ మోటారులను తొల గించాలని, లేనియెడల ఫైను, పోలీస్ కేసు పెట్టిస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛరథం, శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకర శ్రీనివాస రావు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో టీడీపీ జెండా ఆవిష్కరణ

( అచ్యుతాపురం, మే 26, ప్రభాతవార్త ):



అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతూ "నేను- నా జెండా-నా తెలుగుదేశం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పసుపు జెండాలతో కళకళలాడగా, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో సందడి చేశారు. మహానాడు వేడుకల స్ఫూర్తిని గ్రామ గ్రామానికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన ప్రగడ నాగేశ్వరరావు, ఎలమంచిలి నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తమ ఇంటి పై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి పార్టీపై ఉన్న అభిమానాన్ని చాటాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలు, అభివృద్ధి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తే తెలుగుదేశం పార్టీకి బలమని, మహానాడు విజయవంతం కావడానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. అచ్యుతాపురంలో పసుపు జెండాల రెపరెపలతో పార్టీ శ్రేణుల్లో మహానాడు సందడి స్పష్టంగా కనిపించింది.

## మార్కెట్ యార్డులో రైతుబజార్ ప్రారంభం

### ఎట్టకేలకు నెరవేరిన రైతుల చిరకాల స్వప్నం

### ఆర్గానిక్ పంటలకు ప్రాముఖ్యత కల్పించాలని కొణతాల ఆకాంక్ష

అనకాపల్లి,మే26,( ప్రభాత వార్త):



బెల్లం పట్టణంగా ప్రసిద్ధిగాంచిన అనకాపల్లిలో రైతు బజార్ ఏర్పాటు కావాలనే రైతుల చిరకాల స్వప్నం ఎట్టకేలకు ఫలించింది. స్తానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నందు రైతు శ్రేయస్సు దృశ్య చుట్టుపక్కల రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో భాగంగా రైతు బజార్ ఏర్పాటుకు మంగళవారంశ్రీకారం చుట్టారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, అనకాపల్లి, డాక్టర్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నందు నిర్మించిన రైతు బజారు ను ప్రారంభోత్సవం చేశారు. రైతుల దగ్గర నుంచి కూరగాయలు కొనుగోలు చేశారు. ముఖ్య అతిధులుగా ఏపియుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , జాయింట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నెంబర్ వన్ మార్కెట్ దురదృష్టవశాత గిట్టుబాటు ధర రాక చెరుకు వ్యవసాయం తగ్గిందని, అది పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, డేటా సెంటర్ వాడుకోని వ్యవసాయాన్ని ఉత్పత్తి పెంపొందించే విధంగా అడుగులు వేయాలని, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ స్కూల్ ఒకటి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, . ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చెరుకు వ్యవసాయం మోడల్ గా తీసుకొని పండించాలనుకుంటున్నామని అన్నారు. విశాఖలో పూర్ణ మార్కెట్ లా అనకాపల్లి మార్కెట్ అభివృద్ధి చెందాలని , జిల్లా అంతట నుంచి రైతులు ఇక్కడికి వచ్చి వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. రైతులను ప్రకృతి వ్యవసాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్ ప్రోత్సాహం అందిస్తున్నారని, ప్రకృతి వ్యవసాయం చేసే వాళ్ళకి కూడా ఇక్కడ ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుందామని అన్నారు. . రసాయన కూరగాయలు వాడటం వల్ల హార్మోన్ ప్రభావం వచ్చి పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరు కూడా పెరటు వ్యవసాయం చేసి కాయగూరల పండించుకోవాలని సూచన చేశారు. ఈ మార్కెట్ కి వచ్చే రైతులకి ప్రోత్సహించాలని ప్రజలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరక్టర్ సుందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చి కూర రాము గారు, వైస్ చైర్మన్ కర్రీ వెంకట సత్యనారాయణ , స్టేట్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రూప, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇతర అధికారులు, అత్యధికంగా రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు

( అచ్చుతాపురం, మే 26, ప్రభాతవార్త ) :



తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. అచ్చుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్న మహానాడు క్లస్టర్-8 కార్యక్రమ స్థలాన్ని ఆయన ఎమ్మెల్సీ, ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకుడు పేరాబత్తుల రాజశేఖర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహానాడు పార్టీకి దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మామిడి శివ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల అప్పారావు, కాంద్రేగుల శ్రీనివాసరావు, కాంద్రేగుల రమణ, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చేలకు విద్యుత్ వెలుగులు

### రైతులు, మహిళల సమస్యకు కర్రి సాయికృష్ణ పరిష్కారం

( అచ్యుతాపురం మే 26 ప్రభాతవార్త )



రాత్రి వేళల్లో చేలకు వెళ్లే రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన టిడిపి యువ నాయకుడు, ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ మరోసారి సేవా భావాన్ని చాటుకున్నారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలోని మునగపాక గ్రామ పరిధిలో ఉన్న కొత్త మహాలక్ష్మి మూల సంఘం చేలకు సొంత నిధులతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. ఇటీవల రైతు సంఘ సమావేశంలో మునగపాక పరిధిలోని 12 మూల సంఘాల చేలకు వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కర్రి సాయికృష్ణ, ఆ మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటికే పలుచోట్ల పనులు పూర్తి చేశారు. తాజాగా హాస్పిటల్ రోడ్డులోని కొత్త మహాలక్ష్మి మూల సంఘం పరిధిలో కూడా విద్యుత్ దీపాల ఏర్పాటు చేపట్టారు. ఉదయం ప్రారంభమైన పనులను కర్రి సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షించారు. సాయంత్రానికి అన్ని స్థంబాలపై విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తికాగా, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి వెలుగులను ప్రారంభించారు. చీకటి కారణంగా ఇప్పటివరకు చేలకు వెళ్లడం, తిరిగి రావడం కష్టంగా ఉండేదని రైతులు, మహిళలు తెలిపారు. ఇప్పుడు విద్యుత్ దీపాల ఏర్పాటు వల్ల భద్రతతో పాటు సౌకర్యం కలిగిందని ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి సొంత నిధులతో పరిష్కారాలు చూపిస్తున్న కర్రి సాయికృష్ణ సేవలను స్థానికులు అభినందించారు. రైతులు, మహిళల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తానని ఆయన తెలిపారు. కొత్త మహాలక్ష్మి మూల సంఘం కమిటీ సభ్యులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతపై ఎమ్మెల్యే ఆగ్రహం

### మోసయ్యపేట--గాజువాక బైపాస్‌లో పారిశుధ్య పరిస్థితుల పరిశీలన

( అచ్చుతాపురం మే 26 ప్రభాతవార్త ):



ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరోసారి చురుకైన పాలనను చాటుకున్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం మోసయ్యపేట--గాజువాక బైపాస్ రోడ్డులో ఉన్న చికెన్ దుకాణాల పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పారిశుద్ధ్య పరిస్థితులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. దుకాణాల వద్ద అపరిశుభ్ర వాతావరణం, సరిగా పనిచేయని డ్రైనేజీలు, మురుగు నీరు నిల్వ ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు ఉండటం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. డ్రైనేజీలను వెంటనే శుభ్రపరిచి మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ వెంటనే స్పందించే నాయకుడిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు స్థానికుల్లో విశ్వాసాన్ని పెంచుతోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, ప్రజారోగ్యానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మను దర్శించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



( అచ్యుతాపురం మే 26 ప్రభాతవార్త ):

యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అచ్యుతాపురం మండలం ఎస్సీ జెడ్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేతో అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మార్మోగింది. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, రైతులు--యువత సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సాదాసీదా స్వభావంతో భక్తులతో కలిసి పూజల్లో పాల్గొనడం గ్రామస్థులను ఆకట్టుకుంది. స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కూటమి నాయకులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో కిషోర్ వికాసం




గొలుగొండ , మే 26, ప్రభాతవార్త :

లింగంపేట పంచాయతీ గైరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కిశోర్ వికాస్ కార్యక్రమం నిర్వహించారు. యుక్తవయస్క బాలికల్లో ఆరోగ్య అవగాహన, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై ఐసిడి ఎస్ టిడిపివో శ్రీగౌరీ వివరించారు. బాలికలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సూపర్వైజర్ విజయలక్ష్మి. అంగన్‌వాడీ కార్యకర్తలు టి.జ్యోతి, ఎం.సత్యవతి, బీపీటీ కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం



(ఎస్. రాయవరం,మే 26, ప్రభాత వార్త )

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో పశు వైద్య కార్యాలయంలో గొర్రెల సహకార సంఘం ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల అధికారి డాక్టర్ ఆర్. కృపావతి తెలిపారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించిన ఆమె మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించిన, శ్రీ మురళి కృష్ణ యాదవ్ యువజన సంఘం ఎస్ రాయవరం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షుడుగా మురుకుర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా సర్వసిద్ధి కృష్ణ, కార్యదర్శిగా గొంప దేవుళ్ళు, డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురుకుర్తి గోవిందరావు, కోన రామ్మోహన్ రావు, పక్కుర్తి గంగభవాని సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

(ఎస్.రాయవరం, ప్రభాతవార్త )మే 26:



ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి యువ క్రీడాకారులకు వాలీబాల్, నెట్, ఫుట్‌బాల్, త్రోబాల్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బంగారు చిట్టి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంత యువత మంచి క్రీడాకా రులుగా ఎదిగి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. గనగళ్ళ శ్రీను, అర్జిల్లి రాజు, స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా విద్యార్థుల చేరికలు.!

### మండల విద్యాశాఖాధికారి కే.నరేష్



(నక్కపల్లి, ప్రభాతవార్త) మే 26:

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది గణనీయంగా విద్యార్థుల ప్రవేశాలు కల్పించడం శుభపరిణామం అని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. గత కొంతకాలంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కలిసి గ్రామాల్లో ప్రభుత్వ బడులలో విద్యార్థుల చేరికలపై ఎండలను సైతం లెక్కచేయక తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న సౌకర్యాలను తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా స్థానిక రెండు ప్రైవేట్ పాఠశాలలనుండి మంగళవారం ఒక్కరోజే 15 మంది విద్యార్థులను ప్రభుత్వబడులలో స్పాట్ అడ్మిషన్ లు కల్పించినట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు గత మూడు సంవత్సరాలుగా మండలంలో పదవతరగతిలో అనూహ్యమైన ఫలితాలు సాధించినట్లు వారికి తెలియజేశారు. మీ పిల్లల భవితకు మేము భరోసా కల్పిస్తామని, మంచి ఫలితాలను తీసుకువచ్చే బాధ్యత మాదేనని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో అదనపు ఎంఈఓ ఆర్.నాగన్నదొర, సి.ఆర్.పి.గంగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

27-5Pg8exHMNWJQE.qxd:27-5Pg8exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1



# కర్ణాటక నాయకత్వంలో నేడో, రేపో మార్పు?

## రాజ్యసభకు సిద్దరామయ్య, ముఖ్యమంత్రిగా డికెకు ఛాన్స్!



**న్యూఢిల్లీ, మే 26:** కర్ణాటకలోని కాంగ్రెస్ పరిస్థితి, రానున్న రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే చర్చించామని, హైకమాండ అధిష్ఠానం మంగళవారంనాడు జరిపిన ఉన్నత స్థాయి సమావేశంలో నాయకత్వ మార్పిడి అంటూ ఏదీ ప్రత్యేక చర్చ లేదని ఎఐసిసి నాయకుడు ఎంపి కెసివేణుగోపాల్ స్పష్టం చేసినప్పటికీ కర్ణాటకలో నాయకత్వ మార్పిడి జరుగుతోందన్న ప్రచారం తగ్గలేదు. రాహుల్‌సమక్షంలో జరిగిన సుదీర్ఘ చర్చల్లో డిప్యూటి సిఎం శివకుమార్ సిద్ద రామయ్యను రాజ్యసభకు పంపించాలన్న ప్రతిపాదన తీసుకురావడంతో రాహుల్‌సైతం సుముఖత వ్యక్తంచేసినట్లు సమాచారం. మీరు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని సిద్ధరామయ్యకు సైతం సూచించడంతో సిద్ధరామయ్య సీఎం పదవినుంచి వైదొలిగి రాజ్యసభకు వెళతారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఢిల్లీస్తాయిలో జరిగిన చర్చల్లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, నాయకులు కెసి వేణుగోపాల్, రణదీప్‌సూర్జే వాలాలు ఇరువురితో సుదీర్ఘ చర్చలుజరిపారు. తొలుత కెసి వేణుగోపాల్ ఎలాంటి చర్చలు సీఎం మార్పు ప్రస్తావన లేదని స్పష్టంచేయడంతో కర్ణాటక డిప్యూటిసిఎం డికె వర్గీయులకు నిరాశకలిగింది. రాజధానిలోజ రిగిన భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలాలుఈ సమావేశంలో పాల్గొన్నారు. భేటీ తర్వాత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, కర్ణాటకలో అధికార మార్పిడికి సంబంధించిన అంశంపై సమావేశంలో ఎలాంటి చర్చా జరగలేదన్నారు. త్వరలో జరుగనున్న కర్ణాటక రాజ్యసభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే సమావేశంలో చర్చ జరిగినట్టు చెప్పారు. కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. ఈ సమావేశంలో కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశాలే చర్చించాం. కర్ణాటక నుంచి రాజ్యసభ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలను చర్చించామని చెప్పారు. చర్చలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక ఇన్‌చార్జి, తాను పాల్గొన్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రాజ్యసభ సీట్ల ఎన్నికలను ప్రకటించారని, దానిపైనే ఈరోజు చర్చించామని, తక్కినవన్నీ ఊహాగానాలేనని వివరించారు. కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు. ఐదేళ్లూ తాను అధికారంలో ఉంటానని, అయితే పార్టీ నిర్ణయానికి తాను, శివకుమార్ కట్టుబడి ఉంటామని పలుమార్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని పార్టీ అగ్రనాయకత్వం పిలవడంతో నాయకత్వ మార్పిడి అంశం మరోసారి ప్రచారంలోకి వచ్చింది. రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలకు, తొమ్మిది శాసనమండలి స్థానాలకు ఎన్నికలు జరగ నున్నాయి. రాజ్యసభ నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ కావడం వల్ల అభ్యర్థుల ఎంపికపై కూడా ఢిల్లీలో కసరత్తు చేయనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం సగం పదవీకాలం పూర్తి చేసుకున్న తరుణంలో డీకే శివకుమార్ అనుచరులు సీఎం పదవి కోసం ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన భేటీలో కేవలం ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపైనే చర్చలుజరిగినట్లుస్పష్టత రావడంతో కర్ణాటకలో నాయకత్వ మార్పు అంటూ ఏదీలేదని తేల్చేసారు. అయితే రాత్రిపొద్దుపోయాక సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయని, సిద్ధరామయ్య సిఎం పదవినుంచి గురువారం వైదొలుగుతారన్న ప్రచారం వ్యాప్తిలోకి వచ్చింది. గడచిన ఏడాది కాలంగా అటు డికె వర్గం, ఇటు సిద్దువర్గం నాయకత్వంపై ఎవరిస్థాయిలో వారు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. సిద్ధరామయ్యను లేదా డికెను ఢిల్లీకి రమ్మనపుడల్లా నాయకత్వ మార్పుపై చర్చించేందుకు రమ్మన్నట్లుగా రాష్ట్ర కేడర్‌లో ఊహాగానాలు చెలరేగాయి. దీనితో నాయకత్వ మార్పు అనివార్యమని తేల్చారు. ఢిల్లీ వేదికగా జరిగిన విస్తృత చర్చల్లో ఎట్టకేలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాకు అంగీకరించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# అన్నాడిఎంకెలో ముదురుతున్న ముసలం

## మరో ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా



**చెన్నై, మే 26:** తమిళనాడులో అన్నాడీఎంకేలో అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. పార్టీలో నెలకొన్నఅంతర్గత విభేదాలతో ఎమ్మెల్యేల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా మంగళవారం నాడు మాజీ మంత్రి, అంబసముద్రం ఎమ్మెల్యే ఈసక్కి సుబ్బయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీ నుంచి తప్పుకున్న నాలుగో ఎమ్మెల్యే కావడం గమనార్హం. సుబ్బయ్య త్వరలోనే అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిసి సుబ్బయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. తొలుత ఆయన టైప్ చేసిన లేఖను ఇవ్వగా స్పీకర్ నిరాకరించారు. స్వదస్తూరితో రాసిన లేఖను ఇవ్వాలని సూచించారు. దీంతో సుబ్బయ్య వెంటనే చేతితో రాసి రాజీనామా లేఖను అందించగా, దానిని స్పీకర్ ఆమోదించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐఏడీఎంకేలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి, సీనియర్ నేత సీవీ షణ్ముగం వర్గాలుగా నేతలు విడిపోయారు. అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్ష సమయంలో షణ్ముగం వర్గం టీవీకే ప్రభుత్వానికి మద్దతు పలకగా, ఈపీఎస్ వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ఘటనతో పార్టీలో సంక్షోభం మొదలైంది. సుబ్బయ్య రాజీనామాకు ఒకరోజు ముందే ముగ్గురు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. ధరపురం ఎమ్మెల్యే సత్యభామ, పెరుందురై ఎమ్మెల్యే జయకుమార్, మధురాంతకం ఎమ్మెల్యే మరగతం కుమారవేల్ తమ పదవులకు రాజీనామా చేసి, టీవీకే సీనియర్ నేత ఆధవ్ అర్జున సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈసక్కి సుబ్బయ్యకు రాజకీయంగా మంచి పట్టుంది. ఆయన 2011, 2021 ఎన్నికల్లోనూ గెలిచారు. గతంలో జయలలిత కేబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారు. ఇంతటి సీనియర్ నేత పార్టీని వీడటంతో, మరికొందరు ఎమ్మెల్యేలు కూడా ఇదే బాట పట్టవచ్చనే ఊహాగానాలు తమిళ రాజకీయాల్లో జోరందుకున్నాయి.

# ఐదు దేశాల్లో భారత్ డ్రైవింగ్‌లైసెన్స్ చెల్లుబాటు!

**న్యూఢిల్లీ, మే 26:** భారత ప్రభుత్వం జారీచేసే డ్రైవింగ్ లైసెన్స్‌తోనే ఐదు దేశాల్లో నిరభ్యంతరంగా వాహనాలు నడుపుకోవచ్చు. మనకు పొరుగున ఉన్న అందమైన దేశం భూటాన్. భారతీయ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే చాలు ఇక్కడి ఘాట్ రోడ్లపై హ్యాపీగా ప్రయాణించొచ్చు. సొంత వాహనంతో ఇక్కడ దాదాపు ఒక సంవత్సరం పాటు డ్రైవ్ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే వాహన పత్రాలు, రిజిస్ట్రేషన్‌ను అక్కడి చెక్ పోస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం దాదాపు రూ. 4,490 చెల్లించాలి. వ స్విట్జర్లాండ్‌లో కూడా మన భారతీయ డ్రైవింగ్ లైసెన్స్‌కు గుర్తింపు ఉంది. లైసెన్స్ ఇంగ్లీషులో ఉంటే చాలు దాన్ని చూపించి అక్కడ కారును అద్దెకు తీసుకోవచ్చు. ఒక సంవత్సరం పాటు వాహనాలను నడిపేందుకు అనుమతి ఇస్తారు. కెనడాలోకూడా సుదీర్ఘమైన హైవేలపై రోడ్ ట్రిప్స్ చేయడానికి భారతీయ లైసెన్స్ సరిపోతుంది. కాలపరిమితి మీరు ఉండే ప్రావిన్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఒంటారియో ప్రావిన్స్‌లో ఉంటే మూడు నెలల కంటే తక్కువ కాలానికి ఎలాంటి అదనపు పత్రాలు లేకుండా భారతీయ లైసెన్స్‌తోనే డ్రైవ్ చేయొచ్చు. అంతకంటే ఎక్కువ కాలం ఉండాలనుకుంటే మాత్రం ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ అవసరం. ఆస్ట్రేలియాలోకూడా ఇంగ్లీషులో ఉన్న చెల్లుబాటు అయ్యే భారతీయ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే చాలు. న్యూ సౌత్ వేల్స్, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా, కాపిటల్ టెరిటరీ వంటి ప్రాంతాల్లో భారతీయ లైసెన్స్‌తో డ్రైవింగ్ చేయడానికి అనుమతి ఇస్తారు.

# నేడు ఢిల్లీకి తమిళ సీఎం విజయ్



**ప్రధానిమోడీతోపాటు పలువురు కేంద్ర మంత్రులతోనూ భేటీ**

**కర్ణాటక నిర్మించే మేకధాతు ప్రాజెక్టుపై అభ్యంతరాలు**

**చెన్నై, మే 26:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఢిల్లీకి వెళ్తున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీతో భేటీ తర్వాత వివిధ కేంద్రమంత్రులను కూడా కలవాలని విజయ్ నిర్ణయించారు. ఇక మోడీతో సమావేశంలో పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా కర్ణాటకతో ఉన్న మేకధాతు డ్యాం వివాదాన్ని తీసుకెళ్లే అవకాశం ఉంది. ఈ వివాదంపై ఇప్పటికే ప్రధానికి సీఎం విజయ్ లేఖ రాశారు. కావేరి నదిపై మేకధాతు డ్యాం నిర్మించాలని కర్ణాటక ప్రతిపాదనలు చేసింది. ప్రస్తుతం తమిళనాడు కర్ణాటక మధ్య మేకధాతు డ్యాం. వివాదం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లే ఛాన్సుంది. అలాగే శ్రీలంక జలాల సమీపంలో తమిళనాడు మత్స్యకారులపై జరుగుతున్న దాడులు, నిర్బంధాలు, కీలక అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర సహాయాన్ని విజయ్ కోరనున్నట్లు సమాచారం. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను కలిసి భారత్‌శ్రీలంకల మధ్య దీర్ఘకాలంగా దౌత్య, రాజకీయ సమస్యగా ఉన్న మత్స్యకారుల సమస్యను ప్రస్తావించే అవకాశం ఉంది. ముఖ్యంగా రామనాథపురం, నాగపట్టణం వంటి తీరప్రాంత జిల్లాల మత్స్యకారులు తరచుగా పాల్క్ జలసంధి సమీపంలోని జలాల్లోకి వెళ్తుం టారు. అక్కడ సముద్ర సరిహద్దుల వివాదాల కారణంగా గత కొన్నేళ్లుగా శ్రీలంక అధికారులు మత్స్యకారులను అరెస్టు చేయడం, నిర్బంధించడం, పడవలను స్వాధీనం చేసుకోవడం వంటివి చేస్తున్నారు. ఈ సమస్య తమిళనాడులో పదేపదే నిరసనలకు దారితీసింది. నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను విడుదల చేయించాలని, శాశ్వత దౌత్య పరిష్కారం కనుగొనాలని వరుస రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని కోరాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఉద్రిక్తతలను తగ్గించే లక్ష్యంతో భారత్‌శ్రీలంక చర్చలు జరిపినప్పటికీ, ఎప్పటికప్పుడు సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఇదే అంశాన్ని ప్రధానంగా విజయ్ ప్రధానిమోడీవద్ద లేవనెత్తనున్నారు.

అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లను కూడా కలిసే అవకాశాలు ఉన్నాయి.

ఈ సందర్భంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం నుంచి అధిక సహాయం కోరుతూ విజయ్ ప్రతిపాదనలు సమర్పించే అవకాశం ఉంది.

# వెంటనే మీదేశానికి వెళ్లిపోండి.. వేగంగా పారిపోవాల్సిందే!

## బెంగాల్ సిఎం సువేందు అధికారి బంగ్లా అక్రమ నివాసితులకు హెచ్చరికలు

**కోల్‌కత్తా, మే 26:** బంగ్లాదేశీ అక్రమ వలసదారులపై చర్యలు ముమ్మరం చేస్తూ పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి వార్నింగ్ ఇచ్చారు. బంగ్లాదేశీ చొరబాటుదారుల్ని హెచ్చరిస్తూ వేగంగా పారిపోండి. వారిని జైలులో ఉంచి పోషించడం మాకు ఇష్టం లేదు. వారిని జైలులో ఉంచి, తిండి పెట్టి మన డబ్బుల్ని ఎందుకు వృధా చేయాలని అన్నారు. బెంగాల్ వ్యాప్తంగా అక్రమ వలసదారుల్ని పారద్రోలే ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే చాలా మంది బంగ్లాదేశీయులు సొంత దేశం వెళ్లడానికి సరిహద్దుల వద్దకు చేరుకుంటున్నారు. మరోవైపు, ప్రభుత్వం చొరబాటుదారుల్ని గుర్తించి, నిర్బంధించడానికి ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. వీరి గుర్తింపు నిర్ధారించిన తర్వాత వీరిని బంగ్లాదేశ్ పంపనున్నారు. అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయుల్ని, రోహింగ్యాలను గుర్తించాలని ప్రభుత్వం అధికారుల్ని ఆదేశించింది. ఈ విషయంపై బెంగాల్‌లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం సువేందు అధికారి లిఖితపూర్వక ఆదేశాలు, మార్గదర్శకాలు జారీ చేశారు. నిర్బంధ కేంద్రాల కోసం అనువైన ప్రదేశాలను గుర్తించి, వీలైనంత త్వరగా చర్యలు ప్రారంభించాలని జిల్లా యంత్రాంగాలను ప్రభుత్వం ఆదేశించింది. సీఎం నుంచి వస్తున్న హెచ్చరికలతో ఉత్తర 24 పరగణాలు, మాల్దా జిల్లాల్లోని సరిహద్దు వద్దకు బంగ్లాదేశీయులు చేరుకుంటున్నారు. చొరబాటుదారుల్ని అడ్డుకోవడం బీజేపీ ఎన్నికల హామీల్లో ప్రధానంగా ఉంది. ఇప్పుడు సువేందు సర్కార్ చర్యలకు ఉపక్రమించింది. ఎన్నికలప్పుడు హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని బంగ్లాదేశీ అక్రమ వలసదారుల పై సువేందు అధికారి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అక్రమంగా భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు బెంగాల్ సీఎం చెప్పారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని, వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు అన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు.

# నాప్‌కిన్‌లు, టాయిలెట్లు లేవని చదువు మానేయొద్దు

**- బాలికలకు సుప్రీంకోర్టు సూచన**

**- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు**

**న్యూఢిల్లీ, మే 26:** పాఠశాలల్లో, కళాశాలల్లో శానిటరీ నాప్‌కిన్‌లు, ప్రత్యేక టాయిలెట్లు లేవనే కారణంతో బాలికలను చదువు మానేలా బలవంతం చేయకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. జనవరి 30న ఇచ్చిన తన ఉత్తర్వును పూర్తిగా అమలు చేయాలని కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతిని పర్యవేక్షిస్తామని కూడా భారత సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతి త్రైమాసికానికి ఒక పురోగతి నివేదికను సమర్పించాలని కేంద్రాన్ని కోరింది. ఇది దేశంలోని మహిళలు, బాలికల ప్రయోజనాలకు సంబంధించినది. ఈ తీర్పును సక్రమంగా వినియోగించుకుని, దాని ప్రయోజనాలు గరిష్ట సంఖ్యలో బాలికా విద్యార్థులకు చేరేలా చూడాలని జస్టిస్ జె.బి. పర్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ అర్చన పాఠక్ దేవ్‌కు సూచించింది. దీనికి ప్రతిస్పందనగా, జనవరి 30 నాటి తీర్పు తర్వాత అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయబడ్డాయని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. అన్ని రాష్ట్రాల నుండి క్రమం తప్పకుండా డేటా సేకరిస్తున్నారా అని ధర్మాసనం ప్రశ్నించింది. గత రెండు నుంచి రెండున్నర నెలల నుండి డేటాను సేకరించినట్లు కేంద్రం తెలిపింది.

# సంక్షిప్తంగా..

## విదేశీయులు కీవ్‌ను వీడి వెళ్లండి: రష్యా హెచ్చరికలు

**బీజింగ్, మే 26:** రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇటీవల ఉక్రయిన్‌పై శక్తిమంతమైన హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి 'ఒరెష్నిక్' సహా పలు క్షిపణలు, వందల డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా.. రాజధాని నగరం కీవ్‌పై ముమ్ముందు భారీ దాడులు ఉంటాయని సంకేతాలు ఇచ్చింది. అధ్యక్షుడు జెలెన్‌స్కీ విధాన నిర్ణయాల్లో కీలకమైన భవనాలు, రక్షణరంగ పరిశ్రమలు, కమాండ్ సెంటర్లు, డ్రోన్ తయారీ కేంద్రాలు లక్ష్యంగా దాడులు ఉధృతం చేస్తామని హెచ్చరించింది.

వెంటనే విదేశీ దౌత్యవేత్తలు, పౌరులు నగరాన్ని వీడాలని రష్యా తన హెచ్చరికల్లో పేర్కొంది.

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు.

## వైట్‌హౌస్‌లో ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఒంటరి?

**వాషింగ్టన్, మే 26:** వైట్‌హౌస్‌లో మారుతున్న పరిస్థితుల కారణంగా కీలక విదేశాంగ విధాన నిర్ణయాలకు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ దూరంగా ఉంటున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో 2028లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే ప్రణాళికలను కూడా వాన్స్ వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది ఇటీవల ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాను భవిష్యత్తు అధ్యక్ష అభ్యర్థిని కాదని, ప్రస్తుత ఉపాధ్యక్షుడినని వ్యాఖ్యానించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. అయితే 2028 అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం కొంతకాలంగా వాన్స్‌కు మార్కో రూబియోతో తెర వెనుక రహస్య పోటీ జరుగుతోందని మీడియా వర్గాలు వెల్లడించాయి.

## గోవధ నిషేధంపై సుప్రీంలో పిటిషన్

**న్యూఢిల్లీ, మే 26:** బక్రీద్ పండుగకు ముందు గోవధ నిరోధక చట్టాల అమలు కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. ఈ విషయాన్ని అత్యవసరమైనదిగా పరిగణించడానికి భారత ప్రధాన న్యాయమూర్తి నిరాకరించారు. న్యాయవాది బరున్ కుమార్ సిన్హా ఈ విషయాన్ని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించారు. గోవధ నిరోధక చట్టాలను అమలు చేయాలని ఈ పిటిషన్‌లో కోరారని, మే 28న బక్రీద్ పండుగ రావడమే దీనికి అత్యవసరమని ఆయన అన్నారు. "తాము విచారణ కోరుతున్నాము, తద్వారా మీ గౌరవనీయ న్యాయమూర్తులు ఒప్పించబడితే, ఒక మధ్యంతర ఉత్తర్వు జారీ చేయవచ్చు," అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను చివరి నిమిషంలో దాఖలు చేశారని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

## సెప్టిక్‌ట్యాంక్ విషవాయువులు పీల్చి ఆరుగురు మృతి

కలహండి, మే 26: నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంకులో దిగిన ఆరుగురు వ్యక్తులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఒడిశా రాష్ట్రం కలహండి జిల్లా లో మంగళవారం ఉదయం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. కలహండి జిల్లా మదన్‌పూర్‌రాంపూర్ బ్లాక్ పరిధిలోని గౌడ కర్లాంకుంట గ్రామంలోగల ఓ ఇంట్లో కొత్తగా సెప్టిక్ ట్యాంకును నిర్మిస్తున్నారు. ఇప్పటికే సెంట్రింగ్ కొట్టి స్లాబ్ వేయగా మంగళవారం ఉదయం సెంట్రింగ్ సామాగ్రిని బయటకు తెచ్చేందుకు ఓ సెంట్రింగ్ మేస్త్రీ లోపలికి వెళ్లాడు. అతడు లోపలున్న విషవాయువులు పీల్చుకుని ఊపిరాడక స్పృహ తప్పిపడిపోయాడు. అతడిని కాపాడేందుకు మరో ఇద్దరు మేస్త్రీలు, ఇద్దరు కూలీలులోపలికి వెళ్లారు.

వారి వెంటనే ఆ ఇంటి యజమాని నిమైపాల్, అతడి కుమారుడు ఆకాశ్ పాల్ కూడా సెప్టిక్ ట్యాంకులోకి దిగారు.

అందరూ స్పృహ తప్పి అందులోనే పడిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.

## 16వ సారి పెరోల్ పొందిన డేరాసచ్చాసౌదా బాబా..



**రోహతక్, మే 26:** వివాదాస్పద డేరా సచ్చా సౌదా అధినేత, అత్యాచార కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు హరియాణా ప్రభుత్వం 30 రోజుల పెరోల్ మంజూరు చేసింది. దీంతో ఆయన రోహ్‌తక్‌లోని సునారియా జైలు బ్యారక్ నుంచి ఈ ఉదయం 6:30 గంటల ప్రాంతంలో భారీ పోలీసు భద్రత మధ్య విడుదలయ్యారు.

జైలు నిబంధనల ప్రకారం ఒక క్యాలెండర్ ఏడాదిలో ఖైదీకి 70 రోజుల పెరోల్, 21 రోజుల ఫర్లోఫ్ పొందే హక్కు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటికే జనవరిలో 40 రోజుల పెరోల్ పొందిన రామ్ రహీమ్, తాజా నిర్ణయంతో తన వార్షిక పెరోల్ కోటాను పూర్తిగా వినియోగించుకున్నట్లయింది. ఆయన జూన్ 24న తిరిగి జైలుకు చేరుకోవాల్సి ఉంటుంది.

# ప్రధానిమోడీతో కేరళం సిఎం సతీశన్ భేటీ



**న్యూఢిల్లీ,మే 26:** కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ మంగళవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్ ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. జయతిలక్ కూడా పాల్గొన్నారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌ను ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ భేటీ జరగడం రాజకీయంగా ఆసక్తి రేపింది. మౌలికసదుపాయాల కల్పన, ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, భేటీ అనంతరం బయటకు వచ్చిన సతీశన్ చర్చల వివరాలను వెల్లడించలేదు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో కూడా సమావేశం కానున్నారు.

# అబ్రహాం ఒప్పందంలో చేరే ప్రశ్నేలేదు.. పాకిస్థాన్ విధానాలకే ఇజ్రాయెల్ విరుద్ధం!

**ఇస్లామాబాద్, మే 26:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన అబ్రహం ఒప్పందం ప్రతిపాదనను పాకిస్థాన్ తిరస్కరించింది. ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణీకరించుకోవాలంటూ ట్రంప్ చేసిన విజ్ఞప్తిని తాము ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఇరాన్‌తో కుదుర్చుకోబోయే శాంతి ఒప్పందంలో భాగంగా సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ, ఈజిప్ట్, జోర్డాన్‌తో పాటు పాకిస్థాన్ కూడా అబ్రహం ఒప్పందంపై సంతకం చేయడం తప్పనిసరి అని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా పేర్కొనడంతో ఈ వివాదం షురూ అయింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఘాటుగా స్పందించారు. మా దేశ ప్రాథమిక సిద్ధాంతాలు, ఆదర్శాలకు విరుద్ధంగా ఉండే ఎలాంటి ఒప్పందాల్లోనూ పాక్ భాగస్వామి కాబోదు. ఒక్క రోజు కూడా మాట మీద నిలబడని, నమ్మకద్రోహానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఇజ్రాయెల్‌తో మేం కలిసి కూర్చోవడం అసాధ్యం అని ఆయన తేల్చి చెప్పారు. తమ దేశ అధికారిక విధానం ప్రకారం ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా గుర్తించే ప్రసక్తే లేదని తెలిపారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లోఇ రాన్‌తో అమెరికా జరుపుతున్న చర్చలు ఒక కొలిక్కి వస్తున్నాయని, ఈ చారిత్రాత్మక ఒప్పందంలో భాగం కావాలంటే ముస్లిం దేశాలన్నీ ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు పెట్టుకోవాల్సిందేనని షరతు పెట్టారు. దీనిపై పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు మండిపడుతున్నాయి. ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చలకు, అబ్రహం ఒప్పందానికి ఎలాంటి సంబంధం లేదని, ఎవరో ఒత్తిడి తెచ్చారని లొంగిపోయే పరిస్థితిలో పాక్ లేదని ఆ వర్గాలు స్పష్టం చేశాయి. సౌదీ అరేబియా కూడా ట్రంప్ ప్రతిపాదనను తోసిపుచ్చింది. స్వతంత్ర పాలస్తీనా దేశ ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన, శాశ్వతమైన మార్గం సుగమం అయ్యే వరకు ఇజ్రాయెల్‌తో చేతులు కలిపేది లేదని సౌదీ పేర్కొంది. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక దాడుల పట్ల ముస్లిం దేశాల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న తరుణంలో ఈ అబ్రహం ఒప్పందాన్ని విస్తరించాలనే ట్రంప్ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న శత్రుత్వాన్ని ముగించి దౌత్య, ఆర్థిక, రక్షణ సంబంధాలను మెరుగుపరిచేందుకు 2020లో ట్రంప్ ఆధ్వర్యంలో ఈ అబ్రహం ఎకార్డ్స్ ప్రారంభం అయింది.

### పాక్‌లో ఆసిమ్‌మునీర్‌దే పాలనపై పట్టు!

# ట్రంప్ 'ట్రూత్' మీడియా పోస్టుతో స్పష్టత

**ఇస్లామాబాద్, మే 26:** పాకిస్థాన్ పీఠంపై అసలైన పట్టు ఎవరిదన్న దశాబ్దాల నాటి ప్రశ్నకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా పోస్ట్‌తో అనుకోకుండానే సమాధానమిచ్చారు. ఇరాన్ యుద్ధం ముగిసిన తర్వాత ముస్లిం మెజారిటీ దేశాలన్నీ అబ్రహం అకార్డ్స్ అంటే ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాల ఒప్పందం లో చేరాలని కోరుతూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఒక సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఈ క్రమంలో తాను మాట్లాడిన ప్రపంచ దేశాల అధినేతల పేర్లను ఆయన ప్రస్తావించారు. అయితే, మిగతా దేశాల అధికారిక దేశాధినేతల పేర్లను పేర్కొన్న ట్రంప్ పాకిస్థాన్ విషయానికి వచ్చేసరికి మాత్రం ఆ దేశ ఎన్నికైన ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ పేరును పూర్తిగా పక్కనబెట్టి, ఆర్మీ చీఫ్ సయ్యద్ అసిమ్ మునీర్ పేరును చేర్చడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్, టర్కీ అధ్యక్షుడు ఎర్దోగాన్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్ సిసిల పేర్లను వారి అధికారిక హోదాలతో సహా ప్రస్తావించిన ట్రంప్ పాక్ ప్రధానిని మాత్రం విస్మరించారు. ఇది దౌత్యపరమైన పొరపాటు కంటే కూడా పాకిస్తాన్‌లో ఎన్నికైన ప్రభుత్వం కంటే సైనిక స్థాపనకే విదేశాంగ, జాతీయ భద్రతా అంశాల్లో అత్యధిక పట్టు ఉందనే వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. ఇటీవల కాలంలో ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ సంక్షోభాలు, అమెరికాతో సంబంధాల విషయంలో ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ పాత్రే కీలకంగా మారింది. ఇటీవలే పాకిస్థాన్ సహా పలు అరబ్ దేశాల నేతలతో ట్రంప్ జరిపిన ఉన్నత స్థాయి కాన్ఫరెన్స్ కాల్‌లో ఇజ్రాయెల్‌ను గుర్తించాలనే ప్రతిపాదన రాగా పాక్ వైపు నుంచి పూర్తి నిశ్శబ్దం వ్యక్తమైనట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ ఆక్సియోస్ నివేదించింది. పాలస్తీనా స్వతంత్ర దేశం కాకుండా ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెట్టుకుంటే పాకిస్థాన్ తీవ్రమైన అంతర్గత రాజకీయ సంక్షోభం, ప్రజాగ్రహం వ్యక్తమయ్యే ప్రమాదం ఉంది. అటు ట్రంప్ ప్రతిపాదనను తీవ్రంగా తిరస్కరించి అమెరికాతో ఆర్థిక, దౌత్యసంబంధాలను చెడగొట్టుకోలేదు, ఇజ్రాయెల్‌ను గుర్తించి దేశంలో అలజడిని సృష్టించుకోలేక ఇరకాటంలో పడింది.

27-5Pg7exHMNWJQE.qxd:27-5Pg7exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





# సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అనుసరించి బిసి రిజర్వేషన్ల ఖచ్చిత సర్వే కీలకం

**- బిసి కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా**

**ఒంగోలు కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు ఖచ్చితమైన డేటా సేకరణ అత్యంత కీలకమని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లపై అధ్యయనం, వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల అధికారులతో సమావేశమై బిసి జనాభా, రిజర్వేషన్ నిష్పత్తులు, గత ఎన్నికల్లో బిసిలకు కేటాయించిన సీట్లు, ప్రాతినిధ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. ప్రతి యూనిట్‌కు సంబంధించిన బిసి జనాభా శాతం, రిజర్వేషన్ పరిమితులపై కమిషన్ సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉంటుందని పేర్కొంటూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తవడమే కాకుండా అందులోని సమాచారం విశ్వసనీయంగా ఉండాలని, అప్పుడే కమిషన్ ఆ డేటాను సమర్థవంతంగా వినియోగించగలదన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన పరిధిలో బిసి కులాలకు సంబంధించిన డేటా మ్యాపింగ్‌లో ఎలాంటి తారతమ్యాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల ద్వారా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియలను సంబంధిత శాఖలు పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమయానికి నిర్వహించడం రాష్ట్రానికి అత్యంత ముఖ్యమని, 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ల విడుదలకు ఎన్నికలు తప్పనిసరి అని కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. జనాభా గణాంకాలు, ఓటర్ల సంఖ్య, బిసి ఓటర్ల నిష్పత్తి వంటి అంశాలను క్రాస్ చెక్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను స్వయంగా విని నమోదు చేసుకుంటున్నామని, కమిషన్ పరిధిలో నేరుగా రాని అంశాలను కూడా ప్రజల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే దిశగా రికార్డులో పొందుపరుస్తున్నామని వెల్లడించారు. బిసిలు విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న వెనుకబాటుతనంపై గుణాత్మక నివేదిక కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. వివిధ ప్రభుత్వ పథకాలలో బిసిల కవరేజీపై సమగ్ర సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు. నాణ్యమైన సర్వేకు అవసరమైన ఖచ్చిత సమాచారం సేకరించామని, జిల్లా జనాభా గణాంకాలు, బిసి వర్గాల ప్రాతినిధ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్‌కు అందజేసినట్లు వెల్లడించారు. అనంతరం ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుంచి కమిషన్ చైర్మన్ వినతులు స్వీకరించి వారి సమస్యలు, అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డెడికేటెడ్ కమిషన్ సెక్రటరీ డి.చంద్రశేఖర్ రాజు, జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, డిపిఒ వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీనాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలా జ్యోతి, సిపిఒ శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్‌డిఒలు, జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకే మహానాడు

**• కార్యకర్తే అధినేత అని ప్రపంచానికి చాటి చెప్పే మహా వేదిక • వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**సచివాలయం, మే 26 ప్రభాతవార్త:** తెలుగు ప్రజలు ఘనంగా చేసుకునే ఆత్మీయ రాజకీయ పండుగ మహానాడు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అన్న మహోన్నత సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పిన చారిత్రాత్మక వేదిక మహానాడు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంతి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సాధికారతకు అండగా నిలిచిందని, ఈసారి "స్త్రీశక్తి" నినాదంతో మహానాడు నిర్వహించడం గర్వకారణమన్నారు. మహిళా శక్తి,యువశక్తి,రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మహానాడు-2026కొత్త దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. మహిళలను రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిన పార్టీ తెలుగుదేశమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది అని పార్టీ ఎప్పటినుంచో నమ్ముతోందన్నారు. మహానాడు-2026 కేవలం పార్టీ సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా నడిపించే సంకల్పానికి ఇది తొలి మెట్టు అవుతుందని తెలిపారు. రాష్ట్ర యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికాభివృద్ధి వేగవంతం చేయడం మహానాడు ప్రధాన ధ్యేయాల్లో ఒకటన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను మహానాడు వేదికగా ప్రజల ముందుంచుతామని మంత్రి తెలిపారు. అలాగే రాబోయే మూడేళ్ళలో రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించే దశ,దిశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వివరిస్తారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తుందనే స్పష్టమైన సంకేతాన్ని మహానాడు ద్వారా రాష్ట్రానికి అందిస్తామని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత కార్మికులు సహా అన్ని వర్గాలకు ప్రభుత్వం ఏం చేయబోతుందనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ విధ్వంసక రాజకీయాలను మహానాడు వేదికగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మంత్రి ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులను తరిమేయడం, యువత భవిష్యత్తును చీకటిలో నెట్టడం గత పాలకుల అసలు స్వరూపమని మండిపడ్డారు. మహానాడు-2026 ను మహోత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు అపార ఉత్సాహంతో సిద్ధమయ్యారని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామగ్రామాన పసుపు జెండా రెపరెపలాడుతోందని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలకు వేలాదిగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మహానాడు అంటే కేవలం సభ కాదు... అది తెలుగు జాతి గర్వం... కార్యకర్త ఆత్మవిశ్వాసం... భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బంగారుబాట వేసే మహా సంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# మహానాడుకు తరలిరండి

**• ఆత్మకూరులో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి ఆనం**

**ఆత్మకూరు (నెల్లూరు), మే 26 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో యువనేత నారా లోకేష్ సరికొత్త ఆలోచనలకు అనుగుణంగా ఆత్మకూరులో అధునాతన హంగులతో మహానాడు నిర్వహణకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పకడ్బందీ వ్యూహం చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో సంగం మండలం సిద్దీపురం, సంగం, ఏఎస్‌పేట మండలంలో చిరమన, ఏ.ఎస్.పేట, ఆత్మకూరు రూరల్ పరిధిలో శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపం, పట్టణపరిధిలోని రవి తేజ కళ్యాణమండపం, చేజర్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న మహానాడు వేదిక ప్రాంగణాలను రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వేదిక, అతిథులు కూర్చొనేందుకు ఏర్పాట్లు, అల్పాహారం, భోజనం, టీ పానీయాలు ఇతర సౌకర్యాలను ఆనం పరిశీలించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేసి కార్యక్రమం విజయవంతం చేయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఇంటి పండుగలా నిర్వహిస్తాం'

**మంత్రి పొంగూరు నారాయణ**

**నెల్లూరు, మే 26 ప్రభాతవార్త-వైద్యం:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇంధన పొదుపులో భాగంగా ఈ ఏడాది వర్చువల్‌గా జరగనున్న మహానాడును ఇంటి పండుగలా నిర్వహించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. బుధ, గురువారం రెండు రోజులు పాటు నిర్వహించనున్న మహానాడుపై గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వర్చువల్‌గా తొలిసారి నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సిటీ నియోజకవర్గంలోని 14 క్లస్టర్లలో మహానాడు ఏర్పాట్లపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ప్రతి చోట ఎల్ఈడీ వాల్స్ ఏర్పాటు చేయాలని, మహానాడులో పాల్గొనే కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రెండు రోజుల పాటు పార్టీ పెద్దలు, ముఖ్య నేతలు ఇచ్చే సందేశాలను విని చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అనంతరం మంత్రి డివిజన్లలో పర్యటించి మహానాడు కు క్లస్టర్‌లలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో మహానాడు నెల్లూరు సిటీ అబ్జర్వర్ గురవారెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, కార్పొరేటర్లు, క్లస్టర్ కోక్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో ఆషాఢమాస ఏర్పాట్లు




**ఇంద్రకీలాద్రి, మే 26 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో వేసవి సందర్భంగా భక్తులకు దేవస్థానం నుండి కల్పిస్తున్న సౌకర్యాలు, రానున్న ఆషాఢమాసంలో దేశవ్యాప్తంగా భక్త బృందాలు సారె సమర్పణకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు గురించి మంగళవారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఒ వికె శీనా నాయక్‌లు దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలసి క్షేత్రస్థాయి పర్యటన జరిపారు. ఇంద్రకీలాద్రి ముఖద్వారమైన దుర్గా స్నానఘాట్ అభివృద్ధి, కేశ ఖండన శాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన షెడ్, భక్తులు సేద దీరే ఏర్పాటును పరిశీలన చేసారు. తలనీలాలు సమర్పించే భక్తులు ఆన్‌లైన్ టికెట్ కొనుగోలు మెషిన్ పరిశీలించి, సిబ్బందికి పలు ఆదేశములు ఇచ్చారు. శ్రీ కనకదుర్గ నగర్‌లో ప్రసాదాల కౌంటర్స్ ప్రక్కన భక్తులకు ఎండ వేడిమి నుండి రక్షించే షెడ్ ఏర్పాట్లు, సురక్షిత మంచి నీటి ప్లాంట్ ప్రాంతంలో మెరుగైన సౌకర్యం, ఘాట్ రోడ్‌లో ఆన్‌లైన్ సేవా కేంద్రం, దర్శనం క్యూ లైన్లు మార్పులు, లగేజ్, చెప్పులు స్టాండ్స్ ప్రదేశాలను పరిశీలన చేశారు. వాహనాల పార్కింగ్ విషయంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దిశగా ఆలోచించి, భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యవంతమైన సేవలు అందించాలని ఇంజినీరింగ్ అధికారులను చైర్మన్, ఇఒ ఆదేశించారు. క్యూ లైన్ ద్వారా ప్రధాన ఆలయం వరకు ఈ బృందం ప్రయాణించి, భక్తులకు త్రాగునీరు, ఫ్యాన్ సౌకర్యాలు పరిశీలన చేశారు. మరుగుదొడ్లు పరిశీలించి శుభ్రత విషయంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శివాలయం వైపు ర్యాంప్ మీదుగా ప్రయాణించి ఇంజినీరింగ్ అధికారులకు తగు సూచనలు చేసారు.కొత్త అన్నదానం భవనం, కొత్త లడ్డు పోటు నిర్మాణాలు పరిశీలించి, త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ కోటేశ్వరరావు, రమాదేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కె.మధుకుమార్ రూ.1,80,000/లు, విజయవాడకు చెందిన పాతపాటి పూర్ణ శైలజ రు.1లక్ష విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపి బికె పార్థసారథి మంగళవారం శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం దర్శనము, ప్రసాదము శ్రీ అమ్మవారి చిత్రపటం అందించారు.





మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి బికె పార్థసారథికి దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# 'మెగా డిఎస్సీపై ఆరోపణలు అవాస్తవం'

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో గతేడాది నిర్వహించిన మెగా డిఎస్సీపై కొందరు చేస్తోన్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. మెగా డిఎస్సీ 2025 నియామక ప్రక్రియపై సామాజిక మాధ్యమాల వేదికగా చేస్తున్న ఆరోపణలు అవాస్తమని తేల్చి చెప్పింది. ఇది వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న తప్పుడు ప్రచారమని పేర్కొంది. ఈ మేరకు ఎపి ప్రభుత్వం ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టింది. 'మెగా డిఎస్సీ పరీక్షల్ని అత్యంత పారదర్శకమైన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో అత్యున్నత స్థాయి డిజిటల్ భద్రతా ప్రమాణాలతో నిర్వహించాం. మల్టీ-సెషన్ పద్దతిలో వేర్వేరు ప్రశ్నపత్రాలతో నిర్వహించిన ఈ పరీక్షల్లో ప్రశ్నాపత్రం లీక్ అవ్వడం సాంకేతికంగా అసాధ్యం. దీనిపై ఇప్పటివరకు ప్రశ్నాపత్రం లీక్ అవ్వడం సాంకేతికంగా అసాధ్యం. దీనిపై ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదు. ఇక పి.నవీన్ అనర్హత అంశానికి సంబంధించి, నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతిలేకుండా పరీక్ష రాయడం, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు గైర్హాజరు కావడంతో రూల్ 20(వి) ప్రకారం అతడి అభ్యర్థిత్వం రద్దు చేయడం జరిగింది' అని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంపై ఆయన కోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఉత్తర్వుల మేరకు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ కమిటీ, రాష్ట్ర స్థాయి అప్పీల్ కమిటీలు నిబంధనల ప్రకారం విచారణ జరిపి కేసును పరిష్కరించామని ప్రభుత్వం వివరించింది. మెగా డిఎస్సీ-2025 నోటిఫికేషన్ విడుదలైన కేవలం 148 రోజుల్లోనే ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను రికార్డు స్థాయిలో పూర్తి చేశారు. పరీక్షలు ముగిసిన తర్వాత గతేడాది ఆగస్టు 22న అభ్యర్థుల పూర్తి వివరాలు, మార్కులు, ర్యాంకులతో కూడిన అధికారిక మెరిట్ జాబితాలను పారదర్శకంగా వెబ్‌సైట్‌లో విడుదల చేసిన తర్వాతే సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఎటువంటి డేటా డిలీట్ కాలేదని, డిజిటల్ రికార్డులన్నీ మల్టీ-లెవెల్ వెరిఫికేషన్ సిస్టమ్స్ ద్వారా భద్రంగా ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వేషన్లు, ఎంపికలు పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగాయని, ముఖ్యంగా మహిళలు, దివ్యాంగులు, ఇతర కోటాలకు హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల వారు రోస్టర్ పాయింట్ల ప్రకారం ఎంపికయ్యారని వివరణ ఇచ్చింది. అభ్యర్థులు దరఖాస్తు సమయంలో స్వయంగా ఇచ్చిన పోస్ట్ ప్రిఫరెన్స్ ఆధారంగానే ఆటోమేటెడ్ కంప్యూటర్ వ్యవస్థ ద్వారా పోస్టుల కేటాయింపు జరిగిందని, ఇందులో ఎటువంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కన్వీనర్ నియామకం కూడా ప్రభుత్వం ఉత్తర్వులకు, సేవా నిబంధనలకు అనుగుణంగానే అత్యంత పారదర్శకంగా చట్టబద్ధంగా జరిగిందనిద పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పేర్కొన్నారు. ఇంత పకడ్బందీగా జరిగిన మెగా డిఎస్సీ-2025 పై తప్పుడు కథనాలు ప్రచారం చేయడం సబబుకాదు అని ఎక్స్‌లో పేర్కొంది.




## ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచాలి

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా ఆర్టీసి బస్టాంట్‌లలో ప్రయాణికులకు సురక్షిత తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉందో లేదో పరిశీలించారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బస్టాండ్‌లో పారిశుద్ధ్య పరిస్థితులపై ఆరా తీసిన కలెక్టర్ వేసవిలో ప్రయాణికులకు ఏవిధమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రయాణికులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తాగునీటి స్టాళ్ళను పెంచాలని ఆదేశించారు. తాగునీటి స్టాళ్ళు కనిపించేలా సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్‌లో వ్యాపారులు సైతం సామాజిక బాధ్యతగా ప్రయాణికులకు తమ స్టాళ్ళ వద్ద తాగునీరు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు.

# డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల బదిలీలు

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు సంబంధించి ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబరు.481, తేదీ: 26-05-2026 ద్వారా కీలక పోస్టింగులు ప్రకటించింది. ఆయా ప్రాంతాలకు బదిలీ చేసింది. జి.వి.కె. మల్లికార్జునరావు - ప్రస్తుతం తాడేపల్లిగూడెం ద్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తుండగా, ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా నియమించింది. .ె్స. అనూరాధ ప్రస్తుతం ఉన్న పోస్టు నుంచి రిలీవ్ చేసి, తదుపరి పోస్టింగ్ కోసం ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

ఎస్. నిర్మల జ్యోతి - విజయవాడ నుంచి ఏలూరు ద్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా డిప్యూటేషన్‌పై పోస్టింగ్ ఇచ్చింది. టి. సుధారాణి - ఎపి ఎఐఆర్ డిపిఆర్ నుంచి ఉపసంహరించి గుంటూరు డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా నియమించింది. టి. సీతామహాలక్ష్మి ్ర. ఎపిఐసి మంగళగిరి నుంచి ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బదిలీ చేసింది. పి.లావణ్య కుమారి ఎపిఎస్ఐఆర్‌డి విజయవాడలో సీనియర్ ఫ్యాకల్టీగా డిప్యూటేషన్‌పై పోస్టింగ్ ఇచ్చింది. బి. అరుణశ్రీ - విశాఖపట్నం ద్వామాలో ఫైనాన్స్ మేనేజర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. వై.బ్రహ్మయ్య - నెల్లూరు జిల్లా జడ్పీ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయం

**• కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

**• నేటి నుండి అసోం, మేఘాలయ రాష్ట్రాలలో వర్మ పర్యటన**

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈశాన్య రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యంగా కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ బుధవారం నుండి మూడు రోజుల పాటు అసోం, మేఘాలయ రాష్ట్రాలల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షలు మేరకు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి శాఖ సమన్వయంతో ఈ కీలక పర్యటన సాగనుంది. మంగళవారం సాయంత్రం గువహతికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చేరుకున్నారు. బిజెపి నాయకత్వంలో నూతనంగా కొలువుదీరిన ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మతో పాటు ఇతర కీలక నేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈశాన్య ప్రాంతంలో పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పనను మరింత వేగంతం చేయడంపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించనున్నారు. అసోం పర్యటన అనంతరం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మేఘాలయ రాష్ట్రంలో రెండు రోజుల పాటు అధికారికంగా పర్యటిస్తారు. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ ప్రజా సంక్షేమ, మౌలిక వసతుల పథకాల అమలుతీరుల ఆయన నేరుగా పర్యవేక్షిస్తారు. ఇందులో భాగంగా మేఘాలయలోని సుదూర ప్రాంతమైన సౌత్ వెస్ట్ ఖాసీ హిల్స్ జిల్లాలో కేంద్ర మంత్రి క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. ప్రధాని నరేంద్ర మోడీ అంత్యోదయ స్ఫూర్తితో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మక్షేత్రస్థాయి పర్యటన సాగుతోందని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు ఈశాన్య రాష్ట్రాలలోని ప్రతి పౌరుడికి క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని సమీక్షించడంతో పాటు అక్కడ ప్రగతి చక్రం మరింత వేగవంతం అయ్యేలా అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు.

# అదంతా దుష్ప్రచారం

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పై ఓ చానెల్‌లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఎపిలో పలు చోట్ల కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో నాగేశ్వర్‌ను అరెస్టు చేసేందుకు ఎపి పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. ఈ మేరకు ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. ఇదంతా అసత్యప్రచారమని స్పష్టం చేసింది. అలాంటిదేమీ లేదని, కొందరు పని గట్టుకొని ఈ ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఈ తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా పేర్కొంది. ఈ ఫ్యాక్ట్‌చెక్ పోస్టులు తెలుగుదేశం పార్టీ సైతం రిపోస్టు చేసింది.

## ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు: నాగేశ్వర్

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ డిజిపి సివి ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డిజిపిని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఎపి పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ప్రొఫెసర్ నాగేశ్వర్ స్పష్టం చేశారు.

## లోకాయుక్త నియామక దరఖాస్తులు, నామినేషన్ల పరిశీలనకు సెర్చ్ కమిటీ

**విజయవాడ, మే 26 ప్రభాతవార్త ప్రతినిధి:** లోకాయుక్త నియామకానికి సంబంధించి దరఖాస్తులు, నామినేషన్ల పరిశీలనకు గాను సీఎస్ చైర్మన్‌గా సెర్చ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. భూపరిపాలన ప్రధాన కమిషనర్, న్యాయశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ దరఖాస్తులదారుల అర్హతను నిర్ధారించనుంది. లోకాయుక్త నియామకం కోసం అర్హులైన ఐదుగురి పేర్లతో కూడిన ప్యానెల్ సిద్ధం చేయనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆస్తి ఇచ్చినా అంత్యక్రియలకు రాలేదు..

**తల్లిని కడసారి చూడడానికి రాని కొడుకు**

**చివరికి కర్మకాండ జరిపిన ఆడబిడ్డలు**

**మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో ఘటన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 26, ప్రభాతవార్త:** కన్నతల్లిని కడసారి కూడా చూడ డానికి ఆ కొడుకు రాలేదు.. తల్లి పేరు మీద ఉన్న పొలాన్ని తన పేరు చేయించుకున్నాడు. అయినా అమ్మ మీద కనీసం జాలి కలగలేదు.. అమ్మ ఇక లేదు అన్న విషయాన్ని రక్తం పంచుకుని పుట్టిన తోబుట్టువులు చెప్పినా కడసారి చూపుకు కూడా నోచుకోలేదు.. ఇక చేసేదేమీ లేక కన్న బిడ్డలే అంత్యక్రియల తంతు చేసిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ లో చోటు చేసుకున్నది. కొమ్ము చంద్రమ్మ, కొమ్ము జంగయ్య దంపతులు నాగర్ కర్నూల్ జిల్లా పోతిరెడ్డిపల్లి వాసులు. వీరికి ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె నిమ్మల అన్నపూర్ణమ్మ, ఒక కుమారుడు కొమ్ము మల్లేష్, చిన్న కుమార్తె డి.వసంత ఉన్నారు. 14 ఏళ్ల కిందటే ఇంటి పెద్ద కొమ్ము జంగయ్య మరణించాడు. తదనంతరం చంద్రమ్మ తాను జీవితాంతం కష్ట పడి, ఆస్తిని పోగుచేసి తన సంతానానికి అంద జేయాలని కోరుకున్నది. ఈ క్రమంలో తన పేరా ఉన్న 12 ఎకరాల పొలంలో బిడ్డల పేరు మీద ఒక్కో ఎకరా చొప్పున రిజిస్ట్రేషన్ చేసి, 9 ఎకరాల పొలాన్ని తన కుమారుడు కొమ్ము మల్లేష్ పేరు మీద చేసింది. ఇంత చేసిన కుమారుడు కోడలు నుంచి తన బాధలు తప్పలేదు. తనను వేధిస్తున్నారంటూ ఇప్పటికే తిమ్మాజిపేట పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయినట్లు సమాచారం. తన కుమారుడు పట్టించుకోక పోవడంతో గత కొంతకాలంగా భూత్పూర్ లో నివాసం ఉంటున్నది. కుమారుడు పట్టించుకోకపోవడంతో అన్ని తామై బిడ్డలే చూసు కుంటున్నారు. చేదోడు వాదోడుగా ఉంటూ అవసరమైనప్పుడల్లా వైద్య సేవలు కూడా అందిస్తూ వచ్చారు. తల్లి అనారోగ్యం పాలైన కూడా ఏ ఒక్క రోజు వచ్చి చూసిన పాపాన పోలేదని బిడ్డలు ఆరోపిస్తున్నారు. ఆస్తిని పొంది కూడా కనీసం తల్లి బాగోగులు చూడలేదని స్థానికులు చెబుతున్నారు. అంతిమయాత్రకు రాలే.. చంద్రమ్మ సోమవారం ఉదయం నాలుగు గంటలకు తనువు చాలించింది. విషయం తెలుసుకున్న కుమార్తెలు అంతిమ యాత్ర తంతును వారే కొనసాగించారు. పెద్ద కుమార్తె అన్నపూర్ణమ్మ భూత్పూర్ రెండో వార్డు కౌన్సిలర్ గా ఉన్నారు. ఆమెనే ముందు నడిచి కార్యక్రమం అంతా పూర్తి చేశారు. ఆస్తి తగాదాలతో కన్న తల్లిదండ్రులకు కొరివి పెట్టని కొడుకులను చూసాం కానీ ఆస్తిలో భాగం తీసుకొని కూడా కనీసం అంతిమయాత్ర కు కూడా రాలేదని, కన్నతల్లిని కడసారి చూడడానికి కూడా రాలేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయాన్ని తాము ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న కూతుళ్లు, ఇన్‌సెట్- కొమ్ము చంద్రమ్మ (ఫైల్)

27-5Pg9th cheli.qxd:27-5Pg9th cheli.qxd 1/1/02 6:42 AM Page 1





# చిన్న నవ్వే చాలు !

రోజులో 10 గంటలు కార్యాలయాల్లోనే గడిచిపోతున్న గజిబిజి జీవితాలు మనవి. మరి మనిచేసే చోట సంబంధాలు ఎంత అనుకూలంగా ఉంటే చుట్టూ అంత సానుకూలంగా ఉంటుంది అంటే కాదంటారా? మరి అలాంటి వాతావరణాన్ని ఎవరూ తెచ్చిపెట్టరు. మనకు మనమే సాధించుకోవాలి. ఎలా అంటే..

★ అనుకూల వాతావరణాన్ని రూపొందించడానికి, అదరినీ ఆకట్టుకోవడానికి పెద్దపెద్ద కసరత్తులు చేయాల్సిన పనేం లేదు. మంచి పలకరింపు, చిరునవ్వు, మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవాళ్లకు పనిలో మెలకువలు చెబుతూ, పెద్దవాళ్లు ఇచ్చే సలహాలు పాటిస్తే చాలు. పనిసాఫీగా సాగిపోతుంది. ★ చిన్నవాళ్లైనా పెద్దవాళ్లైనా వారి ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు చెప్పండి. వీలుంటే కేక్ కట్ చేయించి ఒక చిన్న పార్టీ వాతావ రణాన్ని క్రియేట్ చేయండి.మళ్లీ వచ్చే సంవత్స రం దాకా మరచి పోరు సరికదా. మనపట్ల అభిమానమూ, గౌరవమై పెరుగుతాయి. ★ తోటి ఉద్యోగులు పనిని త్వరగా, సమర్థవంతంగా పూర్తిచేసినప్పుడు మెచ్చుకోండి. అవసరమైతే వారిని ఎలా చేశా వంటూ అడిగి తెలుసుకోండి. దీనివల్ల ఇరువురిమధ్యా స్నేహమూ బలపడు తుంది. రోజులో ఎక్కువ సమయం గడిపేచోట స్నేహపూరిత వాతావరణమా, లేదా వైరంతో ఎడముఖం, పెడముఖంతో అనేది మనమీదే ఆధారపడి ఉంటుంది. మరి ఒక్కసారి ౖప్రయత్నించి చూడండి. □

# ప్రత్యక్ష ప్రయోగాలతో..

ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన పిల్లలకు ఆటవిడుపు వినోదాన్నే కాదు. విజ్ఞానాన్నీ అందిస్తే బాగుంటుంది కదా! చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు వారిలో కొత్త విషయాలను తెలుసుకోవాలన్న ఉత్సాహాన్నిస్తాయి.



ఉదాహరణకు వినెగర్‌తో బేకింగ్ సోడా చర్య జరిపినప్పుడు కార్బన్‌డయాక్సైడ్ వాయువు ఉత్పత్తి అవుతుంది. దాన్ని పిల్లలకు ప్రత్య క్షంగా చూపించేందుకు ఓ గాజు గ్లాసులోకి 1/3 వంతు వినెగర్ తీసుకోండి. ఆపై అందులో చెంచా బేకింగ్ సోడా వేస్తే సరి. ఈ రెండూ కలిసినప్పుడు నీళ్ల నురగలు/బుడగలు కక్కుతూ సీసా బయటకి పొంగుతాయి. ఆ బుడగలే కార్బన్‌డయాక్సైడ్ వాయువు అని చెబితే వాళ్లకి థ్రిల్లింగ్‌గా ఉంటుంది. దాంతో మరో ప్రయోగం కోసం ఎదురు చూస్తారు. ❑

# అనాసతో పరవశం



కొంతమంది అనాస పండుని తొక్క తీసేసి నేరుగా తినడానికి ఇష్టపడితే మరికొందరు జ్యూస్ తాగడానికి ఆసక్తి చూపిస్తారు. అయితే ప్రత్యేకించి వేసవిలో దీనివల్ల అటు ఆరోగ్య పరంగానే కాకుండా ఇటు సౌందర్యపరంగా కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

**చర్మం మెరిసేలా....** అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటివల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మ ఛాయలో కలిసిపోతాయి. ఫలితంగా ప్రకాశ వంతమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. దీని కోసం తొక్క చెక్కిన ఫైనాపిల్ ముక్క ఒకటి తీసుకుని నేరుగా చర్మంపై రుద్దుకోవాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటతో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**జుట్టు రాలకుండా...** ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ బాధ పెడుతున్న సమస్య జుట్టు రాలడం. అనాసలో పుష్కలంగా ఉండే విటమిన్ సి జుట్టు రాలడం నివారించడంలో సమర్థంగా పని చేస్తుంది. అయితే ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ప్యాక్స్, జ్యూస్‌ల రూపంలో కాకుండా ఫైనాపిల్‌ని రోజూ తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. అప్పుడే సత్ఫలితాలను ఆశించే అవకాశం ఉంటుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా...** అనాసలో విటమిన్ సితో పాటు పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో వ్యాది నిరోధక శక్తిని పెంచడమేకాదు.. చర్మం నవయవ్వ నంతో నిగనిగలాడేలా కూడా చేస్తాయి.

**అదనపు ప్రయోజనాలు ..** అనాస గుజ్జులో కొద్దిగా ఆలివ్ ఆయిల్ కలిపి పెదాలకు రాసుకుంటే అధరాల్లో తేమ ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ఫలితంగా పెదవులు పొడిబారకుండా ఉంటాయి. పాదాలపై ఉండే పగుళ్ల తగ్గడానికి కూడా ఫైనాపిల్ బాగా సహాయపడుతుంది. అనాసలో ఉండే మాంగనీస్ శరీరంలో ఎముకల ఎదుగుదలకు బాగా ఉపయోగపడు తుంది. ఫలితంగా ఎముకలు బలంగా తయారవడంతోపాటు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఇది చక్కని ఫలితాలనిస్తుంది. ఎముకల సంబంధిత సమస్యలేవీ దరి చేరకుండా సంరక్షిస్తుంది. ఫైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల నెలసరికి సంబంధించిన సమస్యలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా పిరియడ్స్ సమయంలో బాగా నొప్పి సతమతమయ్యేవారు ఫైనాపిల్ జ్యూస్, తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. ❑

# ఈద్ ఉల్ అజ్హా త్యాగనిరతికి ప్రతీక !

ఇస్లాం ధర్మంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఈద్‌ఉల్‌అజ్హా లేదా 'బకరీద్' ఒకటి. దీనిని 'త్యాగాల పండుగ' అని పిలు స్తారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం తన జీవితంలో ఎదు ర్కొన్న కఠినమైన పరీక్షలు, దైవప్రేమ కోసం ఆయన చేసిన మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. అయితే, బకరీద్ అంటే కేవలం నూతన వస్త్రాలు ధరించడం, రుచికరమైన వంటకాలు చేసుకోవడం, కేవలం ఒక జంతువును బలి ఇవ్వడం మాత్రమే కాదు. అంతర్వ్యక్తిత్వంలో, సమాజం లో మార్పును, మానవత్వ పరిమళాన్ని ఆశించే ఒక సంస్కరణా కోణంలో చూసినప్పుడు ఈ పండుగ మనకు అంతర్గత మాలిన్యాలను వదిలించుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం స్వార్థాన్ని త్యాగం చేయాలని బోధిస్తుంది.

**'బలి' వెనుక ఉన్న అంతరార్థం!**

బక్రీద్ అనగానే చాలా మంది 'కుర్బానీ' (పశువు బలి) గురించి ఆలోచిస్తారు. కానీ, దీని వెనుక ఉన్న తాత్విక సందేశాన్ని అర్థం చేసుకోవడం నేటి కాలంలో ఎంతో అవసరం. ఈనాటి మతాలు ఆత్మలు లేని కాళేబరాలు మిగిలిపోయాయి! అంటుకే ఆధ్యాత్మికుల్లో ఆత్మీయత, ధార్మికుల్లో ధర్మం కారువయ్యింది! బలి, బలి కోసమేనా? బలి అంతరార్థం ఏమైనా ఉందా? అన్న ప్రశ్నకి సమాధానం తెలుసుకోవాల్సి ఉంది.

**సర్వోన్నత పుణ్య స్థాయికి చేరాలంటే?**

మంచిచెడు లాభనష్టాలను ధార్మిక పరిభాషలో పాప పుణ్యాలు అంటారు. అదే ఆకాడమిక్ పరిభాషలో చెప్పాలంటే ప్లస్ మైనస్ మార్కులు అని చెప్పవచ్చు.



సత్కర్మలు చేస్తున్నప్పుడు ప్లస్ మార్కులు పడుతుంటాయి. దుష్కార్మలకి పాల్పడుతున్నప్పుడు మైనస్ మార్కులు పడుతుంటాయి. అయితే ఒక భక్తుడు గొప్ప పుణ్య స్థాయికి చేరాలంటే ఏమి చేయాలో ఖురాన్ చెబు తున్న వైనాన్ని చూడండి. ఖురాన్ 3:97 "తనకు అత్యంత ప్రియమైన దానిని తన మార్గంలో లేక తన ప్రేమను పొందే నిమిత్తంత్యాగం చేయనంతవరకు మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు" అని అల్లాహ్ తీర్మాన పూర్వ కంగా ప్రకటిస్తున్నాడు. దీనికి ఆచరణాత్మక ఆదర్శం ప్రవక్త ఇబ్రాహీం జీవితంలో చూడగలం. ఆయనికి 96 సంవత్స రాల వృద్ధాప్యంలో లేకలేక కలిగిన కుమారుడు ఇస్మాయీల్. వానిని నా ప్రేమ నిమిత్తం బలి ఇవ్వమని దేవుడు కలలో ప్రేరేపించాడు. మారుమాట్లాడకుండా ఆయన తన ప్రియాతి ప్రియమైన కుమారుడిని ఆచరణాత్మకంగా బలిస్తుండగా దేవుడే స్వయంగా నిలువరించి ఒక పొట్టేలును బలిమ్మన్నాడు. అతని ఆ త్యాగనిరతిని మెచ్చుకొని దేవుడు ఖలీల్ అంటే తన స్నేహితుడు అని బిరుదు ఇచ్చాడు. అంతే కాదు ప్రపంచ మానవాళికి నిన్ను నాయకునిగా నియమించానని అల్లాహ్ ప్రకటించాడు. ఈ గొప్ప త్యాగాన్ని పునఃస్మరణ చేసుకుంటూ జరుపుకొనే పండుగే 'ఈద్‌ఉల్‌అజ్హా లేదా 'త్యాగాల పండుగ' (బక్రీద్).

**దుర్లక్షణాలు , దురలవాట్ల త్యాగం!**

ప్రవక్త ఇబ్రాహీం ప్రదర్శించిన ఆనాటి గొప్ప త్యాగం నుండి నేడు పొందవలసిన వాస్తవస్ఫూర్తి ఏమిటి? దేవుడు ఏ చెడులను త్యజించమని ఆదేశిస్తున్నాడో లాంటి ప్రతి చెడును దైవ ప్రసన్నత నిమిత్తం వదలుకోవటమే బకరీద్ పండుగ వాస్తవ ఆత్మీయ పరమార్థం. గొర్రెలూ, మేకల బలిదానం కేవలం ఒక ప్రతీక మాత్రమే! ఆత్మీయ శుద్ధీకరణ బక్రీద్ పరమార్థం! ఈ పండుగ ఉద్దేశ్యం నెరవేరాలంటే ప్రతి విశ్వాసీ తనకి అత్యంత ప్రియంగా ఉన్న ప్రతికూల భావోద్వేగాలైన స్వార్థం, అహంకారం, క్రోధం, అత్యాశ, ఈర్ష్య, ద్వేషం, పగ, ప్రతీకారం, శతృత్వం, అలాగే చుట్టా, బీడీ, సిగరెట్, పాన్ పరాగ్, సారా, డ్రగ్ వంటి దుర్వ్యసనాలు మనిషికి అతిపెద్ద శత్రువులు. వీటిని బలివ్వటమే అసలైన ఖుర్బానీ. పశువులను బలివ్వటం ఒక లాంఛనం మాత్రమే. అసలైన ఆత్మ తనలో ఉన్న పశు ప్రవృత్తులను బలివ్వాలి. పదీ,ఇరవై వేలు ఖర్చు చేసి గొర్రెలూ, మేకలు బలివ్వటం సులువే. అందుకే అల్లాహ్ ఏమంటున్నాడో చూడండి. ఖురాన్ 22:37 "వాటి (కుర్బానీ జంతువుల) మాంసంగానీ, వాటి రక్తంగానీ అల్లాహ్‌కు చేరవు. కానీ మీ హృదయాలలోని భయభక్తుల వైఖరి (తఖ్వా) మాత్రమే ఆయనకు చేరుతుంది' ఖురాన్ ప్రకటిస్తుంది. ఈ మధ్య కాలంలో కొందరు వెర్రెక్కినట్లు వేలాది రూపాయల్లో అయ్యే ఖుర్బానీని లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇది కేవలం బడాయికి పోవటమే. దీని పరిణామంగా పుణ్యం లభించటం మాట దేవుడెరుగు పాపం మాత్రం చుట్టుకుంటుంది. అల్లాహ్ క్షమించుగాక. ఆమీన్. ఈ వాక్యం బాహ్య ఆచారాల కంటే అంతర్గత సంస్కరణే ముఖ్యమని నిరూపిస్తోంది.

**సామాజిక సమతుల్యత, ఆర్థిక చేయూత!**

బక్రీద్ పండుగలో ఉన్న అతిపెద్ద సామాజిక సంస్కరణాత్మక అంశం – సంపద పంపిణీ. కుర్బానీ చేసిన మాంసాన్ని మూడు భాగాలుగా విభజించాలని ఇస్లాం నిర్దేశించింది. 1వ భాగం పేదలు మరియు నిరుపేదలకు 2వ భాగం బంధువులు మరియు స్నేహితులకు 3వ భాగం స్వంత కుటుంబానికి.

**ఇది నిరంతర త్యాగశీలకి ఒక ప్రేరకం మాత్రమే!**

నేటి ఆధునిక సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. ఒకవైపు విలాసాలు, మరోవైపు ఆకలి కేకలు కనిపిస్తున్నాయి. బకరీద్ పండుగ ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారాన్ని అందించి, సమాజంలో ఆర్థిక సమతుల్యతను సాధించాలనే సంస్కరణను సూచిస్తుంది. కేవలం పండుగ రోజుల్లోనే కాదు, నిత్యజీవితంలో కూడా మన సంపాదనలో కొంత భాగాన్ని సమాజంలోని వెనుకబడిన వర్గాల విద్య, వైద్యం, మరియు ఉపాధి కోసం త్యాగం చేయాలనే స్ఫృహను ఇది కలిగిస్తుంది.సమాజంలోని అనాథలు, వృద్ధులు, మరియు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే దేవునికి మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి. ఇదే ఇస్లాం ధర్మ అసలు సారం.

- ముష్తాఖ్ అహ్మద్ అభిలాష్

## తెర

# 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'నుండి 'ప్రియసఖి' సాంగ్



ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్థ్ చిత్ర బృందం తాజాగా రెండవ గీతం 'ప్రియసఖి'ని విడుదల చేసింది. ఈ పాట తన భావోద్వేగ లోతు, హాయినిచ్చే అనుభూతితో ఇప్పటికే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రేమ అనే భావన చుట్టూ అల్లుకున్న ఈ పాట, ఒక యువకుడు తనకు ఎంతో ప్రత్యేకమైన వ్యక్తి పట్ల మనసులో దాచుకున్న మోన భావాలను, ఆరాధనను, అనురాగాన్ని అందంగా ఆవిష్కరించింది. గేయ రచయిత సురేష్ బనిశెట్టి అందించిన సాహిత్యం సరళంగా ఉంటూనే, హృదయానికి హత్తుకునేలా ఉంది. ప్రతి పదం పాట భావానికి అద్భుతంగా సరిపోతూ, శ్రోతలను తక్షణమే ఆకట్టుకుంటుంది. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ సరికొత్తగా, ప్రశాంతంగా, భావోద్వేగభరితంగా ఉండే ఒక బాణీని సృష్టించి మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నారు. లండన్ నేపథ్యంతో చిత్రీకరించిన 'ప్రియసఖి' పాట దృశ్యపరంగా అద్భుతంగా ఉంది. ఆ సుందరమైన దృశ్యాలు పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. నాయకానాయికలు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మధ్య కనిపించిన కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. '90' వెబ్ సిరీస్ తో ఆకట్టుకొని, వెండితెరకు దర్శకుడిగా పరిచయమవుతున్న ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# 'చెన్నై లవ్ స్టోరీ' మూవీ నుంచి 'వదలనే..' పాట విడుదల

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా 'కలర్ ఫొటో', 'బేబి' వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా సెకండ్ సింగిల్ 'వదలనే..' పాటను సోమవారం హైదరాబాద్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి చేతుల మీదుగా లాంఛ్ చేశారు.



మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మాట్లాడుతూ బేబి సినిమా చూసిన తర్వాత సాయి రాజేశ్ ఫ్యాన్స్‌లో నేనూ ఒకరిగా మారిపోయాను. డీవోపీ డేనియల్ విశ్వాస్ మాట్లాడుతూ డైరెక్టర్ రవి నంబూరి స్క్రిప్ట్ చెప్పిన తర్వాత ఫస్ట్ వినిపించిన సాంగ్ ఇదే. మణి కంపోజిషన్ నా విజువల్స్‌ను ఎంతో ఇన్స్ ఫైర్ చేసింది. డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ ఈ వేదిక మీద మాట్లాడాలంటే భయమేస్తుంది. ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్‌ను చూస్తుంటే ఈ వేదిక ఒక మ్యూజిక్ యాప్ లా అనిపిస్తోంది. కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ చెన్నై లవ్ స్టోరీ సినిమా ఈ ఏడాది బిగ్గెస్ట్ బస్టర్ లవ్ స్టోరీ మూవీ అవుతుంది. వంద కోట్లకుపైగా కలెక్ట్ చేస్తుంది. హీరోయిన్ శ్రీ గౌరిప్రియ మాట్లాడుతూ నేను సింగర్ కావాలని ప్రయత్నించాను. ఏ కాంపిటేషన్ కు వెళ్లినా మణిశర్మ పాటలు పాడాను. అలా ఆయన నన్ను కొత్త సింగర్‌గా ఇన్స్ ఫైర్ చేశారు. ప్రొడ్యూసర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ మణిశర్మకోసం ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ మా ఈవెంట్ కు వచ్చారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ చెన్నై లవ్ స్టోరీ గురించి లాస్ట్ టైమ్ చెప్పాను. నేను కూడా మీలాగే సినిమా కోసం వేచి చూస్తున్నా. త్వరగా సినిమా రిలీజ్ చేయమని మా ప్రొడ్యూసర్స్‌ను అడుగుతున్నా. ఈ సినిమా ఎలాంటి విజయం అందించబోతుందో మాకు తెలుసు. వదలనే పాట గురించి చెప్పాలంటే..ఈ పాట పిక్చరైజేషన్ పాండిచ్చేరిలో చేశాం.

# 'మా ఇంటి బంగారం' ట్రైలర్ లాంచ్



ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం'మా ఇంటి బంగారం. సమంత ప్రధాన పాత్రలో నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ మూవీని జూన్ 19న రిలీజ్ చేయబోతోన్నారు. సమంత మాట్లాడుతూ.. 'మా ఇంటి బంగారం' ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. మా కోసం ఇక్కడికి వచ్చిన ప్రతీ ఒక్క అభిమానికి థాంక్స్. నందినీ, రాజ్ ప్రతీ విషయంలో పర్ ఫెక్ట్‌గా ఉంటారు. ఇంత వరకు నేను వారితో వాదించే విషయం గానీ, అలాంటి ఓ ఘటన గానీ ఎదురు కాలేదు.'మా ఇంటి బంగారంలో ప్రతీ ఎమోషన్ ఉంటుంది. నందినీ రెడ్డి మాట్లాడుతూ .. సమంత దినదినా భివృద్ధి చెందుతున్నారు. ఒకప్పటి సమంతకి ఇప్పటి సమంతకు ఎంతో తేడా ఉంది. ఇప్పుడు ఆమె నెక్ట్స్ లెవెల్లో ఉన్నారు. యాక్షన్, కామెడీ, ఎమోషన్ ఇలా ప్రతీ సీన్‌లో సమంత అదర గొట్టేశారు. రాజ్ నిడిమోరు మాట్లాడుతూ ..'మా ఇంటి బంగారం' అనే పేరులోనే ఎంతో ఎఫెక్షన్, లవ్ ఉంటుంది. దాని వెనకాల డార్క్ సైడ్, పొసెసివ్ నెస్ కూడా ఉంటుంది. హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ .. 'మా ఇంటి బంగారం' ట్రైలర్ చూస్తేనే సమంత యాక్టింగ్ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థం అవుతుంది. శ్రీముఖి మాట్లాడుతూ .. సమంత హీరోయిన్ అని చెప్పడంతోనే కథ వినకుండానే ఒకే చెప్పాను. సమంత నిజంగానే ఓ బంగారం. ఆమె యాక్షన్ లైవ్‌లో చూడటం ఓ ట్రీట్. ఈ చిత్రంలో ఆమె నవ్విస్తారు, ఏడ్పిస్తారు, శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ .. ముందుగా నేను దర్శకుడిగా ఓ సినిమా చేశాను. 'శుభం'తో నటుడిగా మారాను. ఇప్పట్లో నా ఫోకస్ దర్శకత్వం వైపు అయితే లేదు. పూర్తిగా నటన మీదే ఫోకస్ చేస్తున్నాను.

# 'త్రికాల' 28న విడుదల



భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలను ఆధారంగా చేసుకుని రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్'త్రికాల్త ప్రపంచవ్యాప్తంగా మే 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ నటి శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ ఫేమ్ మహేంద్రన్, అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రలు పోషిం చారు. మణి తెల్లగూటి కథ, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాధిక-శ్రీనివాస్ నిర్మించగా, చాగంటి ప్రొడక్షన్ ఎల్ఎల్‌పి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తోంది.ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలు ప్రేక్షకుల్లో సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ముఖ్యంగా అడవి నేపథ్యంలో రూపొందించిన విజువల్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, వెన్నులో వణుకు పుట్టించే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టు కుంటున్నాయి. హైఎండ్ జునీశ్రీ, అద్భుతమైన కెమెరా వర్క్ సినిమాకు మరింత గ్రాండియర్ తీసుకువచ్చాయి. ముఖ్యంగా 'అమ్మ" పాట ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తూ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. శ్రద్ధాదాస్ కొత్త లుక్, మాస్టర్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ. .ప్రపంచంపై చీకటి కమ్ముకున్న సమయంలో వెలుగుగా అవతరించే ఒక శక్తి చుట్టూ 'తికాల' కథ సాగుతుంది. సనాతన ధర్మంలోని కొన్ని ఆధ్యాత్మిక అంశాలను థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం.

# 'పెద్ది'లో గౌర్నాయుడు పాత్ర ఆనందాన్ని ఇచ్చింది: శివరాజ్ కుమార్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, అద్భుతమైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు భారీ స్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**బుచ్చిబాబు ఈ కథ చెప్పినప్పుడు మిమ్మల్ని ఎక్సైట్ చేసిన అంశాలు ఏమిటి?**

పెద్ది అద్భుతమైన కథ. నా పాత్ర కూడా చాలా బాగుంది.

**మీరు చేసిన గౌర్నాయుడు పాత్రలో ఉన్న ప్రత్యేకత ఏమిటి?**

గౌర్నాయుడు పాత్రకు ఒక లక్ష్యం, ఒక ఉద్దేశం ఉంటుంది. ఆ పాత్రను దర్శకుడు బుచ్చిబాబు చాలా అద్భుతంగా ఆవిష్కరించారు.

**ఇందులో మీది రామ్ చరణ్ కి కోచ్ పాత్రేనా?**

కోచ్ పాత్రలానే ఉంటుంది. పెద్ది పాత్ర జర్నీ చాలా అద్భుతంగా సాగుతుంది. ఆ ప్రయాణంలో ఎన్నో పాత్రలు వస్తాయి. నేను చేసిన గౌర్నాయుడు పాత్ర విషయానికి వస్తే, పెద్దిగౌర్నాయుడు మధ్య ఉండే అనుబంధం చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

**రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్ ?**

ఈ సినిమాతో రామ్ చరణ్ గారికి నేషనల్ అవార్డు వస్తుందని నేను భావిస్తున్నాను. ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, పెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటాయి. చాలా కష్టపడి, ఏకాగ్రతతో ఈ పాత్ర చేశారు.

**పెద్ది షూటింగ్ జర్నీ ఎలా అనిపించింది?**

రామ్ చరణ్ గారు, దర్శకుడు, టెక్నీషియన్స్ అందరూ నన్ను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు. అందరం ఒక కుటుంబంలా కలిసి పనిచేశాం.

**దర్శకుడు బుచ్చిబాబు గురించి?**

బుచ్చిబాబు ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన మేకింగ్, టేకింగ్ సూపర్. కథకు ఏం అవసరమో అదే తెరకెక్కించారు.

**సినిమాలో మల్టిపుల్ స్పోర్ట్స్ ఉన్నాయి కదా?**

అవును. ఇందులో పలు క్రీడలు ఉంటాయి. అయితే ప్రతి క్రీడ కథతో చాలా బలంగా అనుసంధానమై ఉంటుంది. ఆ అంశాన్ని ప్రేక్షకులు బిగ్ స్క్రీన్‌పై ఎంతో ఎంజాయ్ చేస్తారు.

**క్లైమాక్స్ చాలా చర్చ జరుగుతోంది. అది ఎలా ఉండబోతోంది?**

చాలా సర్‌ప్రైజింగ్ క్లైమాక్స్ ఉంటుంది. దాన్ని మీరు థియేటర్‌లో చూసి ఆస్వాదించాలి. పెద్ది జర్నీ చాలా బాగుంటుంది. ప్రేక్షకులందరికీ నచ్చుతుంది.

**మీరు ఎలాంటి పాత్రలు చేయడానికి ఇష్టపడతారు?**

నాకు మనసుకు నచ్చిన పాత్రలు చేయడం ఇష్టం. పెద్దిలో చేసిన గౌర్నాయుడు పాత్ర కూడా అలాంటిదే.

# 'నాగబంధం' 3డి స్టాండీ కర్టెన్ రైజర్ ఈవెంట్



భారతీయ సినీ పరిశ్రమ లో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న మైథలాజికల్ యాక్షన్‌అడ్వెంచర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు అభిషేక్ నామా, హీరో విరాట్ కర్ణ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రం ప్రతి ప్రమోషనల్ అప్డేట్‌తో దేశవ్యాప్తంగా ఆకట్టుకుంటుంది. భారతీయ పురాణాలు, అడ్వెంచర్, ప్రాచీన రహస్యాలు, దైవిక శక్తులు, హైఆక్టేన్ యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఇప్పటివరకు చూడని సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఎన్ఐకే స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ సమర్పిస్తోంది. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రూపొంది స్తున్నారు. తాజాగా చిత్ర బృందం హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్లో ప్రత్యేకంగా రూపొందించిన 'నాగబంధం' 3దీ స్టాండీ కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, నిర్మాత పాల్గొని 3దీ స్టాండీని లాంచ్ చేశారు. భారీ ఎత్తున హాజరైన అభిమానుల మధ్య ఈ ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగింది. ప్రాచీన దేవాలయాలు, మిస్టికల్ ప్రపంచాలు, భారీ యుద్ధ ఘట్టాలు, దైవిక శక్తులతో కూడిన సన్నివేశాలను అత్యాధునిక సాంకేతికతతో తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం కృషి చేస్తోంది.

## భూసార పరీక్షల ద్వారా పంట దిగుబడులు పెంచవచ్చు



కొమరాడ, మే 26 ప్రభాతవార్త :

మండలంలో మసిమండ గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ తరపున సూక్ష్మ పోషకాలైన జింక్ , బోరాన్లను కురుపాం ఏడిఏ రెడ్డి అన్నపూర్ణ అందజేశారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరిరక్షణ పథకం ద్వారా రైతులు అవసరమైన సూక్ష్మ పోషకాలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా పంట దిగుబడులను పెంచుకోవచ్చు అన్నారు. భూసార పరీక్షలు అనంతరం వ్యవసాయ అధికారుల సూచనలతో పాటిస్తే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఆమె తెలిపారు.

## తెలుగుదేశం పిలుస్తోందిరా.. కదలిరా : మంత్రి



సాలూరు, మే 26, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు విజయవంతం చేయాలని అలాగే నేడు ఇంకా రేపు జరిగే మహానాడు హైబ్రిడ్ విధానంలో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సహంగా ఆయా క్లస్టర్లలో నిర్వహించాలని రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం పంపించిన చరవాణి మేసేజ్‌లో క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రి క్యాంప్ కార్యలయంలో మహనాడుకు వచ్చే పార్టీ కుటుంబసభ్యులు అందరూ పసుపు బట్టలు(ఎల్లో కలర్)తో పెద్దఎత్తున హాజరుకావాలని మంత్రి కోరారు.

## అన్న క్యాంటీన్ కోసం పేదల ఎదురుచూపు

### అంతర్గత విభేదాలతో క్యాంటీన్ ఏర్పాటుకు గ్రహణం..



శృంగవరపుకోట,మే 26,ప్రభాతవార్త : ఎస్.కోటలో అన్న క్యాంటీన్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారోనని పేదలు వేయ్యికళ్ళతో ఎదురు చూస్తున్నారు. గత ఏడాది క్రితం పట్టణంలోని పాత బస్టాండ్‌లో క్యాంటీన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో స్థల సేకరణ జరిగినసంగతి అందరికీ తెలిసిందే. అయితే క్యాంటీన్ ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నాయన్న సమయంలో పార్టీలో అనూహ్యంగా అంతర్గత విభేదాలు ఏర్పడ్డాయి. ఎమ్మెల్యే కోళ్లకు కొంతమంది వ్యతిరేక వర్గీయులు క్యాంటీన్ ఏర్పాటుకు కావలసిన అనుమతు లను ఇవ్వకుండా కావాలనే అడ్డుకున్నారనే ఆరోపణలు అప్పట్లో గుప్పుమన్నాయి. పేదల కోసం సీఎం చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ఏర్పాటును అడ్డుకోవడంఎంత వరకు సమంజసమని పార్టీలో విభేదాలు ఉంటే లోపాయకారికంగా చర్చించుకుని ఒక తాటిపై నిలవాలే తప్పా పది మంది పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్ ఏర్పాటును ఇలా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని ప్రజలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు జరిగినట్లు సమాచారం. మరి ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీలో ఇలా అంతర్గత విభేదాలతో క్యాంటీన్ ఏర్పాటుకు గ్రహణం పట్టినట్లు తెలుస్తుంది. మొత్తం మీద అన్నక్యాంటీన్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారోనని పేదలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## నిఘా నీరుగారుతోందా..?

### ఆగని పశువుల అక్రమ రవాణా...



చీపురుపల్లి, మే 26, ప్రభాత వార్త :

గోవుల సంరక్షణపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నప్పటికీ సంబంధిత వ్యాపారులు యదేచ్ఛగా గోవులను తరలిస్తున్న పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లోని గొర్ల మండలంలో గోసాల ముసుగులో జరిగిన అక్రమ దందా ప్రజలు మరువక ముందే నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గొర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న గోవులను గ్రామస్తులు అడ్డుకోవడం ప్రస్తుతం చర్చనీయంగా మారింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు రాత్రి పగలు తేడా లేకుండా గోవులను తరలిస్తున్న వాహనాలను తనిఖీలు చేస్తున్నప్పటికీ సంబంధిత వ్యాపారులు ఎవరి సహకారంతో గోవులను తరలిస్తున్నారు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని గరివిడి మండలం, మెరక ముడుదాం మండలంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలను ఎంపిక చేసుకుని గోవదసారాలకు తరలించవలసిన గోవులను ఎంపిక చేసుకున్న గ్రామాలకు తరలించి సుమారు 100కు పైగా గోవులు సేకరించిన అనంతరం రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గరివిడి మండలం సిరుగుడు పేటకు చెందిన ఓ వ్యక్తి ద్వారా గోవుల వద నిర్వాహకుడు యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారంటూ పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గోవులను తరలించిన వారిపై చర్యలు తీసుకోవలసిన అధికారులకు సైతం భారీ స్థాయిలో సదరు వ్యాపారి ముడుపులు చెల్లిస్తున్న కారణంగా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అంటూ పలు ఆరోపిస్తున్నారు. తాజాగా గరివిడి మండలం గుట్నంది సమీపంలో తరలించడానికి సిద్ధంగా ఉంచిన కొన్ని గోవులను గరివిడి పోలీసులు స్వాధీనం చేసుకొని సంబంధిత నిర్వాహకుల పైన కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వివరిస్తున్నారు. రాత్రి వేళల్లో అక్రమంగా గోవులను తరలిస్తున్న పట్ల స్థానికంగా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడ్నంది నుండి సర్వేశ్ పురం మీదుగా చీపురుపల్లిని దాటుకుంటూ శ్రీకాకుళం, విజయనగరం కేంద్రాలకు అక్రమ గోవుల రవాణా జరుగుతు న్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## ధరలు పెంచుతూ దడ పుట్టిస్తున్న కూటమి ప్రభుత్వం



చీపురుపల్లి , మే 26, ప్రభాత వార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రోజురోజుకీ పెట్రోల్ డీజిల్‌తో పాటు నిత్యవసర సరుకుల ధరలను పెంపుదల చేస్తూ ప్రజల గుండెల్లో దడ పుట్టిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. మంగళవారం నాడు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా స్థానిక పెట్రోల్ బంకు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో ఏ రోజు ఏ ధరలు పెంచుతారో అంటూ ప్రజలు భయం భయం తో బ్రతుకుతున్నారు అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ అత్యధిక రేట్లకు అమ్ముతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు వివరించారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల నెత్తిమీద పిడుగులా ధరల భారం పడుతుంది అని పెట్రోల్ డీజిల్ రేట్లు గత పది రోజుల్లో 4 సార్లు పెంచి పెట్రోల్ 117 రూపాయలుకి పెంచారు అన్నారు. డిజిల్ పై 103 రూపాయలు అని ఆటో సోదరులు, మోటారు కార్మికులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఈ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. అధికారం లోకి వస్తే పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తామన్న చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ వెంటనే పెట్రల్, డీజిల్ మీద విధించిన సెస్ రద్దు చేసి పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలని లేదంటే ఎన్నికల ముందు మీరు స్టేజీ ల పై పెట్రోల్ రేట్స్ తగ్గిస్తామని ప్రజలకు చెప్పిన హామీ మీద ఎక్కడి కక్కడ ప్రజలు మీ మంత్రులను, ఎమ్మెల్యే లను, మిమ్మల్ని నిలదీస్తారని హెచ్చరించారు. పెరిగిన ధరలను అమెరికా ఇరాన్ యుద్ధం మీద తోసేస్తే ప్రజలు నమ్మడానికి అమాయకులు కాదన్నారు. మీ ప్రభుత్వంలో పెంచిన కరెంటు బిల్లులు చూస్తే ప్రజలు గుండెలు గుబిల్లు మంటున్నాయి అని, గ్యాస్ ధరలు కూడా పెంచారని, ఇది నిజంగా మీ కూటమి నాయకులు అన్నట్టు మంచి ప్రభుత్వం అని ప్రజలు ఇప్పుడు ఇప్పుడే మీ మంచి తెలుసుకుంటున్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి అని వంటనూనె జగన్ ప్రభుత్వం లో 110 రూపాయలు ఉంటే చంద్రబాబు గారు, లోకేష్ గారు భాధుడే బాధుడు అన్నారు, శ్రీనివాసనాయుడు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరపాలి : డిఎస్పి



చీపురుపల్లి, మే 26 ప్రభాత వార్త :

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు చీపు రుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు ఆధ్వర్యంలో ముస్లిం మతపద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ పెద్దలతో మాట్లాడారు. ఈనెల 28 నాడు బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండగ సందర్భంగా ముఖ్య మైన ప్రాంతాలలో చెక్ పోస్టులు, డ్రోన్ కెమెరాల ద్వారా ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్ రావు, గరివిడి ఎస్ఐ లోకేష్, బుదరాయవలస ఎస్ఐ లోకేష్, పోలీస్ సిబ్బంది, పలువురు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో చినజీయర్ స్వామి పుణ్యతిరుమలగిరి ఆలయ సందర్శన

శృంగవరపుకోట,మే26,ప్రభాతవార్త :



ఎస్.కోటలో శ్రీపుణ్య తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని త్వర లో పరమపూజ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి సందర్శించనున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మం గళవారం విమానాశ్రయంలో చినజీయర్ స్వామిని ఎమ్మెల్సీ, సుధారాణి దం పతులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయన ఆశీస్సులు అందు కున్నారు. పుణ్యగిరిని సందర్శించాలని కోరుతూ స్వామిని ఆహ్వానించారు.

## వేసవి శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు విజ్ఞాన అంశాలపై బోధన



గరివిడి, మే26, ప్రభాత వార్త:

శ్రీరాం నగర్(గరివిడి) ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వేసవి క్రీడా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు విజ్ఞాన వినోద అంశాలపై ప్రత్యేక బోధనలు చేశారు. చిన్నారుల్లో ఆనందాన్ని నింపారు. పర్యావరణ పరిరక్షణ అంశాలను వివరించారు. యోగా ఆవశ్యకతను తెలిపారు. పరిశుభ్రత ఆటలు వలన కలిగే చురుకుదనం, తదితర అంశాలను వారు వివరించారు. ఆటలు,పాటలు,మాటలు, మ్యాజిక్ లతో విద్యార్థులను మైమరపించారు. దాతలు సమకూర్చిన అరటి పండ్లు, గుడ్లను శిక్షణలో ఉన్న క్రీడాకారులు కి అందించారు. కార్యక్రమంలో జె వి వి జిల్లా బాధ్యులు ఆలమూరు సత్య శ్రీనివాస్, మోహన రావు,సమతా ప్రతినిధి సుశీల,కుసుమ కుమారి,బెవర అప్పలస్వామి ,క్రీడా శిక్షణా నిర్వాహకులు వ్యాయామ అధ్యాపకులు ఉదయ్ కుమార్, శ్రీకాంత్, జీవివి సభ్యులు చిరంజీవి,సతీష్,సత్యారావు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయాలి

రామభద్రపురం, మే 26, ప్రభాత వార్త :



ఈనెల 27 28 తేదీల్లో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు రామభద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో మంగళవారం కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రసంగాన్ని కార్యకర్తలు నాయకులు శ్రద్ధగా వినాలని ఆయన కోరారు కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపేట వేస్తుందని ఆయన అన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపాతానికి శ్రమించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల మహేష్ రాష్ట్ర వాణిజ్య విభాగం తేదాపా రాష్ట్ర కార్యదర్శి కనిమేరక శంకర్ రావు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి వసంతల సన్యాసినాయుడు మాజీ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు మండల తెదేపా నాయకులు పూడి రామనాయుడు మధ్య రమేష్ కన్యరక నాగేశ్వరరావు కనిమేరక వెంకటి తూముల గాలియ మామిడి రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధారగంగమ్మ తల్లి పండుగ



శృంగవరపుకోట,మే26,ప్రభాతవార్త :

ఎస్.కోటలో కొలువై ఉన్న దారగంగమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలను మంగళవారం పట్టణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సోమవారం తోలేళ్ళ ఉత్సవంతో ప్రారంభైన వేడుకలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి అమ్మవారి పండుగ మహోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ఇక పండుగ వేడుకల్లో భాగంగా పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల ప్రజలు కూడా అమ్మవారిని దర్శించుకుని పసుపు,కుంకుమ,చీరలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయం భక్తులతో కళకళలాడింది. అమ్మవారు పండుగ సందర్భంగా రెండురోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారు పండుగ సందర్భంగా ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ విఎన్ మూర్తి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాల ద్వారా గట్టి నిఘా ఉంచారు. మొత్తం మీద దారగంగమ్మ తల్లి అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరిగింది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట : వీరేష్ చంద్రదేవ్

కురుపాం, మే 26, ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏ ప్రభుత్వము చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి వైరి చర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. మంగళవారం కురుపాంలో గల తల కోటలో విలేకరుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయము ఏర్పాటు చేశారని అలాగే ఉత్తరాంధ్రలో రహదారి మార్గము ముఖ్యంగా భావించి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కోసం రోడ్లు వేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా పలు పరిశ్రమలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయుటకు ఐటి మంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ముందుగా తనను నమ్మి రాష్ట్ర కమి టీలో రెండవసారి కూడా స్థానం కల్పించినందుకు జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. గడిచిన రెండు సంవత్సరాలు రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు గూర్చి తెలియచేశారు.

**మహానాడు పండుగలా జరపాలి**

ఈ నెల 27, 28 తేదీలో తెలుగు దేశం పార్టీ శ్రేణులు జరుపుకునే మహానాడు ఈసారి హైబ్రిడ్ పద్ధతుల్లో ప్రతి క్లస్టర్ పరిధి లో ఒక పండగల జరుపుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యుద్ధాలు కారణంగా చమురు ఆదా చేసే భాగంగా ప్రతి నియోజకవర్గంలో క్లస్టర్ వారిగా తెలుగు తమ్ముళ్ల పండుగలా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణమూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రీ శ్రీను, వంశీ ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చల్లబడ్డ వాతావరణం



కొమరాడ, మే 26, ప్రభాతవార్త :

ఎండ వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజానీకానికి ఒక్కసారిగా ఉపశమనం లభించింది. మంగళవారం మధ్యాహ్నం ఉరుములు ,మెరుపులు, ఈదురు గాలులుతో కూడిన వర్షం కురవడంతో వాతావరణ ఒక్కసా రిగా చల్లబడింది. దీంతో ప్రజానీకం అంత ఉపశమనం పొందారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకునే పంటలకు పొలాలను తయారు చేసుకోవడానికి ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈదురుగాలులు వేయడంతో మామిడి పంటకు కొంతమేర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.

## అన్నపూర్ణకు తూర్పు కాపు ఉద్యోగుల సంఘం ఘన సత్కారం

గరివిడి మే,26 ప్రభాత వార్త:



సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలుగా నియామ కమైన కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు అన్నపూర్ణకు చీపురు పల్లి నియోజకవర్గ తూర్పుకాపు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. తూర్పుకాపులు అన్నిరంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కోనూరు లోగల అన్నపూర్ణ స్వగృహంలో సంఘ ప్రతినిధులు ఆమెను దుస్సాలువ తో సత్కరించి ,శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు కాపులకు ప్రతిష్టాత్మక మైన సింహాచలం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గా నియమించడం అభినందనీయమని వారు ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ తూర్పు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు గంగుపల్లి సత్యనారాయణ,, ప్రధాన కార్యదర్శి రౌతు రాము, విశ్రాంతి ఉపాధ్యాయులు యజ్జిపురపు సత్యం, యూటీఎఫ్ నాయకులు మీసాల అప్పలనాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన




బలిజిపేట, మే 26 ప్రభాత వార్త :

మండలం అరసాడ గ్రామంలో సంకల్పం 2.0 లో భాగంగా అరసాడ గ్రామంలో బలిజిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలందరూ కూడా మాదకద్రవ్యాలు ఉపయోగించకూడదని ఉపయోగించిన ఎడల చట్టరీత్య చర్యలు తప్పవు మరియు కుటుంబం చెడిపోతుంది తెలియజేశారు అలాగే బాల్యవవాహాలు ప్రోత్సహించరాదు ప్రోత్సహించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు దొంగతనాలు, తాగుబోతులను ప్రోత్సహించరాదు చిన్నపిల్లలకు వాహనాల్ని ఇచ్చి నడిపించరాదు అట్లా జరిగినట్లయితే తప్పక కేసు నమోదు చేయడం జరుగుతుంది వాహనదారుల తప్పనిసరిగా హెల్మెట్‌ని ధరించాలి పోలీస్ శాఖ విధించినటువంటి సూచించినటువంటి సూచనలను తప్పకుండా పాటించండి అని ప్రజలకు అవగాహన కల్పించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్

విజయనగరం, మే 26: ప్రభాతవార్త:



జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలకు చేప ట్టిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయా లని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించిన అంశాలు పురోగతి పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళ వారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ ట్రైబల్ యూని వర్సిటీ సంబంధించిన ఇంకనూ సమకూర్చవలసిన భూ సేకరణపై సమీక్షించారు. ట్రైబల్ యూనివర్సిటీ కి విద్యుత్ స్థాపన ఏర్పాట్లు పై సూచిస్తూ ఆ ప్రాంతంలో కొత్తగా హెచ్‌టి లైన్లు వేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ అనంతరం ఆర్థిక అనుమతులు వచ్చిన వెంటనే బిల్స్ అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు , జాతీయ రహదారులు, మూడో రైల్వే లైన్, కొత్తవలస- విజయనగరం నాలుగో రైల్వేలైన్, ఉత్త రాంధ్ర సుజల స్రవంతి, ఎంఎస్ఎంఇ పార్కులు, తదితర ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత పరిస్థితిని సమీక్ష చేశారు. వివిధ దశలలో గల భూ సేకరణ ప్రక్రియలను నిర్ణీత గడువు లోగా పూర్తిచేసి, ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ సేధు మాధవన్, ఆర్డీవోలు సుధాసాగర్ , సుధారాణి, తహశీల్దార్లు, సర్వేయర్లు , ఇరిగేషన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో వైస్ ఎంపీపీ మృతి

కొమరాడ మే 26 ప్రభాతవార్త:

కొమరాడ మండల వైస్ ఎంపీపీ నంగి రెడ్డి శరత్ బాబు గుండెపోటుతో మంగళవారం మరణించారు. ఆయన కుమ్మరి గుంట ఎంపీటీసీ (వైకాపా )గా ప్రాతినిథ్యం వహిస్తూ కొమరాడ మండలం ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆయన మృతి పట్ల పలువురు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### మహా మాయ సమీపంలో దినసరి కూలీ మృతి

లక్కవరపు కోట, మే 26, ప్రభాత వార్త ) :

మండలంలోని రెల్లి గౌరమ్మ పేట గ్రామ కేంద్రంగా నడపబడు తున్న మా మహా మాయ పరిశ్రమలో దినసకూలీగా పని చేస్తున్న మెరక ముడిదాం మండలం కి చెందిన దిబ్బరాజు అనే వ్యక్తి మంగళవారం ఎండ లో తిరగడం వలన వడ దెబ్బ కారణం గా డి హైడ్రేట్ కి గురి అయి కంపెనీ దగ్గర లో రెల్లి గౌరమ్మ పేటకు వెళ్లే దారిలో గల ప్రహరీ గోడ వద్ద చనిపోయి నట్లు పోలీస్ స్టేషన్ కి సమాచారం రాగా సంఘట స్థలం కి వెళ్లి బాడీ ని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ కి తరలించడం జరిగింది అని మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు

### మహానాడు ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

బొబ్బిలి, మే 26 ప్రభాతవార్త:

బొబ్బిలి నియోజ కవర్గ పరిధిలో జర గనున్న "మహానాడు" పై నాలుగు మండ లాలు, పట్టణానికి సంబంధించిన క్లస్టర్ ఇంచార్జులు , పార్టీ క్యాడర్‌తో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రం గారావు (బేబీ నాయన) సమీక్ష నిర్వహించారు. పార్టీ ఆదేశానుసారం వర్చువల్ పద్ధతిలో చేయనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్యాడర్‌కి సూచించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
ఋణగ్రహీత: శ్రీమతి రాయపిల్లి రవణమ్మ, భర్త: రాయపిల్లి సత్యనారాయణ, డి.నెం. 4-51, ప్రశాంతి నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535002.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయనగరం-2 బ్రాంచ్ నుండి శ్రీమతి రాయపిల్లి రవణమ్మ వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| HOUSING FINANCE A/c No.160000294270 | రూ.3,65,000/- తేది. 29.10.2021 | రూ. 4,82,367.46/- | ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.14.05.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 4,82,367.46 (అక్షరాల నాలుగు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల అరవై ఏడు రూపాయలు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
CERSAI ID: 400087426834: షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యుఎ క్రింద మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు డి.నెం.1-1 దగ్గర, సర్వే నెం.335-4 నందు మొత్తం విస్తీర్ణం 36.54 సెంట్లు.
షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లుతో బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని అనుపాత వాటాతో కలిపి) మూడువ అంతస్తులోని ఫ్లాట్ నెం.T2, బ్లాక్ నెం.C11 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C11 బ్లాక్) : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C12, పడమర : సెట్‌బ్యాక్ & పార్కింగ్ ఏరియా. మూడువ అంతస్తులోని ఫ్లాట్ నెం.T2 యొక్క హద్దులు: ఉత్తరం : మెట్లు, దక్షిణం : ఫ్లాట్ నెం.T1, తూర్పు : వరండా & ఫ్లాట్ నెం.T7, పడమర : శూన్యాకాశం. టైటిల్ హోల్డర్ : శ్రీమతి రాయపిల్లి రవణమ్మ.
తేది : 18.05.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
ఋణగ్రహీత: శ్రీమతి దానరి లక్ష్మి, భర్త: దానరి భాస్కరరావు, బొగ్గులదిబ్బ, కంటోన్మెంట్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003.
సహ-ఋణగ్రహీత: శ్రీ దానరి భాస్కరరావు, బొగ్గులదిబ్బ, కంటోన్మెంట్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయనగరం-2 బ్రాంచ్ నుండి శ్రీమతి దానరి లక్ష్మి మరియు శ్రీ దానరి భాస్కరరావు వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| HOUSING FINANCE A/c No.160000549387 | రూ.3,65,000/- తేది. 09.02.2022 | రూ. 4,84,440.00/- | ప్రస్తుతం 8.45% + 2.00% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.14.05.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 4,84,440.00 (అక్షరాల నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
CERSAI ID: 400087424931: షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యుఎ క్రింద మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు డి.నెం.1-1 దగ్గర, సర్వే నెం.335-4 నందు మొత్తం విస్తీర్ణం 36.54 సెంట్లు.
షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లులోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని అనుపాత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G4, బ్లాక్ నెం.C12 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C12 బ్లాక్) : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C13, పడమర : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C11. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G4 యొక్క హద్దులు : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.G3, తూర్పు : వరండా & ఫ్లాట్ నెం.G5, పడమర : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C11. టైటిల్ హోల్డర్ : శ్రీమతి దానరి లక్ష్మి.
తేది : 18.05.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

# ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆర్సీబీ




* చిత్తయిన గుజరాత్ టైటాన్స్
* పేకమేడలా కూల్చిన పేసర్లు
* భారీ తేడాతో ఆర్సీబీ విక్టరీ
* వరుసగా రెండోసారి ఫైనల్లో
* పాటిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్
* గిల్ సేనకు మరో ఛాన్స్

### కోహ్లీ ఖాతాలో మరో రికార్డ్

కింగ్ కోహ్లీ ఖాతాలో మరో రికార్డ్ చేసింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో 43 పరుగులు చేయడం ద్వారా ఈ సీజన్‌లో 600 పరుగులు పూర్తి చేశాడు. వరుసగా నాలుగు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన తొలి బాట్స్‌మెన్‌గా రికార్డు నెలకొల్పాడు. రబడ ఓవర్లో రెండు ఫోర్లు, ఓ సిక్స్ సాధించిన కోహ్లీ... 25 బంతుల్లో 43 రన్స్ చేశాడు. ఈ సీజన్‌లో కోహ్లీ 15 ఇన్నింగ్స్‌ల్లో 50సగటు, 164.38 స్ట్రైక్‌రేట్‌తో 600 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 4హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇప్పటివరకు ఐపీఎల్‌లో వరుసగా 3 సీజన్లలో ముగ్గురు మాత్రమే600ప్లస్ రన్స్‌చేశారు. క్రిస్ గేల్ (2011, 2012, 2013), వార్నర్ (2016, 2017, 2019), రాహుల్ (2020, 2021, 2022) ఈ జాబితో ఉన్నారు.

**ధర్మశాల, మే 26:** డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ క్వాలిఫయర్-1లో దుమ్మురేపింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను హడలెత్తించింది. మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించి వరుసగా రెండోసారి ఫైనల్లోకి దూసుకుపోయింది. 255రన్స్ భారీ లక్ష్యాన్ని చేధించడానికి బ్యాటింగ్‌కు దిగిన గుజరాజ్ 19.3ఓవర్లలో 162రన్స్‌కే కుప్పకూలింది. సాయి సుదర్శన్(14) హిట్‌వికెట్‌తో గుజరాత్ పతనం ప్రారంభమైంది. ఆ వెంటనే శుభ్‌మన్ గిల్(2)ను భువనేశ్వర్ బౌల్డ్ చేయగా, జాస్ బట్లర్(29)ను హేజిల్ వుడ్ అవుట్ చేశాడు. ఆవెంటనే పేకమేడలా వికెట్లు కూలాయి. రషిక్ ఒకే ఓవర్లో నిశాంత్(5), హోల్డర్(0) పనిపట్టగా, డఫీ... వాషింగ్టన్, రషీద్‌లను అవుట్ చేశాడు. మరో ఎండ్‌లో తెవాటియా(68) రాణించడంతో గుజరాత్ 150 మార్కు దాటింది. ఆర్సీబీ బౌలర్లలో డఫీ 3 వికెట్లు.. భువనేశ్వర్, రసిఖ్, కృనాల్ పాండ్యా రెండేసి వికెట్లు తీశారు. గుజరాత్ జట్టులో ఏకంగా ఏడుగురు సింగిల్ డిజిట్‌కే అవుటయ్యారు.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 254 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ రజత్ పాటిదార్(33 బంతుల్లో 93; 5 ఫోర్లు, 9 సిక్స్‌లు) సిక్స్‌ల సునామీతో గుజరాత్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(19) నిరాశపరిచినా.. విరాట్ కోహ్లీ(43), దేవదత్ పడిక్కల్(30) ధాటిగా ఆడి రెండో వికెట్‌కు 72 రన్స్ జోడించారు. 9వ ఓవర్లో హోల్డర్ వెంటవెంటనే ఇద్దరినీ పెవిలియన్ పంపాడు. ఈ దశలో క్రీజ్‌లోకి వచ్చిన రజత్ పాటిదార్, కృనాల్ పాండే(28 బంతుల్లో 43) ఆరంభంలో ఆచితూచి ఆడినా ఆ తర్వాత ఒక్కసారిగా గేర్ మార్చారు. సిక్స్‌లు, ఫోర్లతో అలరించారు. వీరి ధాటికి కెజ్రోలియా ఓవర్లో 28 రన్స్ వచ్చాయి. 16వ ఓవర్లో 21 రన్స్, 17వ ఓవర్లో 15 రన్స్, 18వ ఓవర్లో 10 రన్స్, 19వ ఓవర్లో 1 రన్స్, 20వ ఓవర్లో 19 రన్స్.. ఇలా చివరి ఆరు ఓవర్లలో ఏకంగా 114 పరుగులు పారాయి.

## సింగపూర్ ఓపెన్‌లో సింధూ ముందంజ, ఆయుష్ నిష్క్రమణ

**సింగపూర్:** భారత్ అగ్రశ్రేణి షట్లర్ పీవీ సింధూ... సింగపూర్ ఓపెన్‌ను విజయంతో శుభారంభం చేసింది. సింధూతో పాటు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ కూడా ముందంజ వేసింది. కాగా ఆయుష్ షెట్టి, ఉన్నతి హుడా ఓటమితో తొలిరౌండ్‌లోనే నిష్క్రమించారు.

పీవీ సింధూ మహిళలసింగిల్స్ తొలి రౌండ్‌లో ఐదీ సీడ్ పుత్రి కుసుమ(ఇండోనేషియా)పై వరుసెట్లలో 21-17, 21-18 తేడాతో అలవోకగా గెలుపొందింది. సింధూ మునుపటి ఫామ్‌ను చాటుతూ అద్భుతమైన ఆటతీరుతో కుసుమను ముచ్చెమటలు పట్టించింది. ఏ దశలోనూ సింధూ జోరుకు కుసుమ నిలువలేకపోయింది. ఈ విజయంతో సింధూ రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ సింధూ.. రెండో రౌండ్‌లో మాజీ ప్రపంచఛాంపియన్ రికో గుంజీ (జపాన్)తో తలపడనుంది. ఇక ఆసియా క్రీడల



స్వర్ణ పతక జోడీ సత్విక్‌సాయిరాజ్ -చిరాగ్ శెట్టి కూడా పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 25వ ర్యాంకర్, మలేషియా జోడీ చెన్ జి - ప్రెస్లీ స్మిత్‌లను 26-28, 21-15, 21 13 తేడాతో ఓడించి ముందంజవేశారు. ప్రపంచ 4వ ర్యాంకర్ భారత జోడి తొలి సెట్‌లో హోరాహోరీగా తలపడింది. సుదీర్ఘంగా జరిగిన ఈ గేమ్‌లో చివరికు 26-28తో ఓడినా...తరువాతి సెట్లలో పుంజుకుని విజయంతో ముగించింది. భారత వర్ధమాన షట్లర్ ఆయుష్ శెట్టి 21-11, 14-21, 12-21తో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత విక్టర్ ఆక్సెల్సెన్ చేతిలో ఓడాడు. తొలి సెట్ నెగ్గినా, అదే జోరు కొనసాగించలేక టోర్నీ నుంచి నిష్క్రమించాడు.

ఇక గత నాలుగేళ్లలో మూడు సూపర్ 100 టైటిల్స్ నెగ్గిన ఉన్నతి హుడా కూడా తొలి రౌండ్‌లోనే నిష్క్ర మించింది. ఆమెపై ఎనిమిదో సీడ్ టొమోకా మియాజాకి 21-14, 21-10తో గెలుపొం దింది. భారత ఇతర ఆటగాళ్లు లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, మాళ్వికా బన్సోద్ నేడు తమ పోరు ప్రారంభిస్తారు.



### హెడ్ టు హెడ్

ఇరు జట్లు ఇప్పటివరకు 23 మ్యాచ్‌లాడగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ 14 మ్యాచ్‌ల్లో గెలుపొంది పైచేయితో ఉంది. రాజస్థాన్ రాయల్స్ 9 మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఈ సీజన్‌లో తలపడ్డ రెండుసార్లూ సన్‌రైజర్స్ గెలుపొందింది. ఏప్రిల్ 13న సొంతగడ్డ ఉప్పల్‌లో 57 పరుగుల భారీ తేడాతో, ఏప్రిల్ 25న జైపూర్ వేదికగా 5వికెట్లతో నెగ్గింది. రెండుసార్లు కూడా సన్‌రైజర్స్ 200 ప్లస్ స్కోర్లు చేసింది.

### వేదిక: ముల్లన్‌పూర్, రాత్రి 7.30 గంటల నుంచి

ముల్లన్‌పూర్ స్టేడియం స్కోరింగ్ మ్యాచ్‌లకు వేదిక. ఇక్కడ 8 మ్యాచ్‌లకు గాను 6 మ్యాచ్‌ల్లో 200 ప్లస్ స్కోర్లు నమోదయ్యాయి. చిన్న బౌండరీలు, స్పీడ్ ఔట్‌ఫీల్డ్ కారణంగా పరుగుల వరదలో ఎవరు పైచేయి సాధిస్తే వారిదే విజయం. ఇక్కడ టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని, రాత్రి వేళ చేజింగ్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.



## ముల్లన్‌పూర్‌లోనూ సన్‌రైజింగేనా?

### ఎలిమినేటర్ మ్యాచ్‌కు సిద్ధమైన హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్

న్యూచండీఘర్, మే 26: సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మరోసారి తలపడేందుకు సిద్ధమయ్యాయి. గ్రూప్ స్టేజ్‌లో రెండుసార్లు తలపడ్డ ఈ జట్లు... ముచ్చటగా మూడోసారి ముల్లన్‌పూర్ వేదికగా నేడు జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢీకొంటున్నాయి. ఏడాది గ్యాప్ తర్వాత రెండు జట్లు కూడా ప్లే ఆఫ్ ఆడుతున్నాయి. నాకౌట్‌లో గెలిస్తేనే ముందుకు, లేదంటే ఇంటికే. ఈ డూ ఆర్ డై మ్యాచ్‌లో నెగ్గి క్వాలిఫయర్-2కు ఎంట్రీ ఇవ్వాలని ఇరు జట్లు ఫోకస్ పెట్టాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుకు, రాజస్థాన్ రాయల్స్ వ్యూహాత్మక ఆటతీరుకు మధ్య జరగబోయే ఈ పోరు క్రికెట్ అభిమానుల్లో అత్యంత ఉత్కంఠ రేపుతోంది.

#### హాట్రిక్ విజయంపై గురి

ఈ సీజన్‌లో తలపడ్డ రెండుసార్లు కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ విజయాల ఊపులో రాయల్స్‌పై హాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకోవాలని చూస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లతో హైదరాబాద్ బ్యాటింగ్ లైన్‌అప్ పటిష్టంగా ఉంది. అభిషేక్ గత మ్యాచ్‌లో అర్ధసెంచరీతో ఇరగదీయగా, రాయల్స్‌పై ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఇషాన్ 91, 74 రన్స్ చేశాడు. ముఖ్యంగా క్లాసెన్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. వీరికి నితీష్ రెడ్డి రూపంలో చక్కని తోడ్పాటు లభిస్తోంది. సూపర్ ఆల్‌రౌండర్‌గా తనదైన పాత్ర పోషిస్తున్నాడు. బౌలింగ్‌లో పాట్ కమిన్స్ ప్రధాన అస్త్రం. ఇక ఇషాన్ మలింగ, సకిబ్ హుస్సేన్ వికెట్ల వేట కొనసాగిస్తున్నారు.

#### రివేంజ్‌పై రాయల్స్ ఫోకస్

మరోవైపు రాజస్థాన్ రాయల్స్ జట్టు 15 ఏళ్ల సంచలన కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై భారీగా ఆశలు పెట్టుకుంది. జైపూర్‌లో హైదరాబాద్‌పై కేవలం 36 బంతుల్లోనే శతకం బాదిన సూర్యవంశీ ఈ మ్యాచ్‌లోనూ కీలకంకానున్నాడు. అతనికి తోడుగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ లతో రాజస్థాన్ బ్యాటింగ్ బలంగా ఉంది. బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలో వికెట్లు తీయడంపైనే రాజస్థాన్ గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. ముల్లన్‌పూర్ స్టేడియంలో రాజస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించింది.

#### ఇరుజట్ల అంచనా

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ రెడ్డి, సలీల్ అరోరా, స్మరన్, పాట్ కమిన్స్ (కెప్టెన్), హర్షల్ పటేల్, శివాంగ్ కుమార్, ఇషాన్ మలింగ, సాకిబ్; **ఇంఫాక్ట్ ప్లేయర్:** ట్రావిస్ హెడ్

**రాజస్థాన్ రాయల్స్:** యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ (కెప్టెన్), డోనోవన్ ఫెరీరా, శుభమ్ దూబే, దాసున్ షనక, జోఫ్రా అర్చర్, నాంద్రే బర్గర్, యష్ రాజ్ పుంజా, బ్రిజేష్ శర్మ; **ఇంఫాక్ట్ ప్లేయర్:** రవీంద్ర జడేజా



## ఫ్రెంచ్ ఓపెన్ రెండో రౌండ్‌లో కోకా గాఫ్, సబలెంకా

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళా సీడెడ్ ప్లేయర్లు శుభారంభం చేశారు. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోకా గాఫ్, అరీనా సబలెంకా సునాయాస విజయాలతో ముందంజ వేయగా, మెద్వదేవ్ 5 సెట్ల పోరులో ఓటమి పొందాడు. తొలి రౌండ్‌లో కోకా గాఫ్(అమెరికా) 6-4, 6-0తో తన దేశానికే చెందిన టౌన్సెండ్‌పై అలవోకగా నెగ్గగా, సబలెంకా కూడా 6-4, 6-2తో 50వ ర్యాంకర్ జెస్సికా బౌజాస్‌పై విజయం అందుకుంది. గత ఏడాది ఆస్ట్రేలియా, యుఎస్ ఓపెన్ నెగ్గిన సబలెంకా.. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో గాఫ్ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టింది. ఈసారి టైటిల్ లక్ష్యంగా వచ్చిన సబలెంకా తొలి రౌండ్‌ను అలవోకగా అధిగమించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో సంచలనం నమోదైంది. మెద్వదేవ్ అయిదు సెట్ల పోరులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఆడమ్ వాల్టన్ చేతిలో ఓటమి పొందాడు. వాల్టన్ 6-2, 1-6, 6-1, 1-6, 6-4తేడాతో మెద్వదేవ్‌పై నెగ్గి ముందంజ వేశాడు. కాగా టాప్ ర్యాంకర్ జానిక్ సినర్ తొలి రౌండ్‌లో ఫ్రెంచ్ వైల్డ్ కార్డ్ ఆటగాడు క్లెమెంట్ టాబర్‌తో తలపడనున్నాడు.

## రూ.5 వేల కోట్లకు కోల్ ఇండియా ఆఫర్ ఫర్ సేల్

**ముంబయి,మే 26:** కోల్ ఇండియా లిమిటెడ్ బుధవారం తాజా ఆఫర్ ఫర్ సేల్ ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా మొత్తం రూ.5,000 కోట్ల విలువైన షేర్లు విక్రయానికి వచ్చే అవకాశం ఉంది. ప్రతిపాదిత ఓఎఫ్‌ఎస్‌లో ప్రభుత్వం ప్రాథమిక ఇష్యూ పరిమాణంగా 1 శాతం వాటాను విక్రయించనుంది. దీని ద్వారా సుమారు రూ.2,500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా గ్రీన్ షూ ఆప్షన్ ద్వారా మరో 1 శాతం వాటాను విక్రయించి మరో రూ.2,500 కోట్లు సమీకరించనుంది. దీంతో మొత్తం లావాదేవీ పరిమాణం రూ.5,000 కోట్లకు చేరనుంది. షేర్ల కనిష్ఠ ధరను ఒక్కో షేరుకు రూ.412గా నిర్ణయించారు. మార్కెట్ ధరతో పోలిస్తే సుమారు 10 శాతం తగ్గింపుతో ఉంది. కొన్ని రోజులుగా ఈ వాటా విక్రయంపై మార్కెట్లో చర్చలు కొనసాగుతున్నాయి. ఈనెల 25న ప్రభుత్వ వర్గాలు కోల్ ఇండియాలో 2 శాతం ఈక్విటీ వాటా విక్రయానికి సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించాయి. చివరకు మంగళవారం అధికారిక వివరాలు




వెలువడ్డాయి. ఈ వాటా విక్రయం ప్రభుత్వ విస్తృత పెట్టుబడుల ఉపసంహారణలో భాగంగా చేపడుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలలోని వాటాలను నగదుగా మార్చుకునే ప్రక్రియలో ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. గత 16 ఏళ్లలో కోల్ ఇండియాలో వాటాల విక్రయం ద్వారా ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ.47,000 కోట్లు సమీకరించింది. తాజా ఓఎఫ్‌ఎస్‌తో మొత్తం దాదాపు 52వేల కోట్లకు చేరే అవకాశముంది. భారత ప్రభుత్వ రంగ సంస్థల డిస్ఇన్వెస్ట్‌మెంట్ చరిత్రలో కోల్ ఇండియా ప్రయాణం అత్యంత ప్రాధాన్యమైనదిగా నిలిచింది. 2010లో కంపెనీ నిర్వహించిన ఓఎఫ్‌ఎస్‌లో ఒక్కో షేరుకు రూ.245 ధరగా నిర్ణయించారు.

అది ఆ కాలంలోనే అతిపెద్ద ఓఎఫ్‌ఎస్‌లలో ఒకటిగా నిలిచింది. అప్పటి నుంచి కోల్ ఇండియా ప్రభుత్వం చేపట్టే డివెస్ట్మెంట్ ప్రణాళికల్లో కీలక పాత్ర పోషిస్తూనే, అత్యధికంగా ట్రేడయ్యే ఓఎఫ్‌ఎస్ షేర్లలో ఒకటిగా కొనసాగుతోంది. ప్రస్తుత ఓఎఫ్‌ఎస్ మార్కెట్ ధరకంటే తక్కువ ధర ఉండటంతో పాటు షేర్లలో ఉన్న అధిక లిక్విడిటీ కారణంగా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి మంచి స్పందన వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




## 8వేల కోట్ల నిధుల సమీకరణలో యూనియన్‌బ్యాంక్

**ముంబయి, మే 26:** ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.8 వేల కోట్లనిధులు సమీకరణకు నిర్ణయించింది. బిఎస్ఇకి మంగళవారం దాఖలుచేసిన ఎక్స్చేంజి ఫైలింగ్‌లో బ్యాంకు బోర్డు డెట్ మూలధన వనరులను బేసెల్3 ఆధారిత అదనపు టైర్‌వన్, టైర్2 బాండ్లరూపంలో సమీకరించేందుకు నిర్ణయించింది. మొత్తం ఐదువేల కోట్లు ఈరూపంలో రాబట్టాలని నిర్ణయించింది. వీటితోపాటే మరో రూ.3 వేల కోట్లు ఈక్విటీ మూలధన వనరులను విడదల వారీగా సేకరించేందుకు నిర్ణయించింది. మొత్తంగా 8 వేల కోట్ల పరిమితికి లోబడి పబ్లిక్ ఇష్యూద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. పబ్లిక్ ఆఫర్, లేదా రైట్స్ ఇష్యూ, ప్రైవేట్‌ప్లేస్‌మెంట్స్, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్, ప్రాధాన్యతా కేటాయింపులు ఏది వీలైతే ఆ పద్దతిలో ఈనిధులు సేకరించాలని నిర్ణయించింది. బ్యాంకు బోర్డు డైరెక్టర్ల సమావేశం మంగళవారం జరిగింది. మొత్తంపరిమితి రూ.8వేల కోట్లు దాటకుండా నిధులుసేకరించేందుకు ఆమోదం తెలిపినట్లు బిఎస్ఇకి ఫైలింగ్ ఇచ్చింది. కాగా బ్యాంకు షేర్లు 1.01శాతం క్షీణించి బిఎస్ఇలో 167.25 వద్ద ట్రేడ్ అయ్యాయి.



## లాభాల స్వీకరణతో నష్టాల్లోకి మార్కెట్లు

ముంబయి, మే 26: మార్కెట్లు ప్రారంభంలో లాభాలతో ట్రేడ్ అయినా దేశీయ సూచీలు ఈక్విటీల్లో లాభాల స్వీకరణ ఒత్తిడికి లోనయి నష్టాల్లోనే ముగిసాయి. తాజా అమెరికా దాడులు మరియు చర్చలు మరింత కాలం పట్టవచ్చన్న వ్యాఖ్యలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. నెల వారీ నిఫ్టీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాలపరిమితిముగింపు వంటివి స్టాక్ సూచీలకు కీలకంగా మారాయి. ప్రధాన సూచీలు బీఎస్ఈ సెన్సెక్స్ 479.25 పాయింట్లు లేదా 0.63 శాతం పడిపోయి 76,009.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 118 పాయింట్లు లేదా 0.49 శాతం క్షీణించి 23,913.70 వద్ద స్థిరపడింది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.74 శాతం, నిఫ్టీ 0.91 శాతం లాభపడ్డాయి. భారతి ఎయిర్టెల్ 1.49 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.01 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.98 శాతం క్షీణించి సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.33 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.21 శాతం పెరిగాయి. బీఎస్ఈలో 2,153 షేర్లు పెరగగా, 2,050 షేర్లు తగ్గాయి. 192 షేర్లు మార్పులేకుండా ముగిశాయి.

డాలర్‌తో రూపాయి మారకం విలువలు బలహీనపడి 95.77వద్ద ట్రేడైంది. భారత 10 ఏళ్ల బాండ్ యీల్డ్ 7.038 శాతానికి పెరిగింది. ఎంసీఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.56 శాతం తగ్గి రూ.1,58,186కు చేరింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 4.61 శాతం తగ్గి 103.54 డాలర్లకు పడిపోయింది. ప్రపంచ మార్కెట్లుమధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ పరిణామాలను గమనిస్తూ ఆసియా, యూరప్ మార్కెట్లు స్వల్ప నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. అమెరికా అధ్యక్షుడు ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని పేర్కొన్నప్పటికీ, చర్చలు విఫలమైతే మళ్లీదాడులు జరగవచ్చని హెచ్చరించడం మార్కెట్లలో అప్రమత్తత పెరిగింది. ఇక స్టాక్స్ పరంగా చూస్తే మార్క్‌సాన్స్ ఫార్మా 15.68శాంపెరిగింది. యునిపార్ట్స్ ఇండియా 8.55శాతం, బ్లూజెట్ హెల్త్‌కేర్ 3.77శాతంచొప్పునపెరిగితే రైల్‌వికాస్ నిగమ్4.66శాతం క్షీణించింది. సుప్రజిత్ ఇంజినీరింగ్ 6.44శాతంపెరిగింది. ఫైన్‌ల్యాబ్స్ 5.64శాతం తిరోగమిస్తే మాన్ ఇండస్ట్రీస్‌కూడా 2.26శాతం పడిపోయింది. మొబిక్విక్ సిస్టమ్స్ 3.75 శాతం, టెక్నో ఇంజినీరింగ్ కంపెనీ12.51శాతం పతనం చవిచూసాయి.

## యేడాది చివరికే ఇండోకెనడా వాణిజ్య ఒప్పందం

### ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 50 బిలియన్ డాలర్లు

**ఒట్టావా, మే 26:** భారత్, కెనడా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎఫ్టీయే చర్చలు ఈ ఏడాది చివరినాటికి పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ 100కిపైగా భారతీయ కంపెనీల ప్రతినిధులతో కూడిన అతి పెద్ద విదేశీ వ్యాపార ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. పీయూష్ గోయల్ కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీని కలిసి ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై చర్చించారు. భారత్‌కెనడా మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ)పై ఇప్పటివరకు రెండు విడతల చర్చలు పూర్తయ్యాయి. ఒట్టావాలో కెనడా వాణిజ్యమంత్రి మనిందర్ సిద్ధుతో కలిసి మాట్లాడిన గోయల్, ఇరు దేశాల ప్రధానమంత్రులు ఈ ఏడాది చివరినాటికి లేదా అంతకంటే ముందే సమగ్ర దృష్టితో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేయాలని ఆదేశించారని, ప్రస్తుతం 17 బిలి యన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక



వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యమని తెలిపారు.

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కెనడా కార్మికులు, వ్యాపారాలకు గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, భారీ మార్కెట్ అవకాశాలను తెరుస్తుందన్నారు. ఇంధనం, వ్యవసాయం, సాంకేతికత, విద్య రంగాల్లో కొత్త అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఒట్టావాలో మూడో విడత చర్చల్లో ఇరు దేశాలు వాణిజ్య, పెట్టుబడి అవకాశాల విస్తరణపై సమీక్ష నిర్వహించాయి.

2026 చివరినాటికి సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాన్ని పూర్తి చేయాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించినట్లు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ తరహా వాణిజ్య ఒప్పందాల ద్వారా రెండుదేశాలు పరస్పరం దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం లేదా రద్దు చేయడం జరుగుతుంది. సేవారంగంలోనూ నిబంధనలను సడలించి పెట్టుబడులను ప్రోత్సహించే అవకాశం ఉంటుంది. ఇక గోయల్ కెనడా వ్యవసాయ, ఆహార మంత్రి హీత్ మాక్‌డొనాల్డ్‌తో కూడా సమావేశమై ఆహార భద్రత, స్థిరమైనవ్యవసాయం, అగ్రిటెక్నాలజీ రంగాల్లో సహకారం పెంపుపై చర్చించారు. టొరొంటోలో నిర్వహించే పరిశ్రమల రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పియూష్ గోయల్ పాల్గొంటారు.

## యాంటిడంపింగ్ సుంకంతో సాలీనా 25వేల కోట్ల రాబడి

**న్యూఢిల్లీ, మే 26:** వాణిజ్యశాఖపరిధిలో ఉన్న యాంటి డంపింగ్ సుంకాలు అమలుచేయకపోవడం వల్ల ఆర్థికంగా సాలీనా రూ.11,938 కోట్లు నష్టం వస్తోంది. అదే సుంకాలు అమలుచేస్తే సాలీనా రూ.28,540 కోట్లు ఫోరెక్స్ రూపంలో అందుతాయని ఒక రేటింగ్ సంస్థ సర్వేలో తేలింది. ట్రేడ్ రెమిటీస్ డైరెక్టరేట్ జనరల్ కార్యాలయం ఈమేరకు ఆర్థికశాఖ ఒక నిర్ణయం తీసుకుంటుందని భావిస్తోంది. మొత్తం 56 డిజిటిఆర్ సిఫారసు చేసిన ఉత్పత్తుల్లో యాంటిడంపింగ్ సుంకాలు అమలుకావడంలేదని తేలింది. అదే డిజిటిఆర్ సిఫారసుచేసిన యాంటిడంపింగ్ సుంకాలు అమలుచేస్తే విదేశీకరెన్సీ రూపంలో రూ.28,540 కోట్ల వరకూ అంటే డాలర్లలో 3 బిలియన్ డాలర్ల వరకూ అందుతాయని సిడెప్ రీసెర్చి, ప్రపంచ వాణిజ్యసంస్థ అధ్యయన కేంద్రం సంయుక్తనివేదిక విడుదలచేసాయి. మొత్తం 33 ఉత్పత్తులపై ఈ సుంకాలు అమలుకావడంలేదు. ప్రస్తుత కాలంలో సుమారుగా 1.54 లక్షల కోట్లు దిగుమతులు జరిగాయి. 2030 నాటికి ఈ ఉత్పత్తుల దిగుమతులు 2.70 లక్షలకోట్లువరకూ ఉండవచ్చని అంచనా. అలాగే సుంకాల అమలుకాక



పోవడంవల్ల 24వేల మంది ఉపాధి కరువవుతోంది. 2030 నాటికి 38 వేల నుంచి 42 వేలమంది ఉపాధికి గండిపడుతుందని అంచనా. రసాయనాలపై దేశీయంగా చైనాలో విక్రయిస్తే మెట్రిక్ టన్నుకు 100 డాలర్లు ఒటుంది. అదే భారత్‌కు ఎగుమతిచేస్తే టన్నుకు 70 డాలర్లవరకూ యాంటిడంపింగ్ సుంకం ఉంటుంది. రెండుదేశాలమధ్య తేడాయే 30డాలర్లుగా ఉందని సర్వేలో తేలింది. 2020వరకూ అమలుచేసిన భారత్ ఆపై నిలిపివేసింది. అమెరికాలో కూడా ఈసుంకాలు అమలులో ఉన్నప్పటికీ ఇటీవలే వాటిని నిలిపివేసింది. అలాగే భారత్‌లో కూడా ఏడేళ్లక్రితమే నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

## టాటాసన్స్ ఛైర్మన్ పొడిగింపు మళ్లీ వాయిదా

**ముంబయి, మే26:** కార్పొరేట్ రంగంలో ఉత్కంఠను రేకెత్తిస్తున్న టాటాసన్స్ బోర్డు సమావేశంలో నష్టాల్లో ఉన్న కంపెనీల పనితీరుపై విస్తృత సమీక్ష నిర్వహించడంతో పాటు టాటాసన్స్ ఛైర్మన్‌చంద్రశేఖరన్ పదవీకాలం మూడోసారి తరలింపుపైనా చర్చలు వాయిదా వేసారు. మంగళవారం బాంబే హౌస్‌లో జరిగిన రోజంతా సాగిన మారథాన్ బోర్డు సమావేశం టాటా గ్రూప్ కంపెనీల ఆదాయం, లాభాలు, ప్రతి షేరుకు లాభం తదితర అంశాలపై పైనే కొనసాగింది. టాటాసన్స్ హోల్డింగ్ కంపెనీ లిస్టింగ్ అలాగే ఛైర్మన్ చంద్రశేఖరన్(చంద్రా) మూడో టర్మ్‌పై ఈ సమావేశంలో చర్చ జరగలేదు. వీటిని వచ్చేనెల 12న జరిగే తదుపరి బోర్డు సమావేశంలో చర్చించాలని వాయిదావేసారు. ప్రత్యేకంగా మే 26న నిర్వహించిన ఈ బోర్డు సమావేశంలో నష్టాల్లోఉన్న కొన్ని గ్రూప్ సంస్థల ఆర్థిక ఫలితాలు, భవిష్యత్ అంచనాలు, వ్యూహాత్మక ప్రణాళికలపై చర్చ జరిగింది. పలువురు కంపెనీల సీఈఓలు తమ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో సమావేశంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 24నజరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ మరియు



నామినీ డైరెక్టర్ నోయెల్ టాటా లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎయిర్ ఇండియా, టాటా డిజిటల్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీల లాభదాయకతపై ఆయన ప్రశ్నలు సంధించగా, చంద్రశేఖరన్‌కు ఫిబ్రవరి 2027 నుంచి మూడోసారి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.